Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 180 Issue No : 180 | శనివారం Saturday | మార్చి 14, 2026 14 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at Andharapradesh & Telangana






## ఎపికి రూ.341.48 కోట్ల అదనపు సాయానికి కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలకు ప్రకృతి వైపరీత్యాల సహకారం కింద రూ.1929.99 కోట్ల సాయానికి కేంద్రం ఆమోదం తెలిపింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి కమిటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఎపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, జమ్మూ కాశ్మీర్‌లకు అదనపు కేంద్ర సహాయానికి ఉన్నత స్థాయి కమిటీ ఆమోదించింది. 2025 లో సంభవించిన ఆకస్మిక వరదలు, మొంథా తుపాను ప్రభావిత రాష్ట్రాలకు సాయాన్ని ప్రకటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ కు రూ.341.48 కోట్ల అదనపు సాయాన్ని అందించనున్నారు.

వివరాలు 2 లో

# ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

## రాష్ట్రంలో భారీగా భూ కేటాయింపులు...

- గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీ
- నీటి కాలుష్య నివారణ చట్టానికి ఆమోదం
- ఉద్యోగినుల కోసం 'సఖీ నివాస్' హాస్టళ్లు
- పరిశ్రమలు, విద్యాలయాలకు పెద్దపీట

2 లో




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్లు వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదించారు. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

**భూ కేటాయింపులపై కీలక నిర్ణయాలు :** రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



## ఇరాక్‌లో అమెరికా సైనిక విమానం కూలి నలుగురు మృతి

బాగ్దాద్ : పశ్చిమ ఇరాక్‌లో అమెరికా సైనిక ఇంధనం నింపుకునే విమానం (KC-135 స్ట్రాటోట్యాంకర్) కూలిపోయి నలుగురు సైనికులు మరణించారు. విమానంలో ఉన్న ఆరుగురిలో ఇద్దరి కోసం వెతుకుతున్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. గురువారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇరాన్‌కు వ్యతిరేకంగా సైనిక కార్యకలాపాల్లో పాల్గొన్న రెండు విమానాలలో ఒకటి కూలిపోయింది. రెండవ విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది.

2 పేజీలో..

## బడి భోజనం బాగాలేకపోతే కఠినచర్యలు



- ప్రతిరోజూ ఒక టీచర్ భోజనం నాణ్యత పరీక్షించాలి
- సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థ
- ఎమ్మెల్యేలు వారానికి ఒక స్కూలు సందర్శించి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత తెలుసుకోవాలి
- భోజనంపై అభిప్రాయాలను పిల్లల తల్లిదండ్రులు లీప్ యాప్ ద్వారా తెలియజేయవచ్చు
- అపర అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో నడుస్తున్న పథకంపై కుట్రలు చేసినా, నాణ్యత తగ్గినా కఠినచర్యలు
- మధ్యాహ్న భోజన పథకంపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించిన మంత్రి నారా లోకేష్

2 పేజీలో..



## హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో న్యాయ మూర్తిగా జస్టిస్ లీసా గిల్ చేత హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ లీసా గిల్ పంజాబ్, హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ ఏపీ హై కోర్టుకు బదిలీపై వచ్చారు. ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రియల్ నెలలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో అనంతరం ఏపీ హై కోర్టుకు

వివరాలు 2 లో



## జలజీవన్ మిషన్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై : 'జల్‌జీవన్ మిషన్' కోసం పెండింగ్‌లో ఉన్న రూ.3,112కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ శుక్రవారం ప్రధాని మోడీకి లేఖ రాశారు. జల్‌శక్తి మంత్రిత్వ శాఖలోని తాగునీరు మరియు పారిశుధ్య విభాగం ఇటీవల హోగెనెక్కల్ ఫేజ్ 3 కంబైన్డ్ వాటర్ సప్లై స్కీమ్‌కు కేంద్రం సహాయం అందించలేమని వెల్లడించిందని ఆయన పేర్కొన్నారు.

2023 జూన్ 15న జల్‌శక్తి మంత్రిత్వ శాఖ రాష్ట్రస్థాయి పథకం మంజూరు కమిటీలో ఈ పథకం ఆమోదించబడిందని, దీనికి రూ.8,428కోట్లు ఖర్చయ్యాయని, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2,283 కోట్లు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని లేఖలో పేర్కొన్నారు. 1.12 కోట్ల నివాసాలకు ఇప్పుడు 1.25 కోట్ల గ్రామీణ నివాసాల్లో 90శాతం నివాసాలకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అన్నారు.

- మిగతా 2లో..



## కొత్త పార్టీ పేరు ప్రకటించిన శశికళ

చెన్నై : తమిళనాడులో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకె మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వి.కె.శశికళ కొత్త పార్టీని ప్రకటించారు. 'ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కజగం (ఎఐపిటిఎంఎంకె)'గా తెలిపారు.

- మిగతా 2లో..

## వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన



- ఆర్థిక మంత్రి పయ్యావులతో కలసి చర్చలు
- ఆంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి
- సోమవారం నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు.

విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సోమవారం హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ÷వ్ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, ÷వ్ స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అ౫ఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.గ్యాస్ కొరతపై చర్చించేందుకు సోమవారం తర్వాత మంత్రుల కమిటీ సమావేశం కానుందని, ఆ రోజు హోటల్ అసోసియేషన్ ప్రతినిధులను కూడా పిలిచి చర్చించి కీలక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నేర నియంత్రణలో ప్రతిభ

### సిబ్బందికి అవార్డులు ప్రకటించిన పోలీస్ బాస్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : 2026 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో నేర పరిశోధనారంగంలో, కేసుల త్వరితగతిన పరిష్కారానికి ఆధునాతన విధానాలను పాటించి, వినూత్న మార్గాలను అనుసరించిన పోలీసు అధికారులను గుర్తించి ఏబిసిడి అవార్డుల ద్వారా డిజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సందర్భంగా అభినందించి అవార్డులను అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2025 సం॥లో నాల్గవ త్రైమాసానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరచిన కేసుల పూర్వాపరాలను, కేసుల పరిష్కారంలో వినియోగించిన సాంకేతిక పద్ధతులను, వినూత్న విధానాలను పూర్తిగా పరిశీలించిన సీఐడీ డీజీపీ శ్రీ రవిశంకర్ అయ్యనార్ గారు 4 ఉత్తమ కేసులను ఎంపిక చేయడం జరిగింది.

2 పేజీలో..

## రూ.11 లక్షల ఎర్రచందనం పట్టివేత

### ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి, యర్రావారిపాలెం : ఎర్రచందనాన్ని అక్రమంగా రవాణ చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 11 లక్షల విలువైన ఎర్రచందన దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..

2 పేజీలో..



# ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

**మొదటి పేజీ తరువాయి**

వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు.

**గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీ :** దాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు (ఎఫ్ఆర్ఏ) ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వనరుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు.

**నీటి కాలుష్య నివారణ చట్టానికి ఆమోదం :** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'నీటి కాలుష్య నివారణ, నియంత్రణ సవరణ చట్టం-2024'ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేంద్రం నుంచి నిధులు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు కలుగుతుంది.

**ఉద్యోగినుల కోసం 'సఖీ నివాస్' హాస్టళ్లు :** మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం 'సఖీ నివాస్' పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ (శిశు సంరక్షణ కేంద్రం) సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

**వ్యాపారులకు జీఎస్టీ ట్రైబ్యునల్స్ :** జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిఫై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.

**జల జీవన్ మిషన్‌కు భారీగా నిధులు :** ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ (జేజేఎమ్) పథకం గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

**కొత్తగా కేంద్రీయ విద్యాలయాలు :** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.

**పోలవరం పనుల వేగవంతానికి ఆమోదం :** రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌ను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ-63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ-64ఏ కు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

## సంపాదకీయం

# రాహుల్.. అపరిపక్వ విపక్షనేత !

భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదిగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలి గాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి.

బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హోర్ముజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుం దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించా లని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో అ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

# నేర నియంత్రణలో ప్రతిభ

**మొదటి పేజీ తరువాయి**




ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు నేతృత్వంలోని టీమ్, మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా ఆ కేసును అనుమానాస్పద మృతిగా నమోదు చేసుకుని, మృతురాలి పోస్టుమార్టం మరియు ఫోరెన్సిక్ నివేదికల ఆధారంగా... మృతురాలు మరణం సాధారణ మరణం కాదని మృతురాలి పై అత్యాచారం, ఆ పై హత్య జరిగిందని నిర్ధారించి, వివిధ పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన మిస్సింగ్ కేసుల డాటా బేస్ ఆధారంగా మృతురాలిని ట్రేస్ చేసి, మృతురాలి కాల్ డేటా మరియు సాంకేతిక ఆధారాలు ద్వారా చాకచక్యంగా కేసును ఛేదించి, నేరం చేసిన నిందితులను అరెస్ట్ చేసినందుకు గాను ప్రథమ బహుమతి అందచేయడం జరిగింది. +.=ూ. గుంతకల్ ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ నేతృత్వంలోని టీమ్ రాఅస్త్రశీశ్రీవ =ూ.ూ. పరిధిలో ట్రైన్ నెం.12760, చార్మినార్ ఎక్స్ ప్రెస్ లో ప్రయాణికుడు నిద్రలో ఉండగా నగల బ్యాగ్ దొంగిలించబడి, మొత్తం రూ.48.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, గడియారాలు, నగదు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీస్ టీం ట్రైన్ మార్గంలోని సీసీటీవీ పుటేజీలను పరిశీలించగా వరంగల్ స్టేషన్లో అనుమానితుడి కదలికలను గుర్తించి, ట్రేస్ చేసి, నిందితుడు బైక్ ద్వారా రైల్వే స్టేషన్ కి వచ్చి, ట్రైన్ ఎక్కి దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాల ద్వారా బైక్ నెంబర్ ను ట్రేస్ చేసి ఆ బైక్ రాపిడో బైక్ గా గుర్తించి, రాపిడో బైక్ రైడర్ ని విచారించగా, అతని ద్వారా లభించిన సమాచారం ఆధారంగా కేసును చాకచక్యంగా నిందితుడిని గుర్తించి, అరెస్ట్ చేసి రూ.48.10 లక్షల ఆస్తిని రికవరీ చేసేందుకు గాను ద్వితీయ బహుమతి అందజేయడం జరిగింది.

సీఐడి, సైబర్ క్రైమ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నేతృత్వంలో సైబర్ క్రైమ్ టీం అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్ వర్క్ ను ఛేదించారు. డీఓటీ (ఐూ) సహకారంతో జరిగిన దర్యాప్తులో ూ×వీ దీశీఇ రాకెట్ బయటపడింది. ఈ కేసులో విదేశీ నిందితులు ఇద్దరు, స్థానిక ఆపరేటర్లు 11 మంది, సిమ్ కార్డ్ అగ్రిగేటర్లు 7 మంది గుర్తించబడ్డారు. నిందితులు విదేశాల నుండి ఎశీూ కాల్స్ ను సీమ్ బాక్స్ ద్వారా స్థానిక కాల్స్ గా మార్చి మోసాలకు పాల్పడి, బాధితులకు భారతీయ మొబైల్ నంబర్ల నుండి కాల్ వచ్చినట్లు కనిపించేలా చేశారు. టెలిగ్రామ్ మరియు వాట్సాప్ ద్వారా విదేశీ నేరగాళ్లు స్థానిక ఆపరేటర్లకు సూచనలు ఇచ్చినట్లు దర్యాప్తు లో వెల్లడైంది. నిందితుల వద్ద నుండి 14 ూ×వీ దీశీఇవం, 1496 ూ×వీ కార్డులు, మొబైల్ ఫోన్లు, రౌటర్లు తదితర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మోసాల వల్ల ఆంధ్ర ప్రదేశ్ లోనే సుమారు రూ.20 కోట్ల వరకు నష్టం జరిగినట్లు గుర్తించగా, ఈ విజయవంతమైన ఆపరేషన్ లో పాల్గొన్న సిఐడీ సైబర్ క్రైమ్ బృందానికి తృతీయ బహుమతి అందజేయడం జరిగింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, నేతృత్వంలో గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక పాడుబడిన భవనం లో నీటి సంపులో చేతులు కాళ్ళు కట్టేసి ఉన్న గుర్తు తెలియని మృతదేహం పై వచ్చిన పిర్యాది మేరకు కేసు నమోదు చేసుకుని, క్లూస్ టీం మరియు పరిసర ప్రాంతాలలోని ఉన్న సి.సి కెమెరా ఫుటేజ్ ఆధారంగా మృతుడిని ట్రేస్ చేసి, సాంకేతిక ఆధారాలు ద్వారా చాకచక్యంగా కేసు ను నాలుగు రోజుల వ్యవధి లోనే నేరం చేసిన నిందితులను అరెస్ట్ చేసినందుకు గాను కన్సోలేషన్ బహుమతి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, క్లిష్టమైన కేసులను సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులను చట్టం ముందుకు తీసుకురావడంలో పోలీసు అధికారులు, సిబ్బంది చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో మరియు ప్రజలకు న్యాయం అందించడంలో ఇలాంటి ఉత్తమ దర్యాప్తులు పోలీసు శాఖకు గౌరవం తీసుకువస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీజీపీ విజేతలైన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా నిబద్ధతతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

### జలజీవన్ మిషన్ పెండింగ్ నిధులను

# వెంటనే విడుదల చేయాలి

జల్‌జీవన్ మిషన్‌కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.5,914కోట్లను విడుదల చేసిందని, రూ.3,112 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.2024-25లో తమిళనాడుకు రూ.2,434 కోట్లు కేటాయించినప్పటికీ, రూ.732కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, 2024 సెప్టెంబర్ నుండి నిధులు విడుదల కాలేదని లేఖలో పేర్కొన్నారు. అయితే సకాలంలో పనులు పూర్తి చేసేందుకు అవసరమైన ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తన నిధుల నుండి రూ.2,550కోట్లను ముందస్తుగా విడుదల చేసిందని అన్నారు. ప్రధాని మోడీ జోక్యం చేసుకుని ప్రస్తుతం అమలులో ఉన్న జలజీవన్ మిషన్ పథకాలను పూర్తి చేయడానికి పెండింగ్‌లో ఉన్న రూ.3,112కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# రూ. 11 లక్షల ఎర్రచందనం పట్టివేత

ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారంతో తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలంలోని ఎలమంద సెక్షన్ పరిధిలో భాకరాపేట ఆటవీ క్షేత్ర అధికారి ఎన్ వెంకటరమణ తన సిబ్బందితో కలిసి నిఘా వేశారు. తలకోన నార్త్ బీట్ పరిధిలోని బోడే వాండ్లపల్లి రోడ్డు మార్గంలో కాపు కాయగా శుక్రవారం తెల్లవారుజామున వేగంగా వస్తున్న కారును వెంబడించగా కోటకాడపల్లి, దిన్నెల రోడ్డు మార్గంలో చిన్నగుట్ట దగ్గర స్మగ్లర్లు కారును వదిలి పారిపోవడానికి ప్రయత్నించారు. వారిలో కొంతమంది పారిపోగా తమిళనాడుకు చెందిన ఇద్దరు స్మగ్లర్లును ఫారెస్ట్ సిబ్బంది పట్టుకొని 16 ఎర్రచందనం దుంగలను, కారును స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చైతన్య, ఎఫ్‌బిఓలు రాజేష్ కుమార్, నిఖిల్, ప్రదీప్ చాంద్, సదాశివయ్య, డ్రైవర్ తేజ, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

### హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతల

# స్వీకరణ

మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ వ్యవహరించనున్నారు.జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండిగఢ్ కాగా పంజాబ్ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్బీ, ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు.1990లో న్యాయవాదిగా పంజాబ్ హర్యానా హై కోర్టు లో ప్రాక్టీస్ ప్రారంభించారు.2014 మార్చి 31న పంజాబ్ హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా నియామకం అయ్యారు. ఈకార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు,అడిషినల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడ్వకేట్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ కేవీ రఘు కుమార్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణ, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

### ఇరాక్‌లో అమెరికా సైనిక విమానం

# కూలి నలుగురు మృతి

కాగా, ఆ విమానం దాడి వల్ల కూలిపోలేదని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఆ విమానం కెసి-135 సైనిక ఇంధనం నింపే విమానం, ఇరాన్‌పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో ఇది భాగం. సహాయక చర్య ప్రారంభమైందని అమెరికా తెలిపింది. ఈ ప్రమాదం శత్రు దాడి వల్ల జరగలేదని అమెరికా మొదట చెప్పినప్పటికీ, ఇరాన్ తన మిత్రదేశాలు క్షిపణితో విమానాన్ని కూల్చివేసిందని పేర్కొంది. అయితే, ఇది ఇరాన్ అనుకూల సాయుధ సమూహాల ప్రభావంలో ఉన్న ప్రాంతం. బోయింగ్ తయారీ ఖజ-135 విమానాన్ని గాలిలో యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఉపయోగిస్తారు. ఈ ప్రమాదంపై అమెరికా సైన్యం దర్యాప్తు ప్రారంభించింది. బాధితుల సమాచారాన్ని వారి బంధువులకు తెలియజేసిన తర్వాత విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.పశ్చిమ ఇరాక్‌లో ఒక విమానం కూలిపోగా, రెండవది సురక్షితంగా ల్యాండ్ అయిందని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ప్రమాదానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి అమెరికా కోల్పోయిన నాల్గవ విమానం ఇది. గతంలో మూడు ఖీ-15 లు కూలిపోయాయి.ం

## కొత్త పార్టీ పేరు ప్రకటించిన శశికళ




ఫిబ్రవరి 24న , రామనాథపురం జిల్లాలోని కముతిలో జరిగిన బహిరంగ సభలో ఆమె 'కొబ్బరి తోట' గుర్తుతో కూడిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ పార్టీని ఎఐఎడిఎంకె వ్యవస్థాపకుడు ఎం.జి.రామచంద్రన్, మాజీ ముఖ్యమంత్రి జయలలిత అనుచరురాలైన శశికళ ప్రారంభించిందని ఆమె పేర్కొన్నారు. తమ సిద్ధాంతాలతో ఏకీభవించిన పార్టీలతో జతకడతామని పేర్కొన్నారు.

# బడి భోజనం బాగాలేకపోతే కఠినచర్యలు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలకు బడిలో పెట్టే భోజనం రుచి, శుచి, నాణ్యత, పోషక విలువలు తగ్గితే, బాధ్యులపై చర్యలు తప్పవని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. మైలవరంలో అధ్వాన భోజనం అంటూ పిల్లలతో డ్రామా ఆడించిన హెడ్మాస్టర్ ఉదంతంతో విద్యాశాఖాధికారులతో మంత్రి ఫోన్లో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని తారక రామానగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బాగాలేదని స్వయంగా హెచ్ఎం జాన్ విద్యార్థులను తప్పుదారి పట్టించి, కుట్రపూరితంగా సోషల్ మీడియా ద్వారా పథకంపై దుష్ప్రచారం చేశారని తమ దర్యాప్తులో తేలిందని అధికారులు మంత్రికి వివరించారు. ఇటువంటి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని మంత్రి సూచించారు. మన పిల్లలకు పెట్టే భోజనానికి ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో, అంతకంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భోజనం సిద్ధం అయ్యాక ప్రతీరోజూ ముందుగా ఒక టీచర్ నాణ్యత చూడాలని, బాగుందని నిర్ధారించాక విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. వారంలో ఒకరోజు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో ఏదో ఒక స్కూలుకి వెళ్లి మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి తినాలని కోరారు. దీనివల్ల లోటుపాట్లు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలు భోజనం గురించి తల్లిదండ్రులకు చెబితే, వారు వెంటనే లీప్ యాప్ ద్వారా ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ అందించాలని విజ్ఞప్తి చేశారు. అపర అన్నపూర్ణమ్మ డొక్కాసీతమ్మ పేరుతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఏ చిన్న నిర్లక్ష్యాన్ని క్షమించేది లేదని తేల్చి చెప్పారు. అలాగే ఎవరైనా వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం పథకంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన



బర్నర్ల వినియోగం తగ్గించడం, ఇతర పొదుపు చర్యలపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనుందని మంత్రి పేర్కొన్నారు.కాగా, వంటగ్యాస్ కొరత ప్రభావం సామాన్యులతో పాటు హోటల్ పరిశ్రమపై తీవ్రంగా పడుతోంది. ప్రభుత్వం తీసుకునే 'సోమవారం నిర్ణయం' రాష్ట్రంలోని వేలమంది హోటల్ కార్మికులు, వినియోగదారులపై ప్రభావం చూపనుంది.



# నిర్లక్ష్యపు నీడలో నగరపాలక సంస్థ..!

### వృధాగా పోతున్న త్రాగునీరు
### ఇంజనీరింగ్ అధికారుల అలసత్వమా? కమిషనర్ నిర్లక్ష్యమా...?

మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

దాహం కేకలు:నగరంలో వేసవి తీవ్రత పెరుగుతోంది. మండే ఎండల్లో మంచినీటి కోసం జనం పరితపిస్తున్నారు. ఇప్పటికే రోజు విడిచి రోజే నగరంలో, చుట్టుపక్కల మంచినీటి సరఫరా జరుగుతోంది. ఆ నీరు కూడా బురదమయమై వస్తున్నాయి. అసలే వివిధ రకాల రోగాలతో అనునిత్యం సతమతమవుతున్న సామాన్య మానవుడు ఇటు నగరపాలక సంస్థ అధికారులు విడుదల చేసే త్రాగునీరు తాగలేక, మినరల్ వాటర్ కొనలేక నానా అగచాట్లు పడుతున్నాడు. అయినా నగరపాలక సంస్థ తన మొద్దు నిద్రని, నిర్లక్ష్యాన్ని వీడలేదు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి కనుచూపుమేరలోనే ఇంతటి నిర్లక్ష్యపు నీడలు వెంటాడుతుంటే నగరంలో మిగిలిన చోట్ల పరిస్థితి ఏమిటో? అధికారుల సిబ్బంది పనితీరు ఎలా ఉందో? ఒక్కసారి ఆలోచించుకోవచ్చు. అసలే గుక్కెడు నీళ్లు దొరకక జనం అలమటిస్తుంటే, కలెక్టరేట్ సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద త్రాగే నీరు వృధాగా మురుగు కాలవ పాలవుతున్నా నగరపాలక సంస్థ మొద్దు నిద్ర వీడలేదని నగర ప్రజలు అనుకోవడం గమనార్హం. దాదాపు మూడు గంటలకి పైగా నిరంతరాయంగా, వృధాగా నీరు మురుగునీటి పాలైనా నగరపాలక సంస్థ సిబ్బందికి చీమైనా కుట్టలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రోజువిడిచి రోజు గృహ అవసరాలకు నీరు వదిలే నగరపాలక సంస్థ సిబ్బంది పట్టుమని అరగంట కూడా, త్రాగునీరు వదలలేని దుస్థితిలో ఉన్నారు. అలాంటిది గంటలకొద్దీ నీరు వృధాగా నేలపాలవుతుంటే గమనించే నాధుడు లేక అటుగా వెళ్లిన ప్రజానీకం, బిత్తర చూపులు చూడాల్సిన పరిస్థితి దాపురించింది. సిబ్బంది ఇంతటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంటే కమిషనర్ చూసి చూడనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఆ డివిజన్ కార్పొరేటర్, ఇంచార్జులు స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వృధాగా పోతున్న మంచినీటి లీకేజీని కట్టడి చేసి స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందేలాగా చర్యలు తీసుకుంటే ఆ డివిజన్ ప్రజలు సంతోషిస్తారు.కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న స్పెషల్ ఆఫీసర్ల పాలన:నగరపాలక సంస్థ కి మరి కొద్ది రోజుల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం కానుంది. నగరపాలక సంస్థకి స్పెషల్ ఆఫీసర్ గా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని ప్రభుత్వం నియమించింది. పాలనాదక్షులు, స్ఫూర్తిదాయి, నగరాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రత్యేక అధికారిగా నియమింపబడిన జిల్లా కలెక్టర్ డైనమిక్ అధికారిగా పేరుగాంచారు. కృష్ణా జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థను గాడిలో పెడతారని ఆశిద్దాం.!



# 'పదిలం' గా "పది" పరీక్షలు నిర్వహిస్తాం



**జిల్లాలోని మూడు డివిజన్ల లో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి**
**మెరుగైన స్థానంలో కృష్ణా జిల్లాను నిలబెడతాం**
**ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటి వరకు "పది" పరీక్షల నిర్వహణ**
**కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

పదవ తరగతి పరీక్షలు ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్ణయించిన షెడ్యూల్ మేరకు నిర్వహించడం జరుగుతుందని కృష్ణాజిల్లా డీఈవో యువి సుబ్బారావు గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో తెలిపారు. పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తామని, పరీక్షలకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

**మూడు డివిజన్ల లో ఏర్పాట్లు పూర్తి:**

కృష్ణాజిల్లాలో మూడు డివిజన్ల యిన మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు,డివిజన్ల లో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు, పరీక్షా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు తమ హాల్ టికెట్లను చూపి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో వారి ఇంటి వద్ద నుండి పరీక్షా కేంద్రం వరకు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి ఇంటికి చేరడానికి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం చేయవచ్చని తెలిపారు. హాల్ టికెట్లు చూపించి ఈ ప్రయాణం చేయవచ్చన్నారు.

**వందరోజుల యాక్షన్ ప్లాను సత్ఫలితాలు ఇస్తుంది:**

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశానుసారంగత సంవత్సరము నవంబర్ చివర్లో ప్రారంభించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలు ఇస్తోందని, ఇది తన ప్రగాఢ విశ్వాసం అని డిఈఓ తెలిపారు. జిల్లాలో అన్ని డివిజన్ల లో ఈ వంద రోజుల్లో దాదాపు అన్ని పాఠశాలలను పర్యవేక్షించడం జరిగిందని గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరము మెరుగైన ఫలితాలు సాధిస్తామని సుబ్బారావు ధీమా వ్యక్తం చేశారు.

వంద రోజులు యాక్షన్ ప్లాన్ వల్ల విద్యలో వెనుకబడ్డ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని, తద్వారా ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగస్వాములై అంకితభావంతో పని చేసినందుకు డీఈవో అభినందించారు. అలాగే జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు కూడా వంద రోజుల యాక్షన్ ప్లాన్ చిత్తశుద్ధితో అమలు జరిగేలాగ కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను మెరుగైన ఫలితాలు సాధించే దిశగా జిల్లాగా నిలబెట్టాలని ఆకాంక్షాన్ని వ్యక్తం చేశారు.

**పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి:**

జిల్లాలో మచిలీపట్నం డివిజన్లో 173 పాఠశాలలు, గుడివాడ డివిజన్లో 118 పాఠశాలలు, ఉయ్యూరు డివిజన్లో 120 పాఠశాలలు మొత్తం జిల్లాలో 411 పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కేంద్రాలలో మచిలీపట్నం డివిజన్ నుండి 7,692 మంది రెగ్యులర్ విద్యార్థులు, 264 మంది ప్రైవేటు విద్యార్థులు మొత్తం 7,956 మంది పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో 13 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుడివాడ డివిజన్లో 118 పరీక్ష కేంద్రాల్లో 6,462 మంది రెగ్యులర్ విద్యార్థులు, 341 మంది ప్రైవేట్ విద్యార్థులు కలిపి మొత్తం 6,803 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలిపారు.

ఈ డివిజన్లో తొమ్మిది స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. ఉయ్యూరు డివిజన్లో 120 పరీక్ష కేంద్రాలలో 7,142 మంది రెగ్యులర్ విద్యార్థులు, 331 మంది ప్రైవేట్ విద్యార్థులు మొత్తం 7473 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో 07 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. కృష్ణాజిల్లాలో మొత్తం 22,232 మంది విద్యార్థినీ విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. జిల్లాలో మొత్తం 29 స్టోరేజ్ పాయింట్ల నుండి ప్రశ్నాపత్రాలు, గోప్యమైన సామాగ్రి పంపిణీ కోసం 10 రూట్లు గుర్తించి 20 మంది రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 55 సి క్యాటగిరి సెంటర్లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు.205 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 205 మంది డిపార్ట్మెంట్ అధికారులను, ఇంకనూ అదనపు చీఫ్, డిపార్ట్మెంట్ అధికారులను నియమించినట్లుగా తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల కొరకు 51 మంది అదనపు జాయింట్ కస్టోడియన్ లని నియమించినట్లుగా తెలిపారు.1,562 మంది ఇన్విజిలేటర్లు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. విద్య రెవెన్యూ పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో 5 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఏ విధమైన కాపీయింగ్ చర్యలు చేపట్టకుండా ఇన్విజిలేటర్లు పారదర్శకంగా పనిచేయాలని, ఏదైనా కేంద్రంలో అనుకోని అవాంఛనీయ సంఘటనలు జరిగితే సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారి, ఇన్విజిలేటరు పూర్తి బాధ్యత వహించాలన్నారు. సంబంధిత పాఠశాలల్లో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా త్రాగునీటి వసతి ఏర్పాటు చేసినట్లు, ఆయా పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను కూడా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందని, ఆకస్మిక పర్యటనలు చేస్తానని తెలిపారు. నిర్దేశించిన టైం టేబుల్ ప్రకారం ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు 50 నిమిషాల ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని డీఈవో అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అలజడులు అసాంఘిక సంఘటనలు జరగకుండా పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేలాగా ఆయా సెంటర్ల సిబ్బంది పూర్తి బాధ్యత వహించి జిల్లాను మంచి స్థానంలో నిలబెట్టాలని సిబ్బందికి సుబ్బారావు సూచించారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా "పది" పరీక్షలు వ్రాయాలని వారికి శుభాభినందనలు తెలిపారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**-వేకనూరులో ఉచిత వైద్య శిబిరం**

ప్రజాభూమి ప్రతినిధిఅవనిగడ్డ:



ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శుక్రవారం అవనిగడ్డ మండలం వేకనూరులో గ్రామ సచివాలయం వద్ద ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా విజయవాడ పల్లెం పెద్దేశ్వర్ హాస్పిటల్ వారిచే జనక ఇంటిగ్రా స్వస్థ ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాదివాడ రేణుక శ్రీసాయి సహకా రంతో వేకనూరు గ్రామ మండలి అభిమానుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎంవీ కృష్ణారావు విగ్రహానికి గ్రామ ప్రముఖులతో కలిసి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. శిబిరంలో 200మంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా తరువాత గుండె, మెదడు సమస్యలు పెరిగిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండె విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ పల్లెం పెద్దేశ్వర్ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఎంవీ కృష్ణారావు సేవకు మొదటి ప్రాధాన్యత ఇచ్చేవారని, ఉచిత వైద్య శిబిరాలకు ఆయన ప్రాముఖ్యత ఇచ్చేవారని తెలిపారు.ప్రముఖ న్యాయవాది మాదివాడ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ వేకనూరు గ్రామ అభివృద్ధిలో బుద్ధప్రసాద్ పాత్ర కీలకం అన్నారు. తొలిసారి ఎమ్మెల్యే కాగానే వేకనూరు గ్రామ పంచాయతీ నిర్మించారని తెలిపారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.



త్రాగునీటి సమస్యల పరిష్కారం సహా, గ్రామంలో మౌలిక సౌకర్యాల కల్పనలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, మాజీ జడ్పీటీసీ మాదివాడ లక్ష్మి తులసీ దేవి, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, పెద్దలు మండలి రామ్మోహనరావు, చందన నరసింహారావు, గాంధీక్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ లుక్కా వెంకట పిచ్చియ్య, కూటమి నాయకులు భోగాది చంద్రశేఖర్, బండే రాఘవ, గుడివాక శివరావు, హాస్పిటల్ ప్రతినిధి పల్లెం రవి, పంచాయతీ కార్యదర్శి శిర్విశెట్టి రోహిత్ కుమార్, కూటమి నాయకులు తుంగల రాజేష్, గుడివాక నరహరి, మాదివాడ బదరీ నారాయణ, కమ్మిలి సాయి భార్గవ, మద్ది మురళి తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరిపై డిజిటల్ విప్లవం

## భక్తుల కోసం 'సెల్ఫ్ సర్వీస్ కియోస్క్'లు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖ/సింహాచలం:



శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సింహగిరిపై ఒక విప్లవాత్మక మార్పు చోటుచేసుకుంది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి చూసే అవసరం లేకుండా, అత్యాధునిక సాంకేతికతతో భక్తులకు దర్శన టికెట్లను మరింత సులభతరం చేస్తూ "కియోస్క్ సెల్ఫ్ సర్వీస్" యంత్రాలను దేవస్థానం అందుబాటులోకి తెచ్చింది.టికెట్ కౌంటర్ల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, భక్తులు నేరుగా ఈ యంత్రాల ద్వారా QR కోడ్ స్కాన్ చేసి క్షణాల్లో దర్శన టికెట్లు పొందవచ్చు.సామాజిక బాధ్యతలో భాగంగా కరూర్ వైశ్యా బ్యాంక్ వారు ఈ అత్యాధునిక మెషిన్లను దేవస్థానానికి విరాళంగా అందించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కొండపైన గల బస్టాండ్, పి ఆర్ ఓ కార్యాలయం ఆవరణలో ఈ కియోస్క్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చారు.

ఈ సందర్భంగా ఈఓ జె. వెంకట్రావు మాట్లాడుతూ.. "సాంకేతికతను వినియోగించుకుని భక్తులకు ఒత్తిడి లేని, ప్రశాంతమైన దర్శన భాగ్యాన్ని కల్పించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో భక్తుల సౌకర్యార్థం మరిన్ని వినూత్న డిజిటల్ సేవలను అందుబాటులోకి తెస్తాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరూర్ వైశ్యా బ్యాంక్ ఉన్నతాధికారులు మురళీకృష్ణ ఎన్.డివిజనల్ మేనేజర్, మూర్తి హెచ్.ఎస్.ఎన్.వి.ఆర్.సీనియర్ మేనేజర్, పాల్గొన్నారు:దేవస్థానం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర్రావు .డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్రామరాజు ఇతర ఆలయ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గోకవరంలో రూ. 36 లక్షలతో గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

**ఇంటింటికీ ఆరోగ్య సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యం**

**టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

ప్రజాభూమి మచిలీపట్నం( రూరల్)

మండలం గోకవరం గ్రామంలో ప్రజల ఆరోగ్య అవసరాల కోసం సుమారు 36 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ ఆరోగ్య కేంద్రం (Village Health Clinic) భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపిచంద్, క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ లక్ష్యం ఇదే:శంకుస్థాపన అనంతరం గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను వారి ముంగిటకే చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రూరల్ క్లినిక్స్‌ను ప్రారంభిస్తున్నామని, వీటి ద్వారా సామాన్యులకు వైద్యం మరింత చేరువవుతుందని పేర్కొన్నారు.అధికారులు మరియు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనుల నాణ్యతను పర్యవేక్షించేందుకు అధికారులు మ7రియు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు:మండల ప్రజా పరిషత్ అధికారి బాలకృష్ణ, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నగేష్, అసిస్టెంట్ ఇంజనీర్ హరిబాబు.గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, యుగంధర్ రెడ్డి, భానుమూర్తి, సత్యవతి.సిబ్బంది: హెల్త్ సెక్రటరీ స్వర్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.త్వరితగతిన ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

# తిరుమల పవిత్రతను రాజకీయాలకు వాడుకోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి : కామరాజ్ హరీష్



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

తిరుమల పవిత్రతను రాజకీయాలకు వాడుకోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం పై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎన్టీఆర్ జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ శుక్రవారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ హరీష్ మాట్లాడుతూ తిరుమల వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం విషయంలో గత కొద్ది రోజులుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలకు, రాజకీయ డ్రామాలకు సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చెక్ పెట్టాయని మేము భావిస్తున్నామన్నారు.కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం అత్యంత దురదృష్టకరం అని అన్నారు."దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి"అని అత్యున్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఖరిని ఎండగడుతున్నాయన్నారు.లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని, పంది కొవ్వు ఉందని ఎటువంటి నిర్ధారణ లేకుండా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం బాధ్యతా రాహిత్యం అన్నరూ.విచారణ దశలో ఉన్న అంశాన్ని,అస్పష్టమైన ల్యాబ్ రిపోర్టులను పట్టుకుని ప్రతిపక్షాల మీద బురదజల్లడమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.అసలు నెయ్యి కలుషితం అయిందని నిరూపించడానికి మీ దగ్గర ఉన్న ఆధారాలు ఏవని కోర్టు ప్రశ్నించడం ద్వారా,ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో పస లేదని తేటతెల్లమైందన్నారు.మరోవైపు సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్ ,హిందువుల పవిత్రతను రోడ్డుకీడ్చిన ఈ వ్యవహారంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.హిందూ లోకం యొక్క నమ్మకాలను దెబ్బతీస్తూ, భక్తులలో ఆందోళన కలిగించినందుకు ఈ కూటమి ప్రభుత్వం యావత్ హిందూ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్ర ప్రసాదాన్ని వివాదాల్లోకి నెట్టడం క్షమించరాని నేరమన్నారు.సుప్రీంకోర్టు సూచించినట్లుగా,మీ దగ్గర నిజంగానే ఆధారాలు ఉంటే వాటిని వెంటనే సీబీఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు.ఆధారాలు లేకుండా కేవలం బురదజల్లే రాజకీయాలు మానుకుని,నిజానిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన తిరుమల ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తున్న చంద్రబాబు నాయుడు తక్షణమే ఈ విషయంలో తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# విస్తృత అవగాహనతోనే విపత్తులకు కళ్లెం

**- ఆపద సమయంలో అప్రమత్తతతోనే రక్షణ**
**- ఈ నెల 28వ తేదీ వరకు విస్తృత అవగాహన**
**- డివిజన్, నియోజకవర్గాల స్థాయిలోనూ మాక్‌డ్రిల్స్**
**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విపత్తులపై ప్రజలు విస్తృత అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని.. ముందస్తు సిద్ధత, అప్రమత్తతతో ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా అధికార యంత్రాంగం, విపత్తు స్పందన-అగ్నిమాపక శాఖ, ఎన్‌డీఆర్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఫెమిలియరైజేషన్ ఎక్సర్‌సైజ్(ఫామెక్స్)-2026లో భాగంగా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా భవనాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను కాపాడే విధానంతో పాటు ఫైర్ డెమో, వాటర్ డెమో నిర్వహించారు. అగ్నిప్రమాదాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి వచ్చిన అధునాతన పరికరాలు, ఫైర్ బాల్ పనితీరు, ఏబీసీ పౌడర్ ఆధారిత అగ్నిమాపక పరికరాలు, కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్‌ల పనితీరును ప్రదర్శించారు. భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) కార్యకలాపాలపైనా అవగాహన కల్పించారు.

కొండపావులూరు ఎన్‌డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్ర కుమార్ సారథ్యంలో బృంద సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ విపత్తులపై సరైన అవగాహన, ముందస్తు సన్నద్ధతతోనే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనగలమని.. ఈ క్రమంలో సామాజిక చైతన్యం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, అగ్నిమాపక, పంచాయతీరాజ్, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ తదితర సమన్వయ శాఖల అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో నిరంతర అప్రమత్తత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేసవి నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే సత్వర స్పందన చర్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు భూపేంద్ర కుమార్, ఆటోనగర్ అగ్నిమాపక కేంద్ర అధికారి జి.రామారావు, ఎన్‌డీఆర్ఎఫ్ బృంద సభ్యులు కె.వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌కేజీ వెంకట్, ఐ.హరికృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 14, మార్చి 2026


## సమస్యలు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడమే కూటమి ధ్యేయం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ప్రజలెదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రజా అవసరాలను గుర్తించడంతో పాటూ నిరంతరం ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే అత్యధిక సమయం కేటాయిస్తూ వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా ఏలూరులోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల నుండి ఎమ్మెల్యే బడేటి చంటి సమస్యలతో కూడిన వినతిపత్రాలను స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాధినేతల లక్ష్యాలకు తగ్గట్టుగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించి ఎక్కువ సమస్యలు తన దృష్టికి వస్తున్నాయని ఆయన చెప్పారు. డ్వాక్రా సంఘాల మధ్య సమన్వయ లోపం ఉంటే గ్రూపు సభ్యులందరికీ నష్టం జరుగుతుందని, ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టుకుని డ్వాక్రా గ్రూప్ సభ్యులు ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాస్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు బెల్లపుకొండ కిషోర్, బిఎస్ఎన్ఎల్ జిల్లా డైరెక్టర్ లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏలూరులో వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 14వ తేదీన ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. ఉదయం 9 గంటలకు పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ జరుగుతుంది. అనంతరం అక్కడి నుండి పవర్‌పేట, ఆర్‌ఆర్‌పేట, ఫైర్ స్టేషన్ సెంటర్, పాత బస్టాండ్, మెయిన్ బజార్, గడియార స్తంభం మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కస్తూరిబాయి స్కూల్ సమీపంలోని మర్చంట్ ఛాంబర్ కళ్యాణమండపం వరకు చేరుకుంటుంది. అనంతరం అక్కడ ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ శ్రేణులు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కవయిత్రి మొల్ల జీవితాన్ని నీటి తరం ఆదర్శంగా తీసుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

కవయిత్రి మొల్ల జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని నిర్వహించారు. మొల్ల చిత్రపటానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగులో రాసిన అనేక రామాయణాల్లో మొల్ల రామాయణం చాలా సరళమైనదని, సామాన్యులకు అర్థమయ్యే రీతిలో మొల్ల రామాయణాన్ని రచించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాస్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం,కార్యదర్శి రెడ్డి నాగరాజు,శాలివాహన సంఘం ప్రతినిధులు లాంగు వెంకట్రావు, మల్లారపు నరేంద్ర, వీరవాసరపు వీరన్న, రామలింగేశ్వరరావు, సత్తిరాజు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చింతలపూడి బ్రాంచ్ వారి బీమా చెక్కును చింతలపూడి మ్మెల్యే సొంగ రోషన్ కుమార్ చేతుల మీదుగా అందజేత



ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి

చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన నందిపామ్ రవి శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు 2025 జనవరి 12 వ తేదీన 20,000/-రూ. ప్రీమియంతో న్యూ శ్రీ లైఫ్ పాలసీ తీసుకున్నారు. తక్కువ సమయంలో 2026 ఫిబ్రవరి 07 వ తారీఖున మరణించినారు. సదురు వ్యక్తి భార్య నామిని అయిన నందిపామ్ సీతమ్మ కి 4,68,520/- చెక్కును మ్మెల్యే సొంగ రోషన్ కుమార్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం చిరంజీవి సార్ చేతుల మీదుగా చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కిరణ్ బాబు అలాగే సేల్స్ మేనేజర్ బాబురావు, ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్స్ మరియుడెవలప్మెంట్ ఆఫీసర్స్ మరియు సేల్స్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## కె "కోట " ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో " పేరెంట్స్- టీచర్ మీటింగ్ "




ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు అధ్యక్షతన నేడు కళాశాలలో పేరెంట్స్ – టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు ప్రసంగిస్తూ కళాశాల మరియు విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థుల సమస్యలు, అవసరాలు మరియు వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణ మరియు పరీక్షా ఫలితాల గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలు తెలియజేసి కళాశాల అభివృద్ధికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, పి కల్పన, హాస్టల్ వార్డెన్ వి నయోమి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



పద వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు తమ పాఠశాలకు పేరు తీసుకురావాలని గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ సూచించారు. గురువారం ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పద వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న సుమారు 150 మంది విద్యార్థులకు ఎడ్వర్డ్స్ ఎల్మో విల్సన్ జ్ఞాపకార్థం రూత్ విల్సన్ అందించిన పరీక్షా సామాగ్రిని పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత మాట్లాడుతూ అనాథలు, వృద్ధులకు సహాయం చేయడం తో పాటు పర్యావరణ పరిరక్షణలో గాడ్సన్ సంస్థ చేస్తున్న సేవల ను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### పోలవరం నియోజకవర్గంలోని 10వ తరగతి విద్యార్థులకు

## పరీక్ష కిట్లు అందజేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలోని పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేలా ప్రోత్సహించేందుకు సీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరీక్ష కిట్లను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2,555 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు పరీక్ష కిట్లను అందజేశారు. విద్యార్థులకు అందజేసిన పరీక్ష కిట్లలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్‌లు, షార్పెనర్, జామెంట్రీ బాక్స్ వంటి పరీక్షలకు అవసరమైన అన్ని సామగ్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కిట్లు విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారా తమ



కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు అత్యంత ప్రాధా న్యం ఉందని, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని ఎమ్మె ల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాయం కృష్ణ, సింగరాజు, మడివి బాబురావు, రావుల వెంకటేశ్వరరావు, ఎస్ నాగేశ్వరరావు, టి వెంకటేశ్వరరావు, సోదం రాజు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వ హయంలో

## చింతలూరు నూకాలమ్మ ఆలయ అభివృద్ధి వేగవంతం

- ఆలయంలో రూ.1.18 కోట్లతో నిర్మించిన రెండు రాజగోపురాలతో పాటు, వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు.
- జాతరకు వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి.
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఉభయగోదావరి జిల్లాలో అత్యంత ప్రముఖమైన చింతలూరు నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశించారు. శుక్రవారం దేవస్థానంలో నూతనంగా నిర్మించిన రాజగోపురాలు, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, దేవస్థాన ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన



సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళి మోహన్, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో కేజే ప్రకాష్ బాబు తదితరులతో కలిసి పాల్గొన్నారు. మొదటగా దాతల సహకారంతో రూ.80 లక్షల నిధులతో నిర్మించిన తూర్పు, పడమర రాజగోపురాలను, రూ.5లక్షల దేవస్థానం నిధులతో నిర్మించిన 5 షెడ్లను, రూ.9 లక్షల దేవస్థానం నిధులతో కొనుగోలు చేసిన జనరేటర్ ను, రూ.24 లక్షలతో స్వచ్ఛ భారత్ స్కీము ద్వారా నిర్మించిన 24 టాయిలెట్స్ ను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. అనంతరం సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలూరు నూకాలమ్మ ఆలయంలో దేవస్థానం నిధులు, దాతల సహకారంతో గత రెండేళ్లలో అద్వితీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాతల సేవలను కొనియాడారు. ఈ మధ్య ఆలయంలో నూతనంగా తీసుకుని వచ్చిన నెల రోజులు పాటల ద్వారా రూ.70 లక్షల వరకూ ఆదాయం దేవస్థానానికి లభించిందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా భక్తులకు క్యూలైన్లు, త్రాగునీటి ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో శ్రద్ధ చూపించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దర్శనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అనంతరం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించరు, రచయిత సూర్య ఆకుల అమ్మవారిపై రచించి, వీడియో గా రూపొందించిన గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడి బాలికల హై స్కూల్‌లో 100 మంది విద్యార్థినులకు విద్యాసామాగ్రి పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

చింతలపూడి లోని బాలికల జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థినులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జంగారెడ్డి గూడెం ఏ ఎస్ పి సుస్మితా రామనాథన్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. చింతలపూడి సీఐ క్రాంతి కుమార్, ఎస్సై సతీష్, హెచ్‌ఎం చక్రధరరావు, హాస్టల్ వార్డెన్ స్వప్న, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులకు విద్యాసామాగ్రి అందించడం ద్వారా వారి చదువులో మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఉపాధ్యాయుడు కంచర్ల బుచ్చిబాబు తెలిపారు.

## నదీ కోత నివారణకు పటిష్ట చర్యలు

### సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి గ్రోయన్ల నిర్మాణానికి కృషి – రాజవరంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ఆత్రేయపురం మండలం రాజవరంలో గోదావరి నదీ కోతకు గురవుతున్న లంక పొలాలను శుక్రవారం ఎమ్మెల్యే బండారు పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్య పూర్వాపరాలను తెలుసుకున్నారు. గతంలో ఇక్కడ మట్టి తవ్వకాలు జరగడం వల్ల నేల వదులై పొలాలన్నీ కోతకు గురవుతున్నాయని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల విలువచేసే భూములు గోదావరిలో కలిసిపోతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నదీ కోతను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. గ్రోయిన్ల నిర్మాణానికి రూ.38 కోట్లు 50 లక్షలు అవసరమవుతాయని అధికారులు తెలిపారు. ఈ అంశాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదనలు ఆమోదం పొందగానే గ్రోయన్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు తెలిపారు.

## అక్షరాస్యత పెంపే లక్ష్యం : ఎంపిడిఓ వెంకట రామన్

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట




ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అక్షర ఆంధ్ర" కార్యక్ర మం అమలుపై అంగన్‌వాడీ టీచర్లు, వి.ఓ.ఏ.లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అక్షర ఆంధ్ర" కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను పెంపొందించడం, వయోజన విద్యను ప్రోత్సహించడం, గ్రామ స్థాయిలో ప్రజలకు విద్యపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే ఈ నెల 15వ తేదీన నిర్వహించ నున్న పరీక్షకు సంబంధించి అంగన్‌వాడీ టీచర్లు, వి.ఓ.ఏ.లు తీసుకోవాల్సిన చర్యలు, మార్గదర్శకాల పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ ఆర్.యం.డి. గంగాధర్, ఎపియం సి.హెచ్. విజయ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, వి.ఓ.ఏ.లు పాల్గొన్నారు.

## పది పరిక్షలకు పరిక్షాకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

- మాస్ కాఫింగ్‌కు అవకాశం లేకుండా నిఘా పెట్టాలి.
- కాజులూరు మండలంలో మూడు సెంటర్లు 576 మంది విద్యార్థులు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

ఈనెల 16 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న పదివతరగతి పరీక్షా కేంద్రాల్లో మాస్ కాఫింగ్ కు అవకాశం లేకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని కాజులూరు మండలంలో పలువురు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అదికారులను కోరుతున్నారు. మండలానికి ఇద్దరు ఎంఈఓలు అయినా సమాచారం ఇవ్వరు అన్న కథనానికి రామచంద్రపురం నియోజకవర్గంలో విద్యార్థుల తల్లిదండ్రులు తోపాటు ప్రజాప్రతినిధులు నుండి మంచి స్పందన లభించింది. అలాగే పలువురు ఉపాధ్యాయులు సైతం ఈ కథనాన్ని సమర్థించారు. మండల పరిదిలో కాజులూరు, కుయ్యేరు,గొల్లపాలెం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరిక్షాకేంద్రాల్లో మొత్తం 576 మంది విద్యార్థిని విద్యార్థులు 14 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి వివిధ గ్రామాల నుండి విద్యార్దులు పరిక్షలకు హాజరుకానున్నారు. ఇందులో మండలకేంద్ర మైన కాజులూరు పరిక్షాకేంద్రాలో ఐతపూడి, శీల, పెనుమళ్ళ, కాజులూరు, ప్రభుత్వ పాఠశాలలతోపాటు కాజులురులో గల వినాయక హైస్కూల్ నుంచి 22, శ్రీ కోటి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుంచి 6 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాల నుంచి, మొత్తం 267 మంది విద్యార్థిని విద్యార్థులు కాజులూరు పరిక్షాకేంద్రానికి హాజరుకానున్నారు.

అలాగే కుయ్యేరు పరిక్షా కేంద్రంలో పల్లిపాలెం, కుయ్యేరు,కోలంక ఎస్ డి వి ఆర్ ఆర్ హెచ్ ఎస్, పాఠశాలలతోపాటు




కోలంకలో గల వింగ్స్ హైస్కూల్ నుంచి 6 గురు విద్యార్థులుతో కలిపి మొత్తం 138 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కానున్నారు. అదేవిదంగా గొల్లపాలెం సెంటర్లో తనుకువాడ, గొల్లపాలెం,మంజేరు ప్రభుత్వ పాఠశాలలతోపాటు గొల్లపాలెంలో గల శ్రీ నవోదయ ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు హైస్కూల్ నుంచి 36 మంది విద్యార్థులు , మొత్తం ఈ సెంటర్లో 171 మంది విద్యార్థిని విద్యార్థులు వెరసి మూడు సెంటర్లు నందు 576 మంది విద్యార్థులు పరిక్షలకు హాజరుకానున్నారు. ఇదిఇలాఉండగా గత సంవత్సరం ఆయా కేంద్రాల్లో మాస్ కాషింగ్ జరుగుతోందని వదంతులు రావడం తో కాకినాడ డిఇఓ సైతం అప్పట్లో ఆకస్మికంగా తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే. అయితే అలాంటి వదంతులకు అవకాశం లేకుండా సంబంధిత విద్యాశాఖ అధికారులు ముందుగానే స్పందించి ఆయా పరిక్షాకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వదంతులకు అవకాశం లేకుండా చేయాలని కోరుతున్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శనివారం 14, మార్చి 2026

## చొప్పెల్లలో హోటల్‌పై విజిలెన్స్ అధికారుల దాడి

9 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఉన్న ఒక టిఫిన్, భోజన హోటల్‌పై విజిలెన్స్ శాఖ అధికారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్‌తో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. తనిఖీల సందర్భంగా హోటల్‌లో వాణిజ్య అవసరాల కోసం గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మొత్తం తొమ్మిది గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## పాత్రికేయుల మహాసభకు రామణరావుకు ఆహ్వానం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం కిమ్స్ మెడికల్ ప్రాంగణంలో మార్చి 29 ఆదివారం జరగనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జర్నలిస్టుల మహాసభకు అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు ని జిల్లా పాత్రికేయులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల మహాసభ విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం మరియు అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మహాసభకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయనకు పాత్రికేయులు విజ్ఞప్తి చేశారు.

## అన్నదాత సుఖీభవ చెక్కులను రైతులకు అందజేసిన జమాల్ ఖాన్.



ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ మండల వ్యాప్తంగా ఉన్న 2807 మంది రైతులకు ఒక్కొక్కరికి 6000 రూపాయలు చొప్పున మొత్తం 1. 68 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ ఏవో రాజకుమార్ , మాజీ సర్పంచ్ సోడి శ్రీనివాసరావు, జాఫర్, మొట్టు శీ రాజయ్య, ప్రసన్న సంబంధిత అధికారులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# తెలుగు భాష ఉన్నంతవరకు మొల్లమాంబ కీర్తి నిలిచి ఉంటుంది

### మొల్ల జయంతి ఉత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

అచ్చ తెలుగులో రామాయణాన్ని రచించి అజరామరమైన కీర్తిని సంపాదించిన మహాకవయిత్రి మొల్లమాంబ ఖ్యాతి తెలుగు భాష ఉన్నంత వరకు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం మొల్లమాంబ జయంతి సందర్భంగా వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన మొల్లమాంబ ఎన్నో కష్టాలు ఎదుర్కొని తొలి తెలుగు కవయిత్రిగా ఎదిగి తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. మొల్ల రచించిన మొల్ల రామాయణంలోని పద్యాలు సులభమైన అచ్చతెలుగులో ఉండటం వల్ల సామాన్య ప్రజలకు కూడా సులభంగా అర్థమయ్యేలా ఉండటం ఆమె ప్రతిభకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాహిత్య రంగంలో మొల్లమాంబ చేసిన సేవలు చిరస్మరణీయమని, తెలుగు సాహిత్య సంపదలో ఆమె రచనలు అమూల్యమైనవని తెలిపారు. మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం తెలుగు భాషకు గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మొల్లమాంబ జీవితం, సాహిత్య కృషి గురించి పలువురు ప్రస్తావిస్తూ ఆమె ఆదర్శాలను అనుసరించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాలు

### విక్టరి బజార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అపెక్స్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యుల నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండల పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించారు. విక్టరి బజార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో, అపెక్స్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు ఈ శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు దంత పరీక్షలు చేసి అవసరమైన చికిత్సను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించి పంటి సమస్యలను గుర్తించారు. మొత్తం పది పాఠశాలల్లో సుమారు 2500 మంది విద్యార్థుల్లో పంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.



ఈ శిబిరాల్లో దంత వైద్యులు డా. రేవతి అపర్ణ, డా. విశ్వనాథ్ పాల్గొని విద్యార్థులకు పళ్ళ సంరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ సరైన విధంగా బ్రష్ చేయడం, పంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స పొందడం ఎంత ముఖ్యమో వివరించారు. విక్టరి సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ, చిన్నారులలో పంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించేందుకు ఈ ఉచిత దంత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు అందించిన విక్టరి సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి, అపెక్స్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ముస్తాబవుతున్న పార్టీ స్తూపాలు

- జోరుగా హుషారుగా జనసేన పార్టీ శ్రేణులు.
- గ్రామాల్లో కొత్త కళతో జనసేన స్తూపాలు దర్శనం.
- ఇప్పటికే సభ్యత్వాలు నమోదులో బిజీబిజీ

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు గ్రామాల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేయడానికి స్తూపాలు కొత్త రంగులు, హంగులతో దర్శనమిస్తున్నాయి. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పో పోలిశెట్టి చంద్రశేఖర్ పార్టీ కార్యాలయం నుంచి శనివారం పార్టీ శ్రేణులు చేయవలసిన కార్యక్రమాలపై ఒక ప్రకటన



విడుదల చేసారు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో 14వ తేదీ శనివారం ఉదయం ప్రతి పంచాయతీలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు ఆయా గ్రామాల్లో ప్రతీ పంచాయతీలో పార్టీ ఆవిర్భావ కార్యక్రమాలు నిర్వహించాలని ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయాకార్యమాలు తరువాత సాయంత్రం 3.30 ని:లకు రామచంద్రపురం జనసేన పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించనున్నారు. అనంతరం అన్నయ్యపేట గ్రామంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల్లో బాగంగా రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ జెండా స్తూపం ఆవిష్కరణ చేయడం జరుగుతుందని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దీంతో పార్టీ శ్రేణులు ఆయా కార్యక్రమాలు ఏర్పాటుపై బిజీబిజీగా ఉన్నారు.

# ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక కిట్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఫైలేరియా వ్యాధిపై అవగాహన కల్పించి బోదకాలు కలిగిన వారికి ప్రత్యేక కిట్స్ పంపిణీ చేశారు. బోదకాలు అనే వ్యాధి, క్యూలెక్స్ దోమలు ఫైలేరియా రోగిని కుట్టినప్పుడు, ఆ క్రిములు దోమ ద్వారా ఆరోగ్యవంతులకు వ్యాపిస్తాయని, ఈ వ్యాధి లింఫ్ నాళం లో ఉండడం వలన అవి దెబ్బ తింటాయని తెలిపారు. వీటి నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని, దోమతెరలు వాడవలెనని, మురుగునీటి నిల్వలు లేకుండా ఉండాలని తెలిపారు. డాక్టర్ డి హేమ సుధీర్ గారు మాట్లాడుతూ మెడ, చంకలు లేదా గజ్జల్లో శోషరస కణుపులు వాపు , మరియు తరచుగా జ్వరము, బరువు పెరగడం, రాత్రిపూట చెమటలు పట్టడం, కొన్నిసార్లు చలి, నిరంతర అలసట వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.



మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ పి బిషప్ రామచంద్రపురంలో 669, కె గంగవరం మండలంలో 298, మండపేట మండలంలో512 , కపిలేశ్వరం మండలంలో 264 , రాయవరం మండలంలో 562, కిట్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ ఎం ఎం డి కిట్లు ఫైలేరియా (బోదకాలు) వ్యాధిగ్రస్తులకు, ముఖ్యంగా కాళ్ల వాపు, హైడ్రోసిల్ ఉన్నవారికి, ఆరోగ్య శాఖ ద్వారా పంపిణీ చేసే ప్రత్యేక కిట్లు ఈ కిట్లలో సబ్బులు, మందులు, క్రీములు చర్మ సంరక్షణ కోసం ఉంటాయని , ఈ కిట్లు వ్యాధి తీవ్రతను తగ్గించడానికి, సంక్రమణను నిరోధించడానికి మరియు రోగులకు అవగాహన కల్పించడానికి సహాయపడతాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ డివిఎస్ వీరభద్రారెడ్డి ,సూపర్వైజర్ బి మరియమ్మ , హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన

- అన్నదాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీలు, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నగదు జమతో వ్యవసాయాన్ని పండగగా మార్చాం.
- ఆత్రేయపురంలో జరిగిన అన్నదాత సుఖీభవ మూడో విడత పంపిణీలో రూ.12.94 కోట్ల నమూనా చెక్కును రైతులకు అందించిన ఎమ్మెల్యే బండారు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మూడవ విడత పంపిణీలో భాగంగా ఆత్రేయపురంలో జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం నిధుల విడుదల సందర్భంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాలను తిలకించారు. అనంతరం జరిగిన సభలో



ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. గోదారమ్మ దయవల్ల మన ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మూడవ విడతలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలో నేడు 23,085 మంది అన్నదాతల ఖాతాల్లో రూ.12.94 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు.కొత్తపేట మండలంలో 6516మంది అన్నదాతలకు రూ.3.57కోట్లు, ఆత్రేయపురం మండలంలో 5,258 మందికి రూ.3.03కోట్లు, రావులపాలెం మండలంలోని 5,018మంది అన్నదాతలకు రూ.2.72 కోట్లు,ఆలమూరు మండలంలో 6293 మంది అన్నదాతలకు రూ.3.62 కోట్లు జమవుతుందన్నారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మొదటి విడతలో భాగంగా నియోజకవర్గంలో రూ.16.11 కోట్లు, రెండవ విడతలో భాగంగా రూ.15.26 కోట్లు రైతులు ఖాతాల్లో జమ అయ్యాయని పేర్కొన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం మీద, డిమాండ్ ఆధారిత పంటల సాగు మీద దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో రైతులు పడ్డ కష్టాలు అన్ని ఇన్ని కావన్నారు. రైతు భరోసా పేరుతో ఏడాదికి ఒకే దఫాలో రూ.12,500 ఇస్తామని హామీ ఇచ్చి 3 దఫాల్లో కలిపి రూ.7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ.6వేలు అందిస్తుంటే.. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం రూ.14వేలు కలిపి మొత్తం ఏడాదికి రూ.20,000 ఇచ్చి తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా దన్నుగా ఉంటుందన్నారు.రాయితీలపై వ్యవసాయ పరికరాలు ఇచ్చి సాగు రంగంలో సాంకేతికత జోడిస్తున్నామని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు కల్లంలో ధాన్యం అమ్మగానే 24 గంటల్లో నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ డబ్బులు రావడానికి సుమారు ఆరు నెలలు పట్టేదని గుర్తు చేశారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 53,752.12 కోట్లు కేటాయించి ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.

## ఘనంగా ర్యాలి దేవస్థానంలో పంచలోహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి పంచలోహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రతిష్ఠ మహోత్సవాలను త్రయాహ్నిక దీక్షతో తల్లాప్రగడ విశ్వేశ్వరరావు, సునీత దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశ్వక్సేన పూజ, పుణ్యాఃవచనం, సప్త కలశారాధన, నవ కలశారాధన, అక్షిమోచనం, క్షీరాధివాసం, జలాధివాసం, ప్రధాన శాంతి హోమాలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం, పంచశయ్యాధివాసం కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఈ వేడుకల్లో ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## గ్యాస్ సరఫరాపై వదంతులు నమ్మవద్దు.

ఇరాన్ యుద్ధం కారణంగా అంతరాయం లేదు.

కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

గృహాలకు సరఫరా చేసే వంట గ్యాస్ పై, కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు, ప్రజలను మోసం చేయడానికే అని అలాంటి వదంతులు నమ్మ వద్దని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చైనా యుద్ధం కారణంగా గ్యాస్ సరపరా నిలిచిపోయిందని గ్యాస్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిపక్షాలు కాంగ్రెస్ వాదులు నానా రాద్ధాంతం చేస్తున్నారని, ఇది ముమ్మాటికి నిజం కాదని, ప్రజలు అలాంటి వదంతులు నమ్మొద్దని, వీరబాబు అన్నారు, రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం లో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని సందర్శించి, ఈసంధర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైలీ బుకింగ్ 250 గా ఉండే సంఖ్య ఇప్పుడు అపోహల కారణంగా 700 కి చేరుకోవడం, అధిక బుకింగ్ వల్ల ఒకరోజు బుక్ చేసుకున్న వారికి, మరుసటి రోజే ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్యాస్ సరఫరాలో వేరే ఇబ్బంది ఏమీ లేవని గ్యాస్ ఏజెన్సీ మేనేజ్మెంట్ తెలియజేశారని వీరబాబు పేర్కొన్నారు. ప్రజలు ఏమాత్రం వదంతులు నమ్మవద్దు అని గృహ వంటగ్యాస్ అందరికీ కొరత లేకుండా అందుబాటులో ఉండేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు .అలాగే జిల్లాలోకూడా అధికార యంత్రాంగం వంట గ్యాస్ కి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాక్షారామ రూరల్ మండలం అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాడ్రేవు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## స్టర్ ఇన్చార్జ్ లకు శిక్షణ తరగతులు

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు



మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ లకు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదే శాల మేరకు రెండు రోజులపాటు క్లాస్టర్ ఇన్చార్జి లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. రాబో యే స్థానిక ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలో నాయకులు వివరించారు పార్టీ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు ఈ శిక్షణ తరగతులకు. వి ఆర్ పురం మండలం. వాళ్ల రంగారెడ్డి మరియు చింతూరు మండలం నరసింహారావు మారేడుమిల్లి మండలం పల్లాల రాజ్ కుమార్ రంపచోడవరం మండలం కారం సింహాచలం రాజువోమంగి మండలం కేశవ్ లు రెండు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతులలో పాల్గొనడం జరిగింది.

## స్టర్ ఇన్చార్జ్‌లకు శిక్షణ తరగతులు

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు



మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ లకు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదే శాల మేరకు రెండు రోజులపాటు క్లాస్టర్ ఇన్చార్జి లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. రాబో యే స్థానిక ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలో నాయకులు వివరించారు పార్టీ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు ఈ శిక్షణ తరగతులకు. వి ఆర్ పురం మండలం. వాళ్ల రంగారెడ్డి మరియు చింతూరు మండలం నరసింహారావు మారేడుమిల్లి మండలం పల్లాల రాజ్ కుమార్ రంపచోడవరం మండలం కారం సింహాచలం రాజువోమంగి మండలం కేశవ్‌లు రెండు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతులలో పాల్గొనడం జరిగింది.

## కూనవరంలో ఉప్పలగుప్తం పోలీసు వారిచే శాంతి కమిటీ సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామ పంచాయితీ నందు గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జోషి కూనవరం గ్రామం నందు పీస్ కమిటీ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు మంచి సూచనలు సలహాలు పిసు కమిటీ ద్వారా తెలియజేశారు .ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు ఆకుల బుజ్జి పందు వెంకటేశ్వరరావు. ఆకుల రాజబాబు. సుందర్నీడి అప్పారావు. నిమ్మకాయల ప్రసాదు. ఆకుల దొరబాబు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ బాలాజీ. వీఆర్వో కుమారి మహిళ పోలీస్ విజయలక్ష్మి పంచాయతీ గుమస్తా నాగేశ్వరరావు. మరియు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 14 మార్చి 2025


## నేడు 18వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజా వేదిక

ప్రజాభూమి, పుట్లూరు.

మండల స్థాయి అధికారులకు పత్రికా విలేకరులకు అందరికీ నమస్కారం ఉపాధి హామీ 18 వ విడతకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక శనివారం ఉదయం 10.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రారంభించబడుతుంది కావున ఉపాధి హామీకి సంబంధించి టెక్నికల్ అసిస్టెంట్లు, బీఎఫ్టీలు, ఫీల్డ్ అసిస్టెంట్లుకన్వర్జెన్స్ శాఖ అధికారులు మరియు పత్రికా విలేకరులు అందరూ కచ్చితంగా హాజరు కావాల్సిందిగా మండల ప్రజా పరిషత్ అధికారులు కోరడమైనది.

## ఘనంగా సరస్వతీ పూజ



ప్రజాభూమి, ఎన్ పి కుంట మండలంలోని జడ్పీ హైస్కూల్ నందు టీఎన్ వల్లి జడ్పీ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సరస్వతీ దేవి ఆలయంలో పిల్లలతో కలిసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని, పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆ సరస్వతీ దేవి ఆశీస్సులు లభించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అదేవిధంగా పరీక్షలు రాసే ప్రతి విద్యార్థికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూజారి ఋషి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు హారతులిచ్చి విజయీభవ అంటూ ఆశీర్వదించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివయ్య, శంకర, సందీప్ , రమణయ్య, శంకర్ రెడ్డి, మాధవాచారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుహాసిని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## భారత్ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన తహసిల్దార్



ప్రజాభూమి ,ఎన్ పి కుంట మండల పరిధిలోని భారత్ గ్యాస్ ఏజెన్సీని తహసిల్దార్ దేవేంద్ర నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గంగిరెడ్డి తో మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భారత్ గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు తనిఖీ సందర్భంగా గ్యాస్ సిలిండర్లు స్టాక్ రిజిస్టర్లు పంపిణీ రికార్డులు సంబంధిత పత్రాలను పరిశీలించారు అదేవిధంగా భద్రతా చర్యలు అగ్నిమాపక పరికరాల లభ్యత వినియోగదారులకు సంబంధించిన ధరల బోర్డులు సూచికలు పరిశీలించారు హోటల్ యాజమాన్యం కమర్షియల్ సిలిండర్లను ఉపయోగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు వీఆర్వో రఘు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## అయ్యప్ప గుడి 18 మెట్లు కు భూమి పూజ



ప్రజా భూమి, ఎన్ పి కుంట మండల పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప గుడి 18 మెట్లకు దాత ఆర్ఎంపీ డాక్టర్ వెంకటేశ్వర్లు నాయుడు సహకారంతో నిర్మిస్తున్నట్లు గురుస్వామి రఘునాథ, కిషోర్ రెడ్డి, చలపతి, యశ్వంత్ శెట్టి, రమణ తెలిపారు ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ సి ఎస్ ఆర్ నిధులు దాతలు సహకారంతో మండలంలో అయ్యప్ప గుడి నిర్మిస్తున్నట్లు తెలిపారు ప్రతి ఏటా అయ్యప్ప మాల దారులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధరించి 41 దినములు నియమాలు పాటించి అయ్యప్ప దర్శనం చేస్తుంటారని తెలిపారు మండలంలో మాలలు ధరించిన వారికి సౌకర్యాల కోసం అయ్యప్ప గుడి నిర్మాణం చేస్తున్నట్లు వారు తెలిపారు

## పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### -ప్రతి విద్యార్థికి హాల్ టికెట్లు అందించాలి

### -ఎంఈఓకు పిడిఎస్ యూ వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్ పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి గంగమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, హిందూపురం పట్టణ వ్యాప్తంగా 12 పరీక్ష కేంద్రాల్లో దాదాపుగా 3100 మంది వరకు విద్యార్థులు ఈ నెల 16వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని రకాలు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పరీక్ష కేంద్రాల్లో ముందుగానే విద్యార్థులకు గదులలో సరిపడే బెంచ్ లు, వెలుతురు లేని గదులను గుర్తించి వాటికి లైట్లు. ఎండ తీవ్రంగా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గదులలో ఫ్యాన్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దానితో పాటు అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు త్రాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే విద్యార్థుల పరీక్ష సమయానికి అనుగుణంగా విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఆర్టీసీ బిడి బస్సులను నడపాలని కోరారు. పట్టణంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజు కట్టిన ప్రతి విద్యార్థికి పరీక్ష రాయడానికి హాల్ టికెట్లు అందజేయాలని కోరారు. అలా చేయకుండా స్కూల్ ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులు కలుగజేస్తే అలాంటి విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష రాసే వాతావరణం ఉండే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అనుదీప్, నందీష్, నాజీర్, రాజేష్, నాగేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి మహోత్సవం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్‌హాలోని రెవెన్యూ భవనంలో శుక్రవారం తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరిహొమొల్లమాంబ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహమూర్తి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుహొమొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ మొల్ల జీవితం నేటి తరం మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ?సహజ కవయిత్రిగా ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం తన భక్తి ప్రతిభతో రామాయణాన్ని తేటతెలుగులో అందించిన మహనీయురాలుహొమొల్లమాంబ అందరికీ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. దైవభక్తితో వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతము నుండి సరళంగా అందరికి అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోకి కేవలం 5 రోజులోనే అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ అని అన్నారు. మొల్లమాంబ అద్భుతమైన సాహిత్యం వెలకట్టలేనిదన్నారు. సంస్కృత పదాల కంటే తెలుగు నుడికారానికే ప్రాధాన్యతనిచ్చి, సామాన్యులకు సైతం రామాయణాన్ని అర్థమయ్యేలా చేసిన ఘనత మొల్లమాంబకే దక్కుతుందన్నారు. అధికారికంగా మొల్లమాంబ జయంతి మహోత్సవం నిర్వహించామన్నారు. మొల్లమాంబ లాంటి గొప్పవారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శనివారం, ఆదివారం గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతోందని, ఇందులో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పండుగగా అధికారికంగా మొల్లమాంబ జయంతి మహోత్సవం నిర్వహించడం జరుగుతోందని, ఇది కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. సీఎం చంద్రబాబు వచ్చిన తరువాతనే ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతోందన్నారు. భావితరాలు మహిళా కవయిత్రి మొల్లమాంబను ఆదర్శంగా తీసుకోవాలని, బాలికలు అందరూ బాగా చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు బిసిల పక్షపాతి అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, కవయిత్రిహొమొల్లమాంబ జయంతి మహోత్సవం నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహమూర్తి, తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా తొలి తెలుగు మహిళా కవయిత్రిహొమొల్లమాంబ జయంతి మహోత్సవం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీలకు డిఆర్ఓ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, తదితరులు జ్ఞాపకాలను అందించి అభినందించారు. కుమ్మరి శాలివాహన సంఘం నాయకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అరె కటిక వెల్ఫేర్ హరిక్రిష్ణరావు, కుమార శాలివాహన ఉద్యోగ సంఘం నాయకులు ఓబులపతి, కుమార శాలివాహన సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ పోతులయ్య, కుమార సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ కెవి.రమణ, కుమ్మర మహిళా నాయకురాలు రామంజినమ్మ, కుమ్మర సంఘం యువ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## రామాలయ గర్భగుడి నిర్మాణానికి భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొట్నూరులో నిర్మాణంలో ఉన్న శ్రీ రామ మందిరంలో గర్భగుడి నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. గర్భగుడి నిర్మాణ దాతలు నాగేంద్ర రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజ నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముల ఆశీస్సులు కోరారు. గర్భగుడి నిర్మాణం పూర్తయిన తర్వాత ఆలయం మరింత వైభవంగా అభివృద్ధి చెందుతుందని, గ్రామానికి ఆధ్యాత్మిక క్షేమం కలుగుతుందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## ఒక్క టీకాతో ఆరోగ్య రక్షణ

### -హిందూపురంలో హెచ్.పి.వి. వాక్సినేషన్ ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్ సకాలంలో టీకాలు వేయించుకోవడం వల్ల ఆరోగ్య రక్షణ ఉంటుందని డాక్టర్ ఉషారాణి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్.పి.వి.వ్యాక్సిన్ కార్యక్రమాన్ని శుక్రవారం లక్ష్మీపురం అర్బన్ హెల్త్ సెంటర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యధికారి డా. ఉషారాణి మాట్లాడుతూ, మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ క్యాన్సర్ ను నిరోధించడానికి ఈ వ్యాక్సిన్ ఎంతో దోహదపడుతుందన్నారు. 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాల లోపు యుక్త వయసు ఆడపిల్లలకు మాత్రమే పూర్తి ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. ఇందుకు అమ్మాయి తల్లి, తండ్రి లేదా చట్టబద్ధమైన సంరక్షకుల అనుమతితో వారి సమక్షంలో మాత్రమే టీకా వేయడం జరుగుతుందన్నారు. ఇది పూర్తిగా సురక్షితమైన టీకా అని, గర్భాశయ క్యాన్సర్ కు కారణమయ్యే హెచ్.పి.వి. వైరస్ నుండి ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని, 14 సంవత్సరాల లోపు పిల్లలు టీకా పొందడం వల్ల అధిక శాతం ప్రభావవంతంగా క్యాన్సర్ ను అరికట్టవచ్చని నిపుణులు తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది ముస్తఫా, లక్ష్మణ్, శ్రీనివాస్, పద్మలీల, అశ్విని, లక్ష్మీదేవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కడవకల్లు జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మజ్జిగ పంపిణీ.



ప్రజాభూమి,పుట్లూరు. పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి తీవ్రత ను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు పాఠశాల రికార్డు అసిస్టెంట్ వెంకటేష్ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శంకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారిణి పి. శ్రీదేవి మేడం మరియు పుట్లూరు మండలం ఎస్.ఐ సురేంద్ర బాబు హాజరై విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. పాఠశాల సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### -- లేబర్ కమిషనర్‌కు యూటీయూసీ వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని యూటీయూసీ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూటియూసి నాయకులు మాట్లాడుతూ, మార్చి 1, 2026 నుంచి లేబర్ కమిషనర్ కార్యాలయం ద్వారా కేవలం నాలుగు సంక్షేమ పథకాలకే దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేయడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం అవుతుందని నాయకులు తెలిపారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ఎక్కువగా ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తారని, ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారికి రక్షణ కల్పించే విధంగా గతంలో అమలులో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరారు. అలాగే గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను పూర్తిగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేబర్ కార్డులు అప్డేట్ చేసే సమయంలో ఆధార్ లింక్ సమస్యల కారణంగా చాలామంది కార్మికులను అనర్హులుగా చూపుతున్నారని పేర్కొన్నారు. లేబర్ కమిషనర్ కార్యాలయం సెంట్రల్ ఆఫీసులో సాఫ్ట్‌వేర్ మార్పుల వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించి కార్మికులు తమ లేబర్ కార్డులను సులభంగా పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జానకిరాములు, రాష్ట్ర అధ్యక్షులు ఏ.ఆనంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. సుబ్బరాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు కవి రచయిత్రి మెల్లమాంబ జయంతి

### -విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్ బిందావ్రం శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో తొలి కవి రచయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగులో రామాయణాన్ని రచించిన మొల్లమాంబ విగ్రహం దేవస్థానం సర్కిల్‌లో ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకు స్థానిక సుగూరు ఆంజనేయ స్వామి దేవారయ సర్కిల్‌లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, వీరయ్య తదితరులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగు సాహిత్య రంగంలో మొల్ల రామాయణాన్ని తెలుగులో రచించి సమాజంలో విశేష ప్రాచుర్యం పొందారని కొనియాడారు. తెలుగు సాహిత్య రంగంలో తొలి మహిళ కవి రచయిత్రిగా ఆమె రాసిన రామాయణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అలాగే సామాజిక చైతన్యం కోసం ఆమె ఎంతో కృషి చేశారన్నారు. ఆమెకు వారసులైన శాలివాహన కుమ్మర్లను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించాలని కూటమి ప్రభుత్వంతో పాటు అలాగే శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, రూరల్ మండల కన్వీనర్ హెచ్.ఎన్.రాము, ఐటీడీపీ నాయకులు సురేష్, శాలివాహన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ గ్యాస్ వినియోగంపై ఆకస్మిక దాడులు -27 సిలిండర్లు సీజ్




ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పట్టణంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టణంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హారతి నేతృత్వంలో రెవెన్యూ సిబ్బంది పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ అవసరాలకు ఉపయోగించాల్సిన గ్యాస్ సిలిండర్లను హోటలలో వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తుండటంతో ఆయా హోటల్ యజమానులపై కేసులు నమోదు చేయడంతో పాటు 27 గృహ వినియోగ సిలిండర్ లను సీజ్ చేసినట్టు డిప్యూటీ తహసిల్దార్ హారతి తెలిపారు. ఈ దాడుల్లో లక్ష్మి నరసింహం, సావిత్రి, అనిల్ కుమార్, విజయ నిర్మల, మోహన్ నాయక్, విఆర్ఓ లు పాల్గొన్నారు.

## గుత్తి కోట ఉత్సవాలకు సర్వం సిద్ధం జెసి సి.విష్ణుచరణ్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం ఈనెల 14, 15వ తేదీలలో నిర్వహించే గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం గుత్తి పట్టణంలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో గుత్తి కోట ఉత్సవాలు – 2026 కోసం చేపడుతున్న ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శనివారం, ఆదివారాలలో నిర్వహించే గుత్తి కోట ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈరోజు రాత్రిలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ లో స్టేజ్, స్టాల్స్, ఫుడ్ కోర్టుల ఏర్పాటు వెంటనే సిద్ధం కావాలని, ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వీక్షకులను ఆకట్టుకునేలా ఏర్పాటు ఉండాలని సూచించారు. శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలన్నారు. విఐపిల ఎంట్రీ, ఎగ్జిట్ జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలన్నారు. అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని, అందరూ సమన్వయంతో ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆదేశించారు. ఆదివారం నిర్వహిస్తున్న హెరిటేజ్ వాక్ కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. గుత్తి కోట వారసత్వం గురించి అందరికీ తెలిసేలా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బిఎస్కే.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్యా, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, డిఎస్డిఓ మంజుల, ఆర్కియాలజీ ఎడి స్వామినాయక్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తహసీల్దార్లు హరికుమార్, పుణ్యవతి, ఉషారాణి, రమాదేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 33 స్మార్ట్ కిచెన్ లను ఒక మాసంలోపు పూర్తి చేస్తా

## -: జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



ప్రజా భూమి, కడప సిటీ :

యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు ప్రోత్సాహకంగా నానో యూరియా ను ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తెలిపా రు.బుధవారంరాష్ట్రసచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఆర వ జిల్లాల కలెక్టర్ల సదస్సు లో తొలి రోజు కలెక్టర్ల సమావేశం లో స్వర్ణాంధ్ర 2047 విజన్ ల క్ష్యాలు,పది సూత్రాలు, స్వచ్ఛ్ ఆంధ్ర,జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లా లలో విజయవంతమైన కార్య క్రమాలపై సమీక్షతోపాటుపి పి పీప్రాజెక్టులు,ఆర్టీజీఎస్,సుపరి పాలనలో సాంకేతికత,పెట్టుబ డులు,వైద్యారోగ్యం,సూపర్ సి క్స్ పథకాలపై ముఖ్యమంత్రి చర్చించారు.ఈ సందర్భంగా వైయస్సార్ కడప జిల్లాలోవ్య వసాయ రంగంలో వినూత్నశీ గాలమలుచేస్తున్నఛాంపియన్ రైతుల ఎంపిక విధానము, స్మార్ట్ కిచెన్ల పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్యమంత్రికి వివరించారు. వై ఎస్ ఆర్ కడప జిల్లా వ్యాప్త శీగా361రైతు సేవా కేంద్రంల నుండి 361 రైతులను ఆయా గ్రామము లో ఎక్కువగా పండి శీచే పంటలో నైపుణ్యం ఉండే రైతులను ఆదర్శ రైతులుగా గుర్తించి వారి ద్వారా ఆ గ్రామ శీలోని మిగిలిన రైతులకు పశీ టల మీద వ్యవసాయ అనుబ శీధ శాఖలకు సంబందించిన కార్యక్రమాలపై అవగాహన క ల్పించడంజరుగుచున్నదని,వీరుఅన్నిశాఖలఅధికారులకుగ్రామంలోని ఇతర రైతులకు అన సంధాన కర్తలుగా వ్యవహరి స్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వివరించారు. స్మార్ట్ కిచెన్ వై ఎస్ ఆర్ కడప జిల్లాలో దేశంలోనే మొదటిసా రిగా స్మార్ట్ కిచెన్ విధానం ద్వా రా,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్య మైన రుచికరమైన భోజనంను అందించేందుకు కడప జిల్లాల అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ కు సంబంధించి33 స్మార్ట్ కిచే న్లను ఒక మాసంలోపు పూర్తి చేయడం జరుగుతుందని అ యన ముఖ్యమంత్రికి వివరిం చారు.

# కడప జిల్లా రైతులకు హైదరా బాద్‌లోని ప్రముఖ పరిశోధనా సంస్థలకు అవగాహన పర్యటన- కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ కృష్ణప్రియా

ప్రజా భూమి, కడప సిటీ :




కడపలోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం ఆధ్వర్యంలో పనిచేస్తు న్న ఏరువాక కేంద్రం ధాత్త సెంటర్ కడప ద్వారా షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ప్రాజెక్ట్ కింద రైతులకు రెండు రోజుల అవగాహన పర్యటనను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఐసీఆర్ భారతీయ నూనె గిం జల పరిశోధనా సంస్థ ఐర్ ఆ ర్థిక సహాయం అందించింది.ఈ పర్యటన 2026 మార్చి12 ను శీడి13 వరకు హైదరాబాద్‌లోని ప్రముఖ వ్యవసాయ పరిశో ధనాసంస్థలలో నిర్వహించ బ డింది.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎన్.కృష్ణప్రియా,కోఆర్డినేటర్, ఏరువాక కేంద్రం,కడప సమన్వయం చేశారు.ఈ అవగాహన పర్యటనలో భాగంగా రైతులు ఐసీఆర్,ఐర్ఇండియన్ఇన్స్టిట్యూట్ అఫ్ ఆయిలసీడ్స్ రీ సెర్చ్, ఐసీఆర్,ఇఇమార్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ హైదరా బాద్ సంస్థలను సందర్శించా రు.అక్కడి శాస్త్రవేత్తలు రైతులకు నూనెగింజలు,చిన్న ధాన్యల పంటలలో ఆధునిక సాగు పద్ధతులు,నూతన వంగడాలు సమగ్ర పంట పరిరక్షణ పద్ధతు లు,విలువ ఆధారిత ఉత్పత్తు ల గురించి వివరంగా తెలియ జేశారు.ఈ సందర్భంగా రైతులు ప్రయోగ శాలలు, ప్రదర్శన క్షేత్రాలు, వివిధ సాంకేతిక ప్రద ర్శనలను పరిశీలించిపలు సం దేహాలకు శాస్త్రవేత్తలతో చర్చిం చారు.ఈ పర్యటన ద్వారా రై తులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగా హన పెరగడంతో పాటు, వాటిని తమ వ్యవసాయంలో అమలు చేయాలనే ఆసక్తి పెరిగింది. డాక్టర్ ఎన్. కృష్ణ ప్రియా మా ట్లాడుతూ రైతులు ఈ పర్యటన ద్వారా కొత్త సాంకేతికతల ను తెలుసుకొని తమ ప్రాంతాల్లో అమలు చేస్తే దిగుబడులు పెరగడమే కాకుండాఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు.రైతుల సామర్థ్యాలను పెశీ పొందించడం,శాస్త్రీయ వ్యవ సాయాన్ని ప్రోత్సహించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న రైతులు ఈప ర్యటనను నిర్వహించిన ఐ సి ఆర్,ఐర్,డీఏఏటిటి సెంటర్, కడపకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు సాహితీ పూదోటలో విరిసిన మల్లెపువ్వు మహాకవయిత్రి మొల్లమాంబ - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజా భూమి,కడప సిటీ :



తెలుగు సాహితీ పూదోటలో విరిసిన మల్లెపువ్వు మహాకవయిత్రి, మహాసాధ్వి స్వర్గీయ మొల్లమాంబ అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లి లో శుక్రవారం స్వర్గీయ మొల్లమాంబ 586వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామాయణం ఒక ఆదర్శ కావ్యం అన్నారు. ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో ఆది కవి వాల్మీకి మహర్షి తన రామాయణ కావ్యం ద్వారా,24 వేల శ్లోకాలతో సమాజానికి తెలియపరిచారన్నారు. అట్టి మహాకావ్యాన్ని కేవలం 871 గద్య పద్యాలతో,అలతి అలతి పదాలతో, తేట తెలుగు పదాలతో, కడప మాండలిక పదాలతో మహాకవయిత్రి మొల్లమాంబ ఆంధ్రీకరించి తెలుగు జాతికి అంకితం చేశారన్నారు. స్త్రీ విద్య నిషిద్ధం అనబడే రోజుల్లోనే రామాయణ మహా కావ్యాన్ని రచించి స్త్రీ జాతికి వన్నెతెచ్చిన మల్లెపూవు కవయిత్రి మొల్ల. శూద్ర విద్య నిషిద్ధం అనబడే రోజుల్లో రామాయణ మహాకావ్యాన్ని రచించిన సూద్ర కుల సంజాత, శాలివాహన కుల సంజాత,కుమ్మరి కుల సంజాత కవయిత్రి మొల్ల.ఏ గురువు దగ్గర,ఏ పాఠశాలలో విద్యను అభ్యసించకపోయినప్పటికీ శ్రీ కంఠమల్లేశ్వరుని కృపతో రామాయణ మహా కావ్యాన్ని రచించిన సహజ పండితురాలు మొల్ల.ఆ జన్మ బ్రహ్మచారినిగా 90 సంవత్సరాల సుదీర్ఘ మానవ జీవన యాత్ర సాగించిన కారణజన్మురాలు శివ కేశవ భేదం తారాస్థాయిలో ఉన్న రోజుల్లోనే శివకేశవులు ఇద్దరు ఒకటేనని చాటు చెప్పిన మహనీయురాలు. అట్టి మహా కవయిత్రి కడప జిల్లా, బద్వేలు నియోజకవర్గంలో గోపవరం మండలం,పెద్ద గోపవరం గ్రామంలో కేశవ శెట్టి కూతురుగా ప్రభవించడం గర్వకారణం. మొల్ల రామాయణం సుందర ప్రబంధ సంగీత సప్తస్వరాలు సమ్మేళనం. తెలుగువారికి వీనుల విందైన విశిష్ట కావ్యం సరళత్వానికి,లాలిత్యానికి మచ్చుతునక. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహాకవయిత్రి మొ ల్లమాంబ జయంతిని అధికార పూర్వకంగా,రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు. మొల్లమాంబ జీవితం ప్రతి ఒక్కరికి,ప్రత్యేకించి ప్రతి మహిళకు ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం,మార్గదర్శకం అని తులసి రెడ్డి కొనియాడారు. మొల్ల జయంతి కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న వెంకటేశు,వేమా రాజా, బండారు వెంకటేశు, శేఖర్, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఏవో చెన్నారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని ముద్దునూరు రోడ్ లో భూపాల్, రామచంద్ర యాదవ్ లు నూతనంగా ఏర్పాటుచేసిన భువన్ ఎరువుల దుకాణాన్ని పులివెందుల ఏవో చెన్నారెడ్డి శుక్రవా రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాల న్నారు. దుకాణానికి వచ్చిన కస్టమర్లతో పద్ధతిగా మాట్లాడాలన్నారు. అనంతరం యజమానులు భూపాల్, రామచంద్ర యాదవ్ లు మాట్లాడుతూ రైతులకు సరసమైన ధరలకు ఎరువులు, విత్తనా లు, పురుగుమందులు అందించే సదుద్దేశంతో ఈ ఎరువుల దుకాణాన్ని పెట్టడం జరిగిందన్నారు. రైతులకు కావలసిన విత్తనాలు,ఎరువులు సరస మైన ధరలకే ఇక్కడ లభిస్తాయి అన్నారు. అవకా శాన్ని నియోజకవర్గ రైతులు ఉపయోగించుకోవాల న్నారు.ఈ కార్యక్ర మంలో సమరసింహ ఫర్టిలైజర్స్ యజమాని సారెడ్డి గంగాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం-1 పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ



ప్రజాభూమి, సిద్దవటం: టక్కోలి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాధవరం-1 పంచాయతీకి అదనపు బాధ్యతలను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ జానకి రామయ్య సహకారంతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల నేపథ్యంలో జాతీయ రహదారి వెంబడి ఉండే వ్యాపారస్తులు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## టక్కోలిలో ఉపాధి హామీ పనుల తనిఖీ

### గ్రామసభ నిర్వహణ



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని టక్కోలి గ్రామ సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఆర్.పి ఓబులేసు మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన పనులు, కూలీల మస్టర్లు, నగదు చెల్లింపులను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ముగ్గురు కూలీలకు నగదు చెల్లింపులు జరిగినప్పటికీ, వారి సంతకాలు తీసుకోలేదని గుర్తించామని, ఈ విషయాన్ని పీడీ దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయండి -అతికారి కృష్ణ పిలుపు



ప్రజాభూమి, రాజంపేట: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట నియోజకవర్గంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 7:00 గంటలకు కడప సర్వజన ఆసుపత్రి (రిమ్స్) ఆవరణలో సుమారు 600 మంది రోగులకు, నిరాశ్రయులకు మరియు యాచకులకు అల్పాహార వితరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా... సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు మరియు రాజంపేట మండల కేంద్రాల్లో భారీ ఎత్తున జెండా ఆవిష్కరణలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జనసైనికులు, నాయకులు, వీరమహిళలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్ లే కీలకం

### -డాక్టర్ విజయ్ భాస్కర్



ప్రజాభూమి,పులివెందుల

వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్లదే కీలక పాత్రని డాక్టర్ విజయభాస్కర్ అన్నారు. పులివెందుల పట్టణ పరిధిలో ని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ లే కీలకమన్నారు. అటువంటి వారి కోసం టెక్నీషియన్ల దినోత్సవం వేడుకలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. వైద్య రంగంలో కీలక పాత్ర పోషించే ల్యాబ్ టెక్నీషియన్ల పాత్రను గుర్తించడం కోసం దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల నివేదిక ఆధారంగానే వైద్యుల నిర్ణయం ఉంటుందన్నారు. ల్యాబ్ లో చేసే ప్రతి పరీక్ష ఒక ప్రాణిని కాపాడేందుకు అవకాశం ఉందన్నారు. ఖచ్చితంగా ఇది సేవాభావం ల్యాబ్ టెక్నీషియన్ల గొప్పదనం అని కొనియాడారు. అంతకు ముందుగాడాక్టర్ విజయ్ భాస్కర్ రక్తనిధి టెక్నీషియన్ రాజు, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్ ల చేతులమీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమం లో చరిత,రాధ, ప్రసాద్,ఫణికుమార్, నాగేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## 17న మున్సిపల్ మార్కెట్లకు సంబంధించి బహిరంగ వేలం



ప్రజాభూమి,పులివెందుల

ఈనెల 17వ తేదీ మున్సిపాలిటీ కి సంబంధించిన దిన,వారపు కూరగాయల మార్కెట్, నిలువబడిన వాహనముల గేటు, మాంసపు మార్కెట్ లకు లీజు కు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మునికుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు. 2026-27 సంవత్సరమునకు అనగా 01.04.2026 నుండి 31.03.2027 వరకు ఒక సంవత్సరమునకు లీజుకు ఇచ్చుటకు నిబంధ నల మేరకు ఈనెల 16 వ తేదీ సోమవారము ఉదయము 11.00 గంటలకు నిర్వహించవలసిన బహిరంగ వేలము 14,15 తేదీలలో రెండవ శనివా రము, ఆదివారము సెలవు ఉన్నందున వేలములో పాల్గొను ప్రజలకు డి.డి. లు తీసుకొనుటకు తగిన సమయము కోరినందుకు 16 వ తేదీ నిర్వహించవలసిన పైన తెలిపిన మార్కెట్లకు సంబందించిన బహిరంగ వేలమును 17 తేదీ మంగళవారము మధ్యాహ్నం 4.00 గంటలకు మున్సిపల్ కార్యాలయము లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కావున ఆసక్తి గల వారు 17 వ తేది మంగళవారము ఉదయం 1.00 గంల లోపు ఈ కార్యాలయమునకు ధరఖాస్తు చేసుకొని, బహిరంగ వేలము లో పాల్గొనాలని,మరిన్ని వివరాలకు ఉ. 10.00 గం. ల నుండి సా. 5.00 గం. ల వరకు సంబంధిత రెవెన్యూశాఖ, రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, ఏ ఐ లను సంప్రదించాలని ఆయన కోరారు.

## కమిషనర్ ఉదయకాల సందర్శన లో మైక్రో కంపోస్టింగ్ సెంటర్ -కడప కమిషనర్ రాకేష్ చంద్ర

ప్రజా భూమి, కడప సిటీ :

గురువారం మార్నింగ్ విజిట్ లో భాగంగా కడప నగర కమి షనర్ రాకేష్ చంద్ర కడప పరిధిలోని పుట్లంపల్లి ఎంసీసీను సందర్శించారు.ఈసందర్భంగా నగరంలో సేకరించబడుతున్న తడి చెత్తను శాస్త్రీయ విధానం లో ప్రాసెస్ చేసే ప్రక్రియను ప్ర త్యక్షంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. నగరంలో తడి చెత్తను సమర్థవంతంగా ప్రాసె స్ చేసి పర్యావరణానికి అను కూలంగానిర్వహించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా అక్కడే ఏర్పాటు చేసిన కోకో నట్ ప్రాసెస్ ప్లాంట్ సందర్శి శీచి,కొబ్బరి వ్యర్థాల నుండి తయారు చేస్తున్న ఉత్పత్తుల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగ పరిశీలించారు.వ్యర్థాలను వి నియోగదాయకమైన ఉ త్పత్తు లుగా మార్చే ప్రక్రియను మరిం త అభివృద్ధి పరచాలని సంబ శీధిత అధికారులకు సూచన లు ఇచ్చారు.ఎస్టేట్ పరిధిలో ఉన్న ఎంఆర్ఎఫ్ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ సంద ర్శించి,నగరంలో సేకరించబ డుతున్న పొడి చెత్త వ్యర్థాలన వర్గీకరించి సెగ్రిగేషన్ తిరిగి వి నియోగానికి సిద్ధంచేసే విధా నాన్ని పూర్తిస్థాయిలో పరిశీలిం చారు.చెత్త వర్గీకరణ ప్రక్రియన మరింత సమర్థవంతంగా నిర్ హించాలని సిబ్బందికి సూచిం చారు.ఇక ఎస్టేట్ పరిధిలో ఉన్న కన్స్ట్రక్షన్ వ్యర్థాల ప్రాసె సింగ్ ప్లాంట్ ను కూడా తనిఖీ చేశారు. గత వారంలో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో పెరిగిన పి చ్చి మొక్కలను తొలగించాల ని ఆదేశించిన నేపథ్యంలో, ప్రస్తుతం ఆపనులు పరిశీలిశీ చి తనిఖీ చేశారు.పరిసర ప్రా శీతాలు పరిశుభ్రంగా ఉంచాల ని,నిర్వహణను క్రమం తప్పక డా కొనసాగించాలని ఆదేశిం చారు.ఈ సందర్భంగా కమిష నర్ నగరంలో చెత్త నిర్వహణ వ్యవస్థను మరింత సమర్థవం తంగా అమలు చేయాలని,ప ర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్ త ఇవ్వాలని అధికారులకు సూచించారు.నగరాన్ని పరిశు భ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్క రూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రూర్బన్ పంచాయతీలలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

### వైకాపా, టిడిపి లది లాలూచీ కుస్తీ- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజా భూమి, వేంపల్లి.



మున్సిపాలిటీలు తరహాలో పారిశుద్ధ్యం,త్రాగునీరు,వీధి దీపాలు తదితర మౌలిక వసతులు కల్పించేటందుకు పదివేలకు పైగా జనాభా వుండి,కోటి రూపాయలకు పైగా ఆదాయం ఉన్న 359 గ్రామపంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది కూటమి ప్రభుత్వ వాలకం అని తులసి రెడ్డి అన్నారు.ఇప్పటికే ఉన్న మునిసిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పన,నిర్వహణ అధ్వాన్నంగా ఉంది.ఈ నేపథ్యంలో అదనంగా 359 గ్రామపంచాయతీలను రూర్బన్ పంచాయతీలు గా ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ గడ్డి కోసం అన్నట్లు ఉంది కూటమి ప్రభుత్వ వైఖరి అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.ప్రభుత్వ వాలకం చూస్తా ఉంటే రాబోవు రోజుల్లో ఈ 359 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసే పన్నాగం కనిపిస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 359 రూర్బన్ పంచాయతీలలో కూడా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

**వైకాపా,టిడిపి లది లాలూచీ కుస్తీ.:** వైకాపా టిడిపి పార్టీలది నిజమైన కుస్తీ కాదని,ఇది లాలూచీ కుస్తీ అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో దోస్తీ,గల్లీలో కుస్తీ అన్నట్టుగా ఉంది ఈ రెండు పార్టీల వ్యవహారం అన్నారు నిన్న లోక్ సభలో స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా వైకాపా పార్టీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏకు మద్దతు ఇవ్వడం గమనార్హం. ఈ రెండు పార్టీల లాలూచీ కుస్తీని ప్రజలు గ్రహించాలన్నారు.ఆంధ్రప్రదేశ్లో బి అంటే బాబు,జె అంటే జగన్,పి అంటే పవన్ అనే విధంగా బిజెపి,టిడిపి,వైకాపా, జనసేన పార్టీలు ప్రవర్తిస్తున్నాయని మరొకసారి తేటతెల్లమైందని తులసి రెడ్డి అన్నారు. బిజెపి చేతిలో వైకాపా, టిడిపి, జనసేన పార్టీలు కీలుబొమ్మలని రుజువైంది అన్నారు.వైకాపాకు,టిడిపికి జనసేనకు ప్రజలు వేసే ఓట్లు ఆ పార్టీలకు వేసినట్లు కాదని బిజెపికి వేసినట్లే అని ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.

## గవర్నర్ కు ఘనస్వాగతం

### – కడప జాయింట్ కలెక్టర్ నిధి మీనా



ప్రజా భూమి,కడప సిటీ :

శుక్రవారం కడప విమానాశ్ర యంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు డి ఎస్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ లోయోగివేమన విశ్వవిద్యాలయంనకు సంబంధించి11, 12, 13,14 వ స్నాతకోత్సవము న కు కులపతిగావిచ్చేసిన రాష్ట్ర గవర్నర్కు వై ఎస్ ఆర్ కడప జిల్లా విమానాశ్రయం నందు కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా గవర్నర్కు పుష్ప గుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పరిధినారు.ఈ కా ర్యక్రమశీలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి రాజశేఖర్,అడిషనల్ ఎస్పీ ప్ర కాష్ బాబు పాల్గొన్నారు.

## భాకరాపేటలో చలివేంద్రం ప్రారంభం



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో మాజీ సర్పంచ్ కె.వి. సుబ్బయ్య తన భార్య దివంగత కొత్తమద్ది కోమల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా భాకరాపేట నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం ఉచిత మినరల్ కూల్ వాటర్ సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. వేసవి కాలంలో ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తమద్ది ప్రదీప్ సాగర్, అనూష, నాయకులు, గ్రామస్తులు మరియు ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 11వ బెటాలియన్‌లో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

ప్రజాభూమి, బాకరాపేట: మండల పరిధిలోని ఏపీఎస్పీ 11వ పోలీస్ బెటాలియన్‌లో శుక్రవారం కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఆనంద్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా మొల్ల చరిత్రలో నిలిచిపోయారని, ఆమె రచించిన రామాయణం ఎంతో ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ప్రసాద్, రాజశేఖర్ మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ విజయ గణపతి స్వామి సేవలో ప్రముఖ సినీ నటుడు సాయి కిరణ్

## -ఘన స్వాగతం పలికిన పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులు





ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.

:తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి చెంత వెలసి ఉన్న శ్రీ విజయ గణపతి స్వామి వారిని ప్రముఖ సినీ నటులు సాయి కిరణ్ . కుటుంబ సమేతంగా దర్శిం చుకున్నారు. వారికి సినీ నిర్మాతగా ,ఎన్నో ఏళ్లుగా అత్యంత సన్నిహితుడైన,అమ్మవారి భక్తుడు సీనియర్ జర్నలిస్టు,టాక్ ఆఫ్ ది టౌన్ మునిరామ్ రెడ్డి .ఆహ్వానం మేరకు కుంభాభిషేక మహోత్సవానికి రాలేని కారణంగా 41 రోజులపాటు జరిగే నిత్య అభిషేక పూజలు సందర్భంగా ఇచ్చేశారు.వారికి ఆలయ ధర్మకర్త పుష్పరెడ్డి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికగా, ప్రత్యేక పూజలు కార్యక్రమంలో పాల్గొని స్వామి,శ్రీ పద్మావతి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.అంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందించగా,పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులు శ్రీ విజయ గణపతి స్వామి వారి,శ్రీ పద్మావతి అమ్మవారి టిటిడి డైరీ అందించారు.అంతరం మునిరామ్ రెడ్డి తో ఉన్న సన్నిహితంతో వారి ఇంట కొంత సమయం తేనీటి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారిని,శ్రీ విజయ గణపతి స్వామి వారిని దర్శుకోవడం చాలా ఆనందంగా ఉంది,అదే విధంగా ఎన్నో ఏళ్లుగా నాకు అత్యంత సన్నిహితుడైన,మంచి నిర్మాత గా మంచి మనసున్న మునిరామ్ రెడ్డి తో కలవడం ఎంతో సంతోషంగా ఉంది.హిందూ ధర్మం కోసం,సమాజం కోసం నిస్వార్థంగా సేవ చేసే ఇలాంటి దంపతులు చాలా అరుదుగా ఉంటారు.శ్రీ విజయ గణపతి స్వామి వారి కుంభాభిషేక మహోత్సవానికి రాలేకపోయాను.వారి మంచి మనసుకు నిదర్శనంగా ఇప్పుడైనా నేను రావడం జరిగిందని తెలిపారు.అనంతరం స్థానికులు పెద్ద సంఖ్యలో వారితో పోటోలు తీసుకున్నారు.

# టీటీడీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయండి మహా ప్రభో........




ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.

1. టీటీడీ లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి
2. టిటిడిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ తిరుమల తిరుపతి తిరుపతి రూరల్ వాసులకే అన్ని ఉద్యోగాలు ఇవ్వాలి 3. తిరుపతి నుండి తిరుమలకు వెళ్లేందుకు టీటీడీ సొంత బస్సులను ఏర్పాటు చేసి అందులో ఉద్యోగాలన్నీ తిరుమల తిరుపతి తిరుపతి రూరల్ వాసులకే ఇవ్వాలి 4. టిటిడిలో కాంట్రాక్టులన్నీ తిరుమల తిరుపతి తిరుపతి రూరల్ వాసులకే ఇవ్వాలి 5. టీటీడీ కి డిప్యూటేషన్ పై వచ్చిన వారి డిప్యూటేషన్ ని వెంటనే రద్దు చేయాలి 6. ఫోటో కాల్ విఐపి బ్రేక్ దర్శనం టికెట్ ధర పెంచాలి టీటీడీ వెంటనే మా డిమాండ్లు నెరవేర్చాలి లేకపోతే ఇక్కడ పోరాటమే కోలాటం ఆడుతుంది న్యాయమైన మా కోరికను తీరుస్తారో లేక తిరుపతి తిరుగుబాటును చూస్తారో మీరే నిర్ణయించుకోండి మేము పోరాటాలు కూడా సిద్ధమని ఆయన తెలియజేశారు.

# శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగరాజు ని మర్యాదపూర్వకంగా దుశ్శాలవాతో సత్కరించిన ప్రజా సంఘాల నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలో టూ టౌన్ సిఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు ని ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన చూపుతున్న కృషిని ప్రశంసిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పోలీసు శాఖ ప్రజలతో స్నేహపూర్వకంగా పనిచేయడం వల్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జనామాల గురవయ్య, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, అలాగే పలువురు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యంలో తొలి ప్రముఖ కవయిత్రులలో ఒకరైన మహాకవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు .....



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ.. మహాకవయిత్రి మొల్ల తెలుగు సాహిత్యానికి



చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె రచించిన మొల్ల రామాయణం సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో ఉండటం వల్ల తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. మహిళలు విద్య, సాహిత్య రంగాల్లో ముందుకు రావడానికి మొల్ల ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కుమార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని మొల్లకు ఘనంగా నివాళులు అర్పించారు.

# సమయపాలన లేని వెలుగు కార్యాలయ సిబ్బంది...

**నూళ్లూరుపేట వెలుగు కార్యాలయంలో సిబ్బంది అలసత్వం.**




ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూ రుపేట వెలుగు కార్యాలయంలో సిబ్బంది ఆలస్యంగా హాజరవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. కార్యాలయం ప్రారంభ సమయం గడిచిపోయినప్పటికీ కొంతమంది సిబ్బంది ఇంకా కార్యాలయానికి రాకపోవడం గమనార్హం. ప్రతిరోజూ కార్యాలయానికి స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పథకాల సమాచారం కోసం వచ్చే మహిళలు, గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. కార్యాలయ పనితీరు సమయపాలనతో కొనసాగాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సిబ్బంది సమయానికి హాజరవడం పై చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

# ప్రాథమిక పాఠశాలలో వార్షిక తనిఖీలు - విద్యా ప్రమాణాలపై సమీక్ష చేసిన మండల విద్యాశాఖ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యా శాఖ అధికారులు రవీంద్రనాథ్. ముని సుబ్రహ్మణ్యం. వార్షిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, పాఠ్యపుస్తకాల వినియోగం, మౌలిక వసతులు వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా స్థాయిని పరీక్షించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పద్ధతులు, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను కూడా పరిశీలించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న పాఠ్యేతర కార్యక్రమాలు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అధికారులు ఇచ్చిన సూచనలను అమలు చేసి విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తామని పాఠశాల సిబ్బంది తెలిపారు.

# ఎల్లమ్మ జాతరలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన -- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి-ఎస్ఐ హరిప్రసాద్






ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలకు చేరువగా ఉండేందుకు నిర్వహిస్తున్న "పల్లెనిద్ర" కార్యక్రమంలో భాగంగా బి.ఎన్. కండ్రిగ మండలంలోని బంగ్లా తోట గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్న వేళ, పోలీసు అధికారులు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవిస్తూ సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలను కాపాడే విధంగా ప్రవర్తించాలని సూచించారు.ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. రాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తుందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్ఐ హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. గ్రామస్తులు కూడా చట్టాలను పాటిస్తూ గ్రామంలో శాంతి భద్రతలను కాపాడటానికి సహకరిస్తామని తెలిపారు.


# ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కోడింగ్ సిస్టమ్‌పై ప్రాంతీయ స్థాయి అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.


తిరుపతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు ఎస్ ఎస్ సి - ఏపీవో ఎస్ ఎస్ పబ్లిక్ పరీక్షలు -- మార్చి 2026 సందర్భంగా స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్‌కు సంబంధించిన జోన్--5 ప్రాంతీయ స్థాయి ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్యామూల్ , తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ . సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణప్ప . పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ . శ్యామ్యూల్ .మాట్లాడుతూ, రాజ స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియలో అమలు చేసే కోడింగ్ సిస్టమ్ అత్యంత కీలకమైనదని తెలిపారు. కోడింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి కోడింగ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్షల మూల్యాంకనం పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగేలా అధికారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ . మాట్లాడుతూ, స్పాట్ వాల్యుయేషన్‌లో కోడింగ్ సిస్టమ్ సరిగ్గా అమలు కావడం విద్యార్థుల ఫలితాల ఖచ్చితత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కోడింగ్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి, నిర్దేశిత విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ఎనిమిది జిల్లాల నుండి వచ్చిన కోడింగ్ సిబ్బంది హాజరై స్పాట్ వాల్యుయేషన్ విధానాలు, జాగ్రత్తలు మరియు మెళుకువలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ (పబ్లిక్ ఎగ్జామ్స్) సుధ ,డి వై ఈ ఓ లు, తదితర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన అంశాలను సమగ్ర సి ఎం ఓ సురేష్ .వేణుగోపాల్ .పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి తెలియజేసి రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు.

# సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రింటింగ్ నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సు




ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నాడు ఫార్మసీ రంగంలో ఆధునిక సాంకేతికతల పై అవగాహన పెంపొందించేందుకు " నియంత్రణ సంసిద్ధత కోసం ప్రింటింగ్ మరియు



నాణ్యత హామిని ఏకీకృతం చేయడం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ఘనంగా ప్రారంభించారు. ఈ సరస్సును ఫారసీ కళాశాల అనాలసిస్ 2 కెమిస్ట్రీ విభాగం, సెల్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సు మొదటి రోజున జార్ఖండ్ ఉషా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ నాగరాజన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఔషధ పరిశోధనలో ఆధునిక విధానాలపై ప్రసంగించారు. అనంతరం వ్యక్తిగతీకరించిన ఔషధ రూపాల తయారీలో 30 ప్రింటింగ్ వినియోగం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు తమ పరిశోధనలపై మౌఖిక, ఈ- పోస్టర్ ప్రదర్శనలు ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యిం. నీరంజన్ బాబు మాట్లాడుతూ ఫార్మసీ రంగంతో జరుగుతున్న సాంకేతిక పురోగతలను విద్యార్థులు, పరిశోధకులు మరియు పరిశ్రమల నిపుణుల పంచుకునేందుకు. ఈ సరస్సు వేదికగా సిలుస్తుందని తెలిపారు. వివిధ ఫార్మసి కళాశాలల నుండి విద్యార్థుల, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు..




# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



ప్రజాభూమి ప్రతినిధి :కార్వేటినగరం:

జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ , ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగందర్ జనసేన పార్టీని బలోపేతం లో భాగంగా పలు కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా పాలసముద్రం మండలంలో ఉదయం ఏడున్నర గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం., కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉదయం 8 : 30 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం.,ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు జెండావిష్కరణ కార్యక్రమం.,పవన్ కళ్యాణ్ తరపున ఎస్ ఆర్ పురం మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు (248 మంది ) ప్యాడ్ లు, పెన్నులు, స్కేల్ లు వితరణ కార్యక్రమం నిర్వహించబడనున్నట్లు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# విద్య మాత్రమే పేదరికాన్ని దూరం చేస్తుంది....




ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

సమాజంలో చదువు ఒక్కటే పేదరికాన్ని రూపుమాపుతుందని, అందుకోసం నిరంతరం కృషి చేయాల్సి ఉంటుందని, క్రమశిక్షణ తో చదివి ఉన్నతమైన విలువలతో ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరును, గుర్తింపును విద్యార్థులు తీసుకురావాలని గురుమిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి చెంచయ్య తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెలి గుంట తొట్టంబేడు మండలం నందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి అవసరమైన రాత సామాగ్రిని మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సులో భాగంగా వారికి స్టడీ మెటీరియల్ను అందజేశారు. 2013వ సంవత్సరం నుండి గురుమిత్ర ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం మా బాధ్యతగా స్వీకరించామని తెలియజేశారు. గురుమిత్ర ఫౌండేషన్ బాధ్యతగా సామాజిక స్పృహతో విద్యార్థులకు పేద ప్రజలకు భవిష్యత్తు కోసం బి చెంచయ్య చేస్తున్న కృషిని హెచ్ఎం విద్యార్థులు తల్లిదండ్రులు కొనియాడిరి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి ముని తిరుమలయ్య ఉపాధ్యాయులు మూర్తి, రమాదేవి, భాస్కరయ్య మునీశ్వర్ రెడ్డి, శ్రీకర్ రెడ్డి ఢిల్లీ బాబు. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఉపాధ్యాయురాలిపై వివక్షతగదు. కులవివక్ష పోరాట సమితి హెచ్చరిక




ప్రజాభూమి ప్రతినిధి :తొట్టంబేడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,పెద్ద కన్నలి నందు తెలుగు భాషా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఈ మహాలక్ష్మి పై తోటి అగ్రవర్ణ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల చూపిస్తున్న కుల వివక్ష సహించేది లేదని కులవివక్ష పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇటీవల పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల మధ్య వైరం గూర్చి విద్యార్థిని, విద్యార్థులు , ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో విడివిడిగా కలిసి సుదీర్ఘంగా చర్చించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా దళిత మహిళా ఉపాధ్యాయురాలు అయిన ఈ మహాలక్ష్మి పై భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర కుల వివక్షకు గురి చేస్తున్నటువంటి కార్యక్రమాల పట్ల మండిపడ్డారు. అసలు జరిగిన ఈ గొడవ అంతటికీ మూల కారణం అగ్రవర్ణాలు దళిత ఉపాధ్యాయులు పట్ల వ్యవహరిస్తున్న తీరే అని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అవుతున్నప్పటికీ సమాజంలో ఇంకా కులవివక్ష పూర్తిగా రూపుమాపలేదని కుల రక్కసికి ఇంకా ఎంతమంది దళిత మహిళలు బలికావాలని ఆవేదన వెలిబుచ్చారు. విద్యాశాఖ అధికారులు త్వరితగతిన స్పందించి నిజానిజాలు తెలుసుకొని నిర్ధారణ చేసుకుని దళిత ఉపాధ్యాయురాలికి తగిన న్యాయం చేయాలని లేకుంటే దశల వారి ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనామాలు గురవయ్య చారులత పులి శ్రీకాంత్ చందమామల కోటయ్య చందు తదితరులు పాల్గొన్నారు

# హెచ్ పి వి వ్యాక్సిన్ వేయిద్దాం

**ఆడబిడ్డల భవిష్యత్తుని కాపాడుకుందాం - డాక్టర్ తేజస్విని**



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

కిశోర బాలికలు, 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు వున్న ప్రతి బాలిక హెచ్పీవీ (యూమన్ ఫపిలోమా వైరస్) వ్యాక్సిన్ వేయించుకోవాలని రామచంద్రపురం మండలం కుప్పంబాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తేజస్విని కోరారు. శుక్రవారం కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ క్యాన్సర్ ముందస్తు నివారణకు కేంద్ర ప్రభుత్వ చొరవతో మూడు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడంతో జీవితాంతం గర్భస్థ క్యాన్సర్ నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణిమ,, ఆరోగ్య కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అమరాలోవరల్డ్ స్లీప్ డే సందర్భంగా 'స్లీప్ స్టడీ' ప్యాకేజీ ఆవిష్కరణ






ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ప్రపంచ నిద్ర దినోత్సవం (వరల్డ్ స్లీప్ డే) సందర్భంగా నిద్ర సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కరకంబాడిలోని అమర హాస్పిటల్‌లో ప్రత్యేక 'స్లీప్ స్టడీ' ప్యాకేజీను ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. గౌరినేని రమాదేవి శుక్రవారం ఆవిష్కరించారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న నిద్ర సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించేందుకు ఈ ప్యాకేజీ ఉపయోగపడు తుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం యువత నుంచి వృద్ధుల వరకు చాలా మందిలో నిద్రలేమి, గురక (స్నోరింగ్), స్లీప్ అప్నియా (స్లీప్ అప్నియా) వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. నిద్రలో అంతరాయం కలిగితే గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, ఒత్తిడి వంటి సమస్యలు వచ్చే అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సరైన నిద్ర ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, రోజుకు కనీసం 7--8 గంటలు నిద్రపోవడం అవసరమని సూచించారు. నిద్రలో ఏవైనా అసౌకర్యాలు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆధునిక పరికరాలతో నిర్వహించే స్లీప్ స్టడీ పరీక్షల ద్వారా నిద్రలో జరిగే శ్వాస సమస్యలు, ఆక్సిజన్ స్థాయిలు, గుండె స్పందనలు, మెదడు తరంగాలు వంటి అంశాలను విశ్లేషించి వ్యాధిని ఖచ్చితంగా గుర్తించవచ్చని తెలిపారు. ఈ పరీక్షల ఆధారంగా రోగులకు సరైన చికిత్స అందించవచ్చని చెప్పారు. ప్రత్యేక ప్యాకేజీ వివరాలు: వరల్డ్ స్లీప్ డే సందర్భంగా మార్చి 16, 18, 23, 25, 26 తేదీలలో ఉచిత స్లీప్ మరియు (ఈ ,ఎన్ ,టి) ,కన్సల్టేషన్ అందించనున్నారు. అలాగే హోమ్ స్లీప్ స్టడీ పరీక్షపై 20 శాతం డిస్కౌంట్ కూడా ఇవ్వనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. నిద్ర సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సీఓఓ వేణుగోపాల్, పి ఆర్ ఓ మునినాథం, మార్కెటింగ్ మేనేజర్ హేమకుమార్, విజయ్ శంకర్, దివ్య, మమత, మానసతో పాటు ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష మీ ఆకాంక్షలకు తొలిమెట్టు... డాక్టర్ మర్దాల రవిబాబు






ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం ,ఆర్ మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆకాంక్ష స్వచ్ఛ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్దాల రవిబాబు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మీ బంగారు భవిష్యత్తుకు, మీ ఆకాంక్షలకు తొలిమెట్టనీ పదవ తరగతి పరీక్షలు అంటే మార్కులు ర్యాంకులు మాత్రమే కాదని ఉత్తీర్ణత సాధిస్తేచాలని ,పరీక్షలో మంచి మార్కులు వస్తాయో రావో పాస్ అవుతామో, పెయిల్ అవుతామో అనే భయాందోళన వీడి మానసిక ఒత్తిడికి గురికాకుండా నిర్భయంగా, పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈరోజు ఇదే పాఠశాలలో చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న సుబ్బయ్య గుంట గ్రామనివాసి ,ఎగవింటి వినోద్ కుమార్ రెడ్డి మన ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ చేసే వివిధ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై నేను కూడా తన వంతు నేను చదువుకున్న పాఠశాలకు చిరు సహకారం అందిస్తానని ఈరోజు మన పాఠశాలలో ఉన్న 50 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణకు ఆర్థిక సహకారం అందించారని ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ చదువుకొని బాగా మంచి ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత తిరిగి మన గ్రామానికి మన పాఠశాలకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు తమకు తోచిన విధంగా వారితో మమేకమై చిన్న చిన్న సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపినారు . ఈ నెల 16వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షకు హాజరవుతున్న రెండు తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు, అందిస్తూ మంచి ఉత్తీర్ణత సాధించి మన రాష్ట్రాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు వెంకటరమణ మాట్లాడుతూ క్రమశిక్షణగా ఇప్పటినుంచే ,మీ బంగారు భవిష్యత్తుకు మంచి అలవాట్లతో మీ యొక్క లక్ష్యం వైపు ముందుకు సాగుతూ మీ ఆకాంక్షలను నెరవేర్చుకోవాలని, పరీక్షల్లో ఎటువంటి భయాందోళనకు గురికాకుండా బాగా రాసి మంచి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంస్థ వాలంటీర్ మస్తాన్, విద్యా కమిటీ చైర్మన్ మనోరమ ,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పులివర్తినానిగారి ఆదేశాలతో 10 వ తరగతి విద్యార్థులకు యర్రావారిపాలెం మండలం లో ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణి.





ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.

యర్రావారిపాలెం మండలం లో 10 వ తరగతి విద్యార్థులకు ఈ నెల 16 వ తేదీ నుంచి పరీక్షలు జరగనున్నాయి. 10 వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిగారి ఆదేశాలతో చిత్తూరు పార్లమెంట్ యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నపరెడ్డి, టిడిపి కో క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమనాయుడు,మండలం లో ఉన్న అన్నిపాఠశాలలకు వెళ్లి ఎమ్మెల్యే గారి తరుపున ప్యాడ్స్, పెన్స్ ఇవ్వడం జరిగింది. మండల క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమ నాయుడు మోడల్ స్కూల్ లో మాట్లాడుతూ మండలం లో మొదటిస్థానం వచ్చిన వారికి, 10 వేలు రెండవ స్థానం వచ్చిన వారికి 7 వేల రూపాయలు, మూడవ స్థానం వచ్చిన వారికి 5 వేల రూపాయలు ఎమ్మెల్యే గారి చేతులమీదుగా అందించడం జరుగుతుందని తెలియజేసారు. కాబట్టి అందరు పోటీపడి చదివి మండల స్థాయిలో జిల్లా స్థాయి లో మొదటి స్థానం రావడానికి పోటీ పడాలని పిల్లలకు తెలియజేసారు.కాస్తూరిభా పాఠశాల లో కోటకాడపల్లి సర్వేయర్ షణ్ముఖప్రియా మాట్లాడుతూ మన బాలికలు మండలంలో కాదు జిల్లా లో మొదటి స్థానం కాస్తూరిభా పాఠశాల రావాలని, పరిక్షల కు వెళ్ళేటప్పుడు ఒత్తిడి లేకుండా వెళ్లి పరీక్ష లు రాయాలని తెలిపారు. నెరబైలు పాఠశాల లో మండలపార్టీ అధ్యక్షులు దేశి రెడ్డి రఘునాథమాట్లాడుతూ పిల్లలు పోటీపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉదయమాణిక్యం పాఠశాల లో మహిళా అధ్యక్షురాలు లక్ష్మిదేవి మాట్లాడుతూ.. మండలం లో మొదటి స్థానం రావడానికి పోటీ పడి చదివి పరీక్ష రాయాలని తెలిపారు. కోటకాడపల్లి పాఠశాల లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధులత, హార్టికల్చర్ అసిస్టెంట్ స్వప్న మాట్లాడుతూ మనం చదివేటప్పుడే ఒక లక్ష్యం ఎంచుకుని చదవాలని,కష్టపడకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లలు ను చంద్రగిరి ఎమ్మెల్యే గారు ఇలా మోటివేట్ చేయడం చాలా సంతోషం గా ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో భాస్కర్, మదనమోహన్ పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

రాజమండ్రి వాస్తవ్యులు వోగిరాల వెంకట భరత్ కిషోర్ వారు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం వారిచే నిర్వహించబడుచున్న నిత్యాన్నదాన పథకమునకు రూ.50,000/- విరాళంగా నమర్పించి యున్నారు. ఆలయ అధికారులు వారికి వెంకట భరత్ కిషోర్ కుటుంబ సభ్యులకు అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటుచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన..



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు తిరుపతి నగరంలోని ఆర్ఎస్ మాడా వీధిలో ఉన్న మునిసిపల్ హైస్కూల్‌లో శుక్రవారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిర్వహణ విధానం, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్‌ను సక్రమంగా ఉపయోగించడం వంటి అంశాలను ట్రాఫిక్ పోలీసులు వివరించారు. అలాగే మహిళల భద్రత దృష్ట్యా విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ)పై సూచనలు ఇచ్చారు. చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలను తెలుసుకొని పాటిస్తే భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా ఎదుగుతారని పోలీసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. సంజీవ్‌కుమార్ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో తగ్గేదే లేదు..

### తుంబురు రోడ్డు భూమిపూజ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### హెచ్ పి వి వ్యాక్సిన్ తో క్యాన్సర్ కు చెక్ : ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తన సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తగ్గేదే లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం నారాయణవనం మండలం తుంబూరు చేరుకొని రూ.35 లక్షలతో కొత్తగా నిర్మించనున్న తారురోడ్డు కు భూమి పూజ చేశారు. అనంతరం తుంబూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నేత సుబ్రమణ్యం ను ఎమ్మెల్యే పరామర్శించి, త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. తదుపరి నారాయణవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని హెచ్ పి వి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇలాంటి నాయకుడు కోసమే కదా ఇన్నాళ్లు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఎదురు చూసింది...




ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.

పాకాల మండలంలో పర్యటిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. మార్గమధ్యంలో పంటపల్లి పంచాయతీ దేసిరెడ్డి పల్లి గ్రామంలో పరిధిలోని పంట పొలాల్లో పురుగుల మందు పిచికారి చేస్తున్న రైతును పలకరించిన ఎమ్మెల్యే .రైతులకు వ్యవసాయ పనిముట్లు కూటమి ప్రభుత్వం లోనే అందాయి. మన ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన యంత్రంతోనే పురుగుల మందు పిచికారి చేస్తున్నానన్న రైతు పూర్ణ .రైతు దగ్గర నుండి కూటమి ప్రభుత్వం అందించిన యంత్రాన్ని తీసుకొని వరి పొలంలో స్వయంగా పురుగుల మందు పిచికారి చేసిన ఎమ్మెల్యే . యంత్ర పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే .కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల వల్ల రైతులమైన మేము చాలా లబ్ధి పడుతున్నామని సంతోషం వ్యక్తం చేసిన రైతు పూర్ణ.రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని వ్యవసాయ అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



## రేణిగుంట హెడ్ పోస్ట్ ఆఫీసు నందు పునః ప్రారంభమైన ఆధార్, సేవలు.




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పునః ప్రారంభించారని పోస్ట్ మాస్టర్ డి.గీత తెలిపారు.పట్టణంలోనీ ప్రజలంతా ఆదార్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ ఆధార్ సేవలలో భాగంగా కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేట్ (వేలిముద్రలు,ఐరిస్, ఫోటో మార్పులు 15 సంవత్సరాలు నిండిన వారికి), డెమోగ్రాఫిక్ అప్ డేట్ (పేరు, చిరునామా, పుట్టిన తేదీ, జెండర్, మొబైల్ నెంబర్ మార్పులు, చర్పులు) మొదలగు సేవలు వినియోగించుకోవాలని హెడ్,పోస్టు మాస్టర్,గీతకోరారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందుల సరఫరాపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి: తిరుపతి

రైతులు ఉపయోగిస్తున్న ఎరువులు, పురుగుమందుల నాణ్యత, కల్తీ, ఒకే రసాయన కూర్పుతో ఉన్న ఎరువులను భిన్న బ్రాండ్ పేర్లతో వివిధ ధరలకు విక్రయించడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. రైతులు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఒకే రకమైన ఎరువులను వివిధ పేర్లతో అమ్ముతూ రైతులను గందరగోళానికి గురిచేసే వ్యాపార విధానాలను నియంత్రించే ప్రణాళికలు, అలాగే ఎరువుల నాణ్యతను పరీక్షించే ప్రయోగశాలలను రాష్ట్రాల వారీగా ఏర్పాటు, ఇందులో బాగంగా తిరుపతి జిల్లాలో ప్రత్యేకంగా ఒక ప్రయోగశాల ఏర్పాటు చేసే అవకాశముందా అని ఆయన ప్రశ్నించారు. ఎంపీ గురుమూర్తి వేసిన ఆన్ స్టార్ ప్రశ్నకి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో పురుగుమందుల తయారీ, దిగుమతి, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని 1968 పురుగుమందుల చట్టం, 1971 నిబంధనల ప్రకారం నియంత్రిస్తున్నామని తెలిపారు. రైతులకు భద్రతతో పాటు ప్రభావవంతమైన పురుగుమందులు అందుబాటులో ఉండేలా కేంద్ర పురుగుమందుల మండలి మరియు నమోదు కమిటీ పర్యవేక్షణలో అనుమతులు ఇస్తున్నట్టు చెప్పారు. అలాగే ఎరువుల నాణ్యతను నిర్ధారించేందుకు అవసరమైన ప్రమాణాలను పాటించకుండా ఎరువుల తయారీ లేదా విక్రయం చేయడం నిషేధమని, ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు 1985 ప్రకారం కఠిన నియంత్రణలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల్లో గందరగోళం లేకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం "ఒక దేశం ఒక ఎరువు" విధానాన్ని అమలు చేస్తూ "భారత్" అనే ఒకే బ్రాండ్ పేరుతో యూరియా, డీఏపీ, పొటాష్, ఎన్‌పీకే వంటి ఎరువులను సరఫరా చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎరువుల నాణ్యతను పరీక్షించేందుకు మొత్తం 84 ప్రయోగశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు. అందులో నాలుగు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఫరీదాబాద్, నవి ముంబై, చెన్నై, కల్యాణి నగరాల్లో ఉండగా, మిగతా 80 ప్రయోగశాలలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, బాపట్ల, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో ఎరువుల నాణ్యత పరీక్ష కేంద్రాలు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు.

## తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి సందర్భముగా ఘన నివాళులు అర్పించిన ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ దేవదాస్.



ప్రజాభూమి ప్రతినిధి: చిత్తూరు

రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలానికి అందరూ ముగ్ధులయ్యేలా చేసిన కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి సందర్భముగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా సాయుధ దళం కార్యాలయములో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ దేవదాస్ కవయిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ... తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల గారు విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడంలో ప్రత్యేకతని కొనియాడారు. రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగుభాషలో రచించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందని తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష, ఆర్.ఐ. సుధాకర్, చంద్రశేఖర్ , ఏఆర్ సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## అక్రమ బాణాసంచా తయారీ నిందితులు అరెస్ట్

### ముడి సరుకులు టపాసులు స్వాధీనం - డీఎస్పీ చెంచు బాబు



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట .

తిరుపతి జిల్లా తడ మండలం అక్కంపేట గ్రామ పరిధిలో అక్రమంగా బాణాసంచా తయారు చేస్తున్న నిందితులను తడ ఎస్సై కొండప నాయుడు అరెస్టు చేసి వారి వద్ద నుండి బాణాసంచా తయారీకి ఉపయోగించు ముడి సరుకులను, కొన్ని టపాసులను స్వాధీనం చేసుకున్నారు. సూళ్లూరుపేట సర్కిల్ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిఎస్పి చెంచు బాబు మాట్లాడుతూ తడ మండలం అక్కంపేట గ్రామ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రియదర్శని కాలేజి వెనుక వైపు తన పొలములో ఎటువంటి అనుమతులు లేకుండా మూడు షెడ్లను నిర్మించి అందులో బాణాసంచి తయారీ చేస్తుండడంతో అరెస్టు చేయడం జరిగిందని, సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో ఆపరేషన్ వజ్రప్రహార్ పేరుతో ఫిబ్రవరి 21 నుండి మార్చి 20 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, పాత గంజాయి నిందితులను, వాళ్ల తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, కాబట్టి ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను అమ్మినా, కొన్నా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈయన వెంట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, ఎస్ఐ కొండప్ప నాయుడు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా వెంకటరమణ బాధ్యతలు స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి :నాగలాపురం

తిరుపతి జిల్లా నాగలాపురం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.తిరుపతి విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పనిచేస్తున్న వెంకటరమణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.నాగలాపురం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పనిచేస్తున్న రమేష్ డిఈగా పదోన్నతిపై తిరుపతికి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో వెంకటరమణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ నేపథ్యంలో సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది నాగలాపురంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ కలిసి సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శనివారం 14 మార్చి 2025

# కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చిన్నపిల్లల విద్యా ప్రయాణంలో ఓ కొత్త ఆరంభానికి సంకేతంగా నిలుస్తుంది

ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం

కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చిన్నపిల్లల విద్యా ప్రయాణంలో ఒక కొత్త ఆరంభానికి సంకేతంగా నిలుస్తుందని సత్యవేడు ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు. శుక్రవారం సత్యవేడు మండల కేంద్రంలోని శ్రీవిద్య కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కరస్పాండెంట్ డి.నాగయ్య అధ్యక్షతన ప్రిన్సిపాల్ డి.రాధా ఆధ్వర్యంలో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో సత్యవేడు ఎస్సై సాయినాథ్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజ్వల జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. తన చేతులు మీదుగా ప్రైమరీ స్థాయి నుండి ప్రాథమిక పాఠశాల స్థాయికి చేరుకుంటున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ మెడల్స్ సర్టిఫికెట్లు అందించి అభినందించారు.చిన్నారి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ గౌన్లు టోపీలు ధరించి సర్టిఫికెట్లు మెడల్ అందుకోవటం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయినాథ్ చౌదరి మాట్లాడుతూ తాను గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన రోజుల్లో ఇలాంటి వేడుకలు నిర్వహించలేదని గుర్తు చేశారు. చిన్నపిల్లలకు తన చేతుల మీదగా మెడల్స్ సర్టిఫికెట్లు అందించడం తనకు చాలా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్లను ఇచ్చి సోషల్ సోషల్ మీడియాకు అడిక్ట్ చేయొద్దన్నారు.ఒకవేళ పిల్లలు మొబైల్ ఫోన్లను వాడవలసి వస్తే సైబర్ నేరాలకు గురికాకుండా ఆర్థిక లావాదేవుల నడిపే యాప్ లకు ఫోల్డర్ లాక్‌లను అమర్చుకోవాలన్నారు. మైనర్ బాలికలు, బాలురకు ద్విచక్ర వాహనాలను నడపటాన్ని నిషేధించడం ద్వారా ప్రమాదాలలో ప్రాణ నష్టం జరగకుండా అరికట్టవచ్చని వివరించారు.తల్లిదండ్రులు బాల్యవివాహాలను ప్రోత్సహించకూడదని విన్నవించుకున్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని తమ కాళ్లపై తాము నిలబడి తమ పెళ్లిని సొంత డబ్బుతో ఖర్చు పెట్టి చేసుకునేంతవరకు వివాహాల జోలికి వెళ్లకూడదని ఈ సందర్భంగా కోరారు.అలాగే గుడ్ టచ్,బాడ్ టచ్ వంటి విషయాలను పిల్లలకు వివరించి నేడు సమాజంలో జరుగుతున్న అరాచకాలను గుర్తించి తమతో చర్చించేలా తల్లిదండ్రులు మెలగాలన్నారు.



తల్లిదండ్రులు తమ పిల్లల వ్యక్తిగత నడవడికపై,విద్యపై ప్రత్యేక చొరవ చూపి భారతదేశ అత్యున్నత పౌరులుగా సేవలందించేలా బాధ్యతాయుతంగా పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగయ్య మాట్లాడుతూ ఈ వేడుకలకు తమ ఆహ్వానాన్ని మన్నించి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సత్యవేడు ఎస్సై సాయినాథ్ చౌదరి కి తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లల విద్యా,వ్యక్తిగత క్రమశిక్షణ, హార్డ్ వర్కింగ్, ప్రణాళికలు బద్ధంగా నడుచుకోవడం వంటి గుణాలను అవలంబించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే క్రమంలో ఉపాధ్యాయులు కొన్నిసార్లు విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సి వస్తోందని ఇలాంటి విషయాలకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,పాఠశాలకు మంచి పేరు తేవడమే కాకుండా అత్యున్నత స్థానాలలో ఉద్యోగాన్ని సాధించి తనను కష్టపడి చదివించిన కుటుంబాన్ని పోషించుకునే స్థాయికి ఎదుగుతారన్నారు. తమను నమ్మి ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా పిల్లలకు మంచి విద్యను అందించడానికి తమ ఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నట్లు తెలిపారు.పిల్లలకు తల్లిదండ్రులు తమ కష్టాలు అర్థమయ్యేలా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం చక్కగా నిర్వహించబడటానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ వేడుకల ద్వారా 150 మంది గాను ఈనాడు 75 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ప్రశంసా పత్రాలు మెడల్ లను అందించినట్లుగా తెలిపారు. మరికొందరికి ఆదివారం నందివనున్నట్లు తెలిపారు. చిన్న పిల్లల మొదటి మైలురాయి అయినా ఈ గ్రాడ్యుయేషన్ వేడుకలలో తల్లిదండ్రులు, తాతవ్వలు మేనమామలు ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, యాజమాన్య బృందం పాల్గొన్నారు

# జనసేన నియోజక వర్గ ఇంచార్జి దౌర్జన్యం.

## యర్రావారి పాలెం లో అనుచరులతో హల్చల్.

### భూవివాదంపై ఉద్రిక్తత.



ప్రజాభూమి ప్రతినిధి :యర్రావారిపాలెం

యర్రావారిపాలెం మండలంలో చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి దేవర మనోహర్ దౌర్జన్యం చేయడంతో భూ వివాదం పై తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. యర్రావారి పాలెం సంతగేటు సమీపంలో ఉన్న భూమి విషయంలో జనసేన ఇంచార్జి దేవర మనోహర్ అనుచరులతో శుక్రవారం హల్చల్ చేశారు..వివరాలు ఇలా ఉన్నాయి.. యర్రావారిపాలెం మండలం, యర్రావారి పాలెం సంతగేటుకు ఎదురుగా ఉన్న యర్రావారి పాలెం రెవిన్యూ గ్రామానికి చెందిన యర్రా గుణసుందరి కి చెందిన సర్వే నంబర్ 1310/2లో సుమారు 0.36 సెంట్ల స్థలంలోకి నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలతో చంద్రగిరి నియోజకవర్గ జనసేన ఇంచార్జి దేవర మనోహర్ తన అనుచరులతో కలిసి అక్రమంగా ప్రవేశించి యంత్రాలతో భూమిని చదును చేయడంతో భూయజమానులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గతంలో పలుమార్లు తన అనుచరులతో స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి రాతి కుసాలను పగుల గొట్టారు. అప్పుడు బాధితులు అడ్డుపడటం తో వెనుతిరిగారు. ప్రస్తుతం అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూయజమానుల బెదిరించడంతో భయభ్రాంతులకు గురైన భూయజమానులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి దేవర మనోహర్, అతని అనుచరుల వల్ల తమకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేశారు. తమ భూమిలోకి అక్రమంగా చొరబడి పనులు నిర్వహిస్తున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అదే విధంగా మండల రెవెన్యూ అధికారులను కూడా కలిసి తమ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని బాధితులు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులకు చేయూతగా ఏర్పేడు లో ఉచిత సహాయక పరికరాల శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి :ఏర్పేడు

ఏర్పేడు మండలం ఏర్పేడు జెడ్పీ హై స్కూల్లో దివ్యాంగులు మరియు వయోవృద్ధులకు ప్రభుత్వం ద్వారా ఉచిత సహాయక పరికరాలు అందించే శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏర్పేడు టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు అధ్యక్షతలో జరిగింది. ఈ శిబిరానికి దివ్యాంగులు, వయోవృద్ధులు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వం అందిస్తున్న పరికరాల కోసం నమోదు చేసుకున్నారు. సంబంధిత అధికారులు దివ్యాంగుల అవసరాలను పరిశీలించి వారికి తగిన పరికరాలను అందజేయడానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, ఉమ్మడి గ్రంథాలయ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి, నైనారు పున్నారావు, ఏర్పేడు ప్యాక్స్ చైర్మన్ మహేష్ రెడ్డి, గాలి కృష్ణవేణి, పూల హేమచ్చి, రాఘవేంద్ర, బాబు నాయుడు, నారాయణ, గుణ యాదవ్, కే.కే. రమణ, రావటి సుబ్రహ్మణ్యం, కృష్ణప్ప మొదలియార్, సీతాపతి ఆచారి, రవి నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏర్పేడు ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, వైద్యులు, జీపీ రాజశేఖర్ నాయుడు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు, శివప్రియ, ఏర్పేడు పీహెచ్‌సీ సిబ్బంది, ఏర్పేడు మరియు రేణిగుంట మండలాల సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ముచ్చువోలు జడ్పీ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవం -- 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి రూరల్ మండలం ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణతతో అధిక శాతం సాధించాలని ఆకాంక్షించారు. పదో తరగతి జీవితంలో తొలి మెట్టు, ఒక ముఖ్యమైన మైలురాయని అని పేర్కొన్నారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాలలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు మంచి జ్ఞానం సంపాదించి పరీక్షలకు సిద్ధమవ్వాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలు రాసి తమ ప్రతిభను చాటాలని, సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, నరసింహులు, నాగరాజు, నిర్మల కుమారి, చంద్ర, పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కన్వీనర్ చంద్రశేఖర్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రాక

## - శ్రీ దుర్గమ్మ ఆలయానికి సందర్శన

ప్రజాభూమి, వేంపల్లె



కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నేడు శనివారం వేంపల్లెకు విచ్చేయనున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి వెల్లడించారు. స్థానిక పట్టణంలోని సాయినగర్ లో నూతనంగా వెలసిన శ్రీ దుర్గమ్మ దర్శనార్థం ఉదయం 7 గంటలకు ఆలయానికి సందర్శించనున్నారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు శ్రీదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు.

# వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి (ఎంపీసీ) ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలి : జిల్లా కలెక్టర్

## బ్యాంకర్లు విద్యా రుణాలను సకాలంలో మంజూరు చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి (ఎం సి పి) ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు (డి సి సి & డి ఎల్ ఆర్ సి)జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్, ఆర్బిఐ ఎల్డీఓ నవీన్, నాబార్డ్ డిడిఎం సునీల్,ఎల్డీఎం గుంటూరు రవి కుమార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సామంచి శర్మ , వివిధ బ్యాంకు అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి (ఎం సి పి) ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. విద్యా హబ్ అయినా తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. పి ఎం ఈ జి పి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరు లో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందు వలన క్రాప్ లోన్ సంబంధించిన రుణాల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్ లోన్ కి సంబంధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు. జిల్లాలో ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డ్ డి.డి.ఎం సునీల్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, , బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. బుక్ ఆవిష్కరణ చేయటం జరిగినది.



# శ్రీ వేశాలమ్మ దేవాలయం నూతన పాలకమండలి చైర్మన్ కమిటీకి అభినందనలు తెలియజేసిన పలువురు కూటమి నాయకులు...



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి నగరంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ వేశాలమ్మ ఆలయ నూతన పాలకమండలి చైర్మన్ మరియు కమిటీకి అభినందన సభ ఈరోజు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం .హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ , బి.జి. కృష్ణ యాదవ్ పుష్పావతి యాదవ్ , టీడీపీ పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి , తిరుపతి టీడీపీ ఇంచార్జ్ సుగుణమ్మ ,టుడా చైర్మన్ దివాకర్ రెడ్డి . ముఖ్య దేవనారాయణ రెడ్డి . నూరా సుధాకర్ రెడ్డి , టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ గారు, పెరుమాళ్ మధు , అద్దేపల్లి సతీష్ రాజు . తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం . వేశాలమ్మ ఆలయ చైర్మన్ జగదీష్ రెడ్డి . మరియు పాలకమండలి సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వేశాలమ్మ ఆలయానికి ఉన్న చారిత్రక ప్రాముఖ్యతను వివరించి, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే యువ నాయకుడికి చైర్మన్ పదవిని ఇచ్చి యువతకు ప్రాధాన్యత కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . మరియు మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.



# కష్టపడిన వారికే పార్టీలో గుర్తింపు -బలోపేతానికి అంకితభావంతో పనిచేయండి

## -అనుబంధ సంఘాల నాయకుల సన్మానంలో డాక్టర్ సురేంద్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అనుబంధ విభాగాల నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పిలుపునిచ్చారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులను పార్టీ అధిష్టానం ఎంపిక చేసిన నేపథ్యంలో శాసనసభ్యులు బాలకృష్ణ సూచనల మేరకు శుక్రవారం బాలయ్య నివాసంలో నాయకులను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అ సంబ్లీ అధ్యక్షుడు మంజునాథ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి అరుణమ్మ, మైనార్టీ విభాగం అధ్యక్షులు నయాజ్ ఖాన్, కార్యదర్శి జబీవుల్లా తదితరులను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, పార్టీలో కష్టపడి పని చేసిన వారిని ఎమ్మెల్యే బాలకృష్ణ గుర్తించి పదవులు అప్పగించారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయా అనుబంధ విభాగాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ యాదవ్, హనుమంతు, సరస్వతమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతుల ధర్నా

## -నిరంతరం సరఫరా చేయాలని డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వ్యవసాయ రంగానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. వరిగి మండలం బీచిగానిపల్లి, గొల్లపల్లి, వంగలపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు మణేసముద్రం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, వ్యవసాయ బోర్లకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పరిగి మండలం రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. బోరు బావుల కింద సాగు చేసిన పంటలకు సకాలంలో నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమయపాలన లేకుండా ఇష్టారాజ్యంగా విద్యుత్ కోత విధిస్తున్నడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. విద్యుత్ సమస్య వెంటనే పరిష్కరించాలని ప్రధాన రహదారిలో రైతులు బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు, పోలీసులు రైతులకు సక్రమంగా విద్యుత్ అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసి కాలనీలో నూతన రహదారికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో 3వ వార్డు ఆర్.టి.సి. కాలనీలో నూతన రహదారి ఏర్పాటుకు శుక్రవారం మున్సిపల్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్లతో మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నూతన రహదారులు, కాలువల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వార్డుల్లో మౌలిక సదుపాయాల లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో హిందూపురం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు రమేష్ వెంకటేష్, టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు అన్వర్, టీడీపీ నాయకులు అమర్ నాథ్, భాషా, రమణ, బాబురెడ్డి, అశోక్, డైమండ్ బాబా, మహేష్ గౌడ్, మున్సిపల్ డిఈఈ వాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 22వ విడతతో 9.8 కోట్లకు పైగా రైతులకు లబ్ధి**

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



ప్రజాభూమి, వేంపల్లె

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. వేంపల్లి ఒకటవ సచివాలయం పరిధిలో రైతులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం - కిసాన్) పథకం కింద 22వ విడత నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ విడతలో దేశవ్యాప్తంగా 9.8 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని చెప్పారు. ప్రతి అర్హ రైతు కుటుంబానికి రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. పీఎం-కిసాన్ పథకం ప్రారంభం నుండి ఇప్పటివరకు 9.32 కోట్ల మంది రైతులకు రూ.18.64 లక్షల కోట్లకు పైగా నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయబడినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు రూ.4,000 చొప్పున వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను ఉపయోగించడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, రెడ్డయ్య, మహిళా నాయకురాలు పుష్పలత నాయక్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రెడ్డి వాణి, ఆంజనేయులు నాయక్, శివరంజని, హార్టికల్చర్ అసిస్టెంట్ మహేష్ నాయక్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ ట్రేడ్ ఎగ్జిబిషన్ ప్రారంబం

**ముఖ్య అతిథి జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మధుసూదనరావు**



ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

ఎంఎస్ ఎం ఈ --డెవలప్‌మెంట్ & ఫెసిలిటేషన్ ఆఫీస్ విశాఖపట్నం ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం, డి ఆర్ డి ఏ మరియు మెప్మా అన్నమయ్య జిల్లా సహకారంతో మదనపల్లెలో నిర్వహిస్తున్నపీఎం విశ్వకర్మ ట్రేడ్ ఫెయిర్ -- కమ్ -- ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మధుసూదనరావు ప్రారంభించారు. మదనపల్లి పట్టణంలోని శుక్రవారం ఉదయం శివాజీ నగర్, సీటీఎం రోడ్ వద్ద ఉన్న పద్మావతి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ప్రారంభించి స్టాళ్లను సందర్శించి కళాకారుల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకం ద్వారా సంప్రదాయ వృత్తుల కళాకారులకు ఆర్థిక, సాంకేతిక సహాయం అందుతుందని తెలిపారు. ఇలాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా కళాకారుల హస్తకళా ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు పెరిగి వారి జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మార్చి 13 నుండి 15 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన కు సందర్శించారు. స్టాళ్లు ఏర్పాటు చేసి, వడ్రంగి, స్వర్ణకారులు, శిల్పులు, కుమ్మరి, కమ్మరి, ధోబీలు, బొమ్మల తయారీదారులు, పనిముట్ల తయారీదారులు, తాళాల తయారీదారులు, చెప్పుల తయారీదారులు, గంపలు/చాపలు తయారీదారులు, కొబ్బరి పీచు నేతకారులు, క్షురకులు, పూలదండల తయారీదారులు, చేనేత, చేపల వలల తయారీదారులు వంటి పలు సంప్రదాయ వృత్తులకు చెందిన కళాకారులు పాల్గొన్నారని,ఈ ఎగ్జిబిషన్ ద్వారా హస్తకళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడమే కాకుండా తయారీదారులు, వ్యాపారులు మరియు వినియోగదారులు పరస్పరం ప్రత్యక్షంగా కలుసుకునే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ డైరెక్టర్ ఏపీ ఏం.ఎస్.ఏం.ఈ, డిసి., ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా పి.లక్ష్మీదేవి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ నాగేశ్వరరావు , ఆర్ సంజయ్ కుమార్ జాయింట్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎం.మీ డిఎఫ్ఓ విశాఖపట్నం, ఎల్డిఎం జి.ఆంజనేయులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్, డాక్టర్ రాటకొండ గురు ప్రసాద్ కరస్పాండెంట్ అండ్ మెంబర్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి, పవన్ కుమార్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఈ.టి.ఐ. ఎం నాగార్జున సీనియర్ మేనేజర్ ఐపిపిబి, విజయ్ విహారి డిప్యూటీ డెవలప్మెంట్ మేనేజర్ నాబార్డ్, తదితర సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## శీతల గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**మునగపాటి దంపతుల అన్నప్రసాద వితరణ కార్యక్రమం**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఇక్కడ వెలసిన శ్రీ శ్రీ శ్రీ శీతల గంగమ్మకు శుక్రవారం పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి శుక్రవారం రాత్రి అన్నప్రసాద వితరణలో భాగంగా రాత్రి అమ్మవారి సన్నిధిలో యస్.కె.ఆర్ నగర్ గ్రామానికి చెందిన మునగపాటి సుబ్బరాయుడు దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన ఆలయ నిర్వాహకులకు మునగపాటి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. దాతల ఉదారతను ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు అభినందించారు. ముందుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలయ కమిటీ కోరింది.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన జడ్పీటీసీ



ప్రాజభూమి, వేంపల్లె

వేంపల్లి మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య ను జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల గత కొంత కాలంగా మాజీ సర్పంచ్ రామలింగయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. డాక్టర్ల సలహా మేరకు ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి శుక్రవారం మాజీ సర్పంచ్ రామలింగయ్య స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. డాక్టర్ ల సలహాలు, సూచనలు పాటిస్తూ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రామలింగయ్య ను పరామర్శించిన వారిలో ఎంపీటీసీ మణి గోపాల్ రెడ్డి ఉన్నారు.

## వేసవి దృష్ట్యా త్రాగునీటి పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలి

**- జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి**

ప్రజాభూమి, చక్రాయపేట

వేసవికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండలంలోని త్రాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని పైప్‌లైన్ పనులను వెంటనే వేగవంతం చేయాలని చక్రాయపేట జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి అధికారులను కోరారు. మండలంలోని మహదేవపల్లి గ్రామంలో జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి నివాసంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు మరియు మెగా కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ, మెగా కంపెనీ ఇంజనీర్ పాల్గొన్నారు. మండలంలో జరుగుతున్న త్రాగునీటి పైప్‌లైన్ పనుల పురోగతిపై వారు చర్చించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, వేసవికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండలంలోని అనేక గ్రామాల్లో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రతి గ్రామానికి త్రాగునీరు అందేలా పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే రాయచోటి--వేంపల్లె రోడ్డు విస్తరణ పనుల సమయంలో కొంతమంది రైతుల బోర్లను నేషనల్ హైవే అధికారులు పూడ్చివేసినట్లు తెలిపారు. బోర్లు కోల్పోయిన రైతులకు వెంటనే వారి పొలాల్లో కొత్త బోర్లు వేయాలని నేషనల్ హైవే అధికారులను కోరారు. ఈ విషయాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి తెలిపారు.



## భూ కబ్జాదారుల ఆగడాలు. కబ్జాదారులకు అధికారుల అండదండలు రైతుల ఆవేదన



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా కాశినాయన మండలం ఇటుకలపాడు గ్రామ పొలంలో సర్వేనెంబర్ 458 లో 18 ఎకరాల 40 సెంట్లు కల భూమి ని కబ్జాకు గురైందని ఆకుల చిన్న ఓబులేసు, ఆకుల రోశయ్య, ఆకుల పెంచలయ్య ఆవేదన వ్యక్తం చేశారు మా పూర్వీకుల ద్వారా సంక్రమించిన మా పొలమును ప్రకాశం జిల్లా వాని గంజికుంట సుబ్బరాజేశ్వరరావు, గంజికుంట మహాలక్ష్మి, ఇటుకులపాడు చిన్న పుల్లయ్య, సున్నపు ఉసేన్ రెడ్డి, అడవి రాముడు, కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల అండదండలతో తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఆన్లైన్ చేసి రిజిస్టర్ చేసుకున్న కబ్జాదారులు అక్రమంగా నాలుగు బోర్లు వేయించి మూడు రోజుల పాటు ట్రాక్టర్లతో నాగలి చేద్యం దౌర్జన్యంగా చేయిస్తున్న కబ్జాదారుడు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో మా పొలము కబ్జా చేసిన వారిపై రెవిన్యూ అధికారులకు మరియు పోలీసు శాఖకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకుపోగా మాపై తప్పుడు కేసులు బనా యించడం న్యాయమేనా?. కబ్జాదారులు బోర్లు వేస్తున్న తరుణంలో పోలీస్ కానిస్టేబుల్ సమక్షంలో అక్కడ ఉంచి ప్రొటెక్షన్ ఏర్పాటు చేయడం పోలీసులు ఆంతర్యం ఏమిటి?ఈ విషయంపై కాశినాయన మండల తాసిల్దార్ ను సర్వేనెంబర్ 458 పొలముపై జరుగుతున్న విషయంపై వివరణ కోరగా వెంటనే విచారణ చేసి ఒకటి రెండు రోజుల్లో తగు చర్యలు చేపడుతామని మండల తాసిల్దారు వెంకటసుబ్బయ్య తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యను అభ్యసించాలి


**జేఎన్‌టీయూఏ అనంతపురం ఉపకులపతి**




ప్రజాభూమి,పులివెందుల టౌన్

విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యను అభ్యసించాలి అని జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి సీనియర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు,జేఎన్ టీయూఏ ఇండస్ట్రియల్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సీనియర్ ప్రొఫెసర్ పి.ఆర్. భాను మూర్తి లు అన్నారు.శుక్రవారం స్థానిక జేఎన్‌టీ యూ పులివెందుల ఇంజినీరింగ్ కళాశాలలో 20వ వార్షికోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూఏ అనంతపురం ఉపకులపతి సీనియర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు, జేఎన్‌టీయూఏ ఇండస్ట్రియల్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సీనియర్ ప్రొఫెసర్ పి.ఆర్. భాను మూర్తి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యను అభ్యసిస్తూ సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించడంతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు విలువైన సూచనలు అందించి దిశానిర్దేశం చేశారు.అలాగే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్--2025లో 360వ ర్యాంకు సాధించిన జేఎన్‌టీయూఏ పులివెందుల ఇంజినీ రింగ్ కళాశాల పూర్వ విద్యార్థిని రాయలం జయశ్రీ ఈ వేడుకలకు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.క్రీడా దినోత్సవం, కళాశాల దినోత్స వం సందర్భంగా కళాశాల స్థాయిలో విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వార్షిక క్రీడా పోటీల్లో విజేత లుగా నిలిచిన విద్యార్థులకు ఉపకులపతి సీనియ ర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు, సీనియర్ ప్రొఫెసర్ పి.ఆర్. భాను మూర్తి బహుమతులు అందజేశారు.

## చీనీకి తెగులు....రైతులకు కన్నీళ్లు



ప్రజా భూమి తొండూరు :

తొండూరు ప్రాంతంలో చీని తోటలకు తీవ్రమైన తెగుళ్లు సోకుతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తెగుళ్లను అదుపులోకి తీసుకురాలేక చాలామంది రైతులు చివరికి చెట్లను నరుకుతూ నష్టాన్ని తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత ఆరు సంవత్సరాల్లో లక్షలాది చీని చెట్లు తొలగించబడినట్లు స్థానికంగా చెబుతున్నారు.

**తెగుళ్లతో పెరుగుతున్న రైతుల ఖర్చులు**

చీని పంటను రక్షించుకోవడానికి రైతులు సంవత్సరానికి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. స్థానికంగా తయారుచేసే సేంద్రియ ద్రావణాలు, జీవామృతం వంటి పద్ధతులతో పాటు ఖరీదైన రసాయన మందులను కూడా పిచికారీ చేస్తున్నారు. అయినప్పటికీ తెగుళ్లు పూర్తిగా అదుపులోకి రావడం లేదు. దీని ప్రభావంతో చీని చెట్లు ఒక్కొక్కటిగా ఎండిపోతున్నాయి. పంటకు భారీ పెట్టుబడి పెట్టినా ఫలితం లేకపోవడంతో రైతులు కొత్తగా చీని సాగు చేయడానికి కూడా వెనుకడుగు వేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ ప్రాంతంలో చీని సాగు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గ్యాస్ గోదాములను తనిఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డిటి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో గ్యాస్ అందక వినియోగదారులు గత మూడు రోజుల నుంచి ఇబ్బందులకు గురవుతున్నారు. హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ వద్ద మూడు రోజులుగా వినియోగదారులు బారులు తీరి క్యూ లైన్ లో నిలబడిన ఫలితం శూన్యమని వినయదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ బుక్ చేస్తే గ్యాస్ డెలివరీ అయినట్టు ఓటిపి వచ్చిందే కానీ అక్కడికి వెళ్తే గ్యాస్ ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు రావాల్సిన గ్యాస్ బండ ఎక్కడ పోయిందని వారు ఏజెన్సీ వారిని నిలదీసిన పలికేనాథుడే లేరని వారంటున్నారు. గత మూడు రోజులుగా ఇబ్బందు లకు గురవుతూ ఉంటే అధికారులు ఇటువైపే రాలేదని వారు వాపోతున్నారు. మాకు వచ్చిన గ్యాస్ బండలను ఎక్కువ రేటుకు హోటళ్లకు అమ్ముకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాకు వచ్చిన గ్యాస్ బండ గోదాంలో ఉంటే ఎందుకు ఎత్తించలేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ డీటీ సుధీర్, ఆర్ ఐషేక్షావలి, స్వామి లు శుక్రవారం కడప రోడ్డు పాలకేంద్రం సమీపంలో ఉన్న గ్యాస్ గోదామును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని మీకు సక్రమంగా గ్యాస్ అందజేస్తామని ఆయన అన్నారు.

## వైయస్ ప్రకాష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త వైయస్ ప్రకాష్ రెడ్డి ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం అధ్యక్షులు రాజు, రాఘవేంద్రా రెడ్డి, రామలక్ష్మన్ రెడ్డి లు ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను దుశ్శా లువతో సత్కరించి ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం పురోగతి విపులంగా సేవాసమితి అధ్యక్షులు రాజు వైయస్ ప్రకాష్ రెడ్డి కి వివరించారు. స్నేహిత అమృత హస్తం చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. సేవా బృందం ఆహ్వానం మేరకు త్వరలో భవన నిర్మాణాన్ని పర్యవేక్షిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్, ప్రముఖ చిత్రకారుడు రాజా, సేవాసమితి సభ్యులు సురేష్, చాంద్ బాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది సతీష్ కుమార్ పై దాడి అమానుషం

**దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడుతులసీరామ్**



ప్రజాభూమి,పులివెందుల

న్యాయవాది మిట్ట సతీష్ కుమార్ పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం పులివెందుల న్యాయ వాదులు కోర్టు సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం దగ్గర విధులకు హాజరు కాకుండా నల్ల రిబ్బన్లు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తులసిరామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయనకోరారు.న్యాయవాదిపై జరిగిన ఈ దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదిపై దాడి చేసిన రామిరెడ్డి శివానందరెడ్డిని పోలీస్ వారు కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. దాడి చేసిన వ్యక్తికి కడప జిల్లా న్యాయవాదులు ఎవరు కూడా సహకరించకూడదని పులివెందుల బార్ అసోసియేషన్ తరపున కోరుచున్నామన్నారు. ముద్దాయి తరుపున ఏ న్యాయవాది కూడా కేసు స్వీకరించకూడదని అని ఆయన కోరారు. కడప, పొద్దుటూరు కమలాపురం, రాయచోటి, మైదుకూరు, లక్కిరెడ్డిపల్లె బద్వేలు, కోడూరు, నందలూరు, రాజంపేట న్యాయవాదులు అందరూ కూడా మద్దతు తెలిపారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నరసింహారెడ్డి, రామ్మోహన్, ఓబుల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, గజేంద్రనాథ్ రెడ్డి , కిషోర్ కుమార్ రెడ్డి,లక్ష్మీ నరసింహ, న్యాయవా దులు పాల్గొన్నారు.

## కడప మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశం

**- మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర**




ప్రజా భూమి, కడప సిటీ :

శుక్రవారం కడప నగరపాలక సంస్థ కార్య లయం మీటింగ్ హాల్‌లో కమిషనర్ రాకేష్ చశీ ద్ర అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వచ్ఛ సర్వేక్షణం, టా క్స్ కలెక్షన్ పై ప్రత్యేకంగా దృష్టి సారించాలనిఅధికారులకు,కా ర్యదర్శులకు సూచనలు చేశా రు.స్వచ్ఛ సర్వేక్షణం ర్యాంకిం గ్స్‌లో రాష్ట్ర స్థాయి,దేశ స్థా యిలో కడప నగరానికి మంచి స్థానం దక్కే విధంగా అన్ని వి భాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.నగర పరిశుభ్రత,చెత్త నిర్వహణ, ప్ర జల అవగాహన కార్యక్రమాల ,పారిశుధ్య నిర్వహణలో మరి శీత మెరుగైన చర్యలు తీసుకో వాలని తెలిపారు.అదేవిధంగా నగరాభివృద్ధి కోసం టాక్స్ కలె క్షన్‌ను మరింత పెంచేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచ రణ చేపట్టాలని సూచించారు. ప్రతి విభాగం తమ బాధ్యతల ను సమర్థవంతంగా ని నిర్వ హించి,స్వచ్ఛ సర్వేక్షణంలో క డప నగరపాలక సంస్థకు ఉత్త మ ర్యాంకు సాధించేందుకు అ వసరమైన ఏర్పాట్లు చేయాల ని కమిషనర్ ఆదేశించారు.

## ఘనంగా టీటీడీ పాలకమండలి సభ్యుడు వైద్యం శాంతారాం జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యుడు వైద్యం శాంతారాం జన్మదిన వేడుకలు వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లెకు చెందిన టీడీపీ కడప పార్లమెంట్ నాయీ బ్రాహ్మణ బీసీ సాధికారిక సభ్యుడు గండికోట వెంకట శివ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాంతారాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీటీడీ పాలకమండలి సభ్యుడిగా వైద్యం శాంతారాం సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. నాయీ బ్రాహ్మణ సమాజానికి గుర్తింపు కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాంతారాంను టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయన మరింత ఉన్నత స్థానాల్లో సేవ చేసే అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు.



## వైసిపి నాయకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు!

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక రామానాయుడుపేట సెంటర్ లో జనసేన పార్టీ జెండా దిమ్మను నిర్మించడానికి జనసేన నాయకులు తలపెట్టిన కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అడ్డుకున్నారు. జెండా నిర్మాణాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితులలో రామానాయుడుపేట సెంటర్లో జనసేన పార్టీ జెండా నిర్మాణం చేస్తామని జనసేన పార్టీ నాయకులు తెలపడంతో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున రామానాయుడు పేట సెంటర్ కు చేరుకున్నారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జెండా నిర్మాణ ప్రాంతం రామానాయుడుపేట కు చేరుకున్నారు. ఇరు పార్టీ నాయకులు కార్యకర్తలు రామానాయుడుపేట సెంటర్ కు చేరుకోవడంతో కాస్తంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరు పార్టీ కార్యకర్తలు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు రామానాయుడుపేట చేరుకొని ఇరు పార్టీ నాయకులు ఘర్షణను అడ్డుకున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులను పోలీసులు చెదరగొట్టడంతో ఉద్రిక్త వాతావరణంకు తెరపడింది. ఈ నేపథ్యంలో వైసిపి నాయకుడు బొర్రా విఠల్ ను పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో విఠల్ ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు బొర్రా విఠల్ ను గూడూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. వైసీపీ నాయకుడు పై కేసు నమోదు చేసిన పోలీసులు మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టనున్నారు.



## నందిగామలో సందడిగా అన్నదాత సుఖీభవ

**అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య**

**రైతులకు ఉగాది కానుక**



నందిగామ ప్రజాభూమి :

ఆంధ్రప్రదేశ్ రైతన్నలకు ఉగాది పండుగ ముందే వచ్చింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు రైతు సంక్షేమమే ధ్యేయంగా 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' మూడో విడత నిధులను శుక్ర వా రం (మార్చి 13, 2026) విడుదల చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ఆర్థిక భరోసా లభించింది.నందిగామ పట్టణం నందు బాబు జగజీవన్ హాల్ లో శుక్ర వారం సాయంత్రం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మూడో విడత నిధుల విడుదల కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎమ్మెల్యే సౌమ్య పాల్గొన్నారు. నందిగామ నియోజకవర్గ పరిధి లో సుమారు ముప్పై వేల మంది లబ్ధిదారులకు రూ. 17.36 కోట్లు చెక్కును ఎమ్మెల్యే సౌమ్య రైతు లకు అందచేశారు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

## కోన కిడ్నాప్, పోక్సో కేసు కొట్టివేత.. కృష్ణాజిల్లా పోక్సో కోర్టు తీర్పు..

మచిలీపట్నం/ ప్రజాభూమి క్రైమ్

బందరు తాలూకా పోలీస్ స్టేషన్ లోని కోన గ్రామంలో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి పోక్సో నేరాలు చేశాడని బందరు తాలూకా పోలీసులు పెట్టిన కేసును కొట్టివేస్తూ కృష్ణాజిల్లా పోక్సో ప్రత్యేక జిల్లా జడ్జి గాజుల వెంకటేశ్వర్లు శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కోన గ్రామానికి చెందిన తుమ్ము సుబ్బారెడ్డి (25) అనే నిందితుడు అదే గ్రామానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాలికను కిడ్నాప్ చేసి విజయవాడ తీసుకుని వెళ్లి వేధింపులకు గురిచేసి పోక్సో నేరాన్ని పాల్పడ్డాడని 2019 జూన్ ఒకటో తేదీన మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు పై బందరు తాలూకా పోలీసులు పోక్సో మరియు కిడ్నాప్ సెక్షన్ల కింద నిందితుడిపై చార్జి షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో విభిన్న వాదనలు వినిపించడంతో నిందితులపై నేరం నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని నిందితుడి పై నేరం రుజువు కాలేదని కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి జి. వెంకటేశ్వర్లు తీర్పు చెప్పారు. నిందితుడి తరఫున లంకిశెట్టి బాలాజీ, మద్దాల సువర్ణ రాజు, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ న్యాయవాదులు గా వ్యవహరించారు.

## ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్**




ప్రజాభూమి ప్రతినిధి, అనకాపల్లి :

ఇటీవల నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిల్వలు మరియు ధరలపై ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన చాంబర్లో తాసిల్దార్లు, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల పంపి ణీ, నిల్వలు మరియు ధరలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తాసిల్దార్లను, అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత ఉందనే ఆందోళనతో వినియోగదారులు ముందుగానే బుకింగ్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి డిస్ట్రిబ్యూటర్ కార్యాలయం వద్ద "పానిక్ బుకింగ్స్ అవసరం లేదు" అని స్పష్టంగా తెలిపే ఫ్లెక్సీలను తెలుగులో ప్రదర్శించాలన్నారు. బుక్ చేసిన 72 గంటల్లోనే గ్యాస్ సిలిండర్ డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి గ్యాస్ ఏజెన్సీ వద్ద ఫోన్ నెంబర్లు, సేల్స్ ఆఫీసర్ మరియు సంబంధిత తాసిల్దార్ ఫోన్ నెంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, బిల్లులో ఉన్న ధర కంటే ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా, లేదా టిప్స్ పేరుతో ఒత్తిడి చేసినా డెలివరీ బాయ్స్ పై మరియు సదరు ఏజెన్సీలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఓటీపీ (OTP) లేకుండా ఎక్కడా సిలిండర్ డెలివరీ చేయకూడదని, పారదర్శకత పాటించాలని సూచించారు. నిల్వలను అక్రమంగా దాచడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం వంటివి చేస్తే ఈసీ యాక్ట్ 1955 (EC Act 1955) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, దీనికోసం సివిల్ సప్లైస్ మరియు తాసిల్దార్ బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత డిస్ట్రిబ్యూటర్లపై ఉందని, నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ కె వి ఎల్ ఎన్ మూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, తాసిల్దార్లు, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకదశ వార్షిక వైభోత్సవాలు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి



స్థానిక శ్రీ చిట్టి పిళ్ళారయ్య స్వామి వారి దేవస్థా నం బుట్టాయిపేట నందు శ్రీ వల్లభాంబ సమేత మహాగణపతి పంచయతన క్షేత్రము నందు ఏకా దశవార్షిక వైభో త్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.దీనిలో భాగం గా బుధవారం గణపతి పూజ, బాల త్రిపుర సుందరి అమ్మవారి అభిషేకం, అర్చన సువాసినీలచే లలిత సహస్రనామ పారాయణం, కుమారి పూజ, సువాసిని పూజ, చండి హోమము తిలకించడానికి అశేష సంఖ్యలో భక్తులు దేవాలయానికి విచ్చేశారు. ఘనా పాటి విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వశాంతి కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివారం వరకు జరిగే కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని స్వామివారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని సేవకులు మాదిరెడ్డి అంజిబాబు తెలిపారు.

# శభాష్ దుర్గారావు

**దుర్గమ్మ సన్నిధిలో దుర్గారావు సేవకుడు గా... కొబ్బరికాయలు కొట్టేవాడైన కరెక్ట్ గా ఉంటూ... అమ్మవారి కానుకలే కొట్టేస్తున్న ఈ రోజుల్లో**

**మేలిమి బంగారు ఆభరణాలను అప్పగించి అటు భక్తులు, ఇటు అధికారుల మన్ననలు పొందుతూ.. కనకదుర్గమ్మ భక్తులతో కొనియాడబడుతూ ...**






ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

మానవత్వం పరిమలించే మంచి మనసుకు స్వాగతం అంటూ అలనాడు ఒక పాటను అందరూ కూడా వినే ఉంటారు.కానీ అందుకు నిదర్శనం గా నిలుస్తున్నాడు దుర్గమ్మ ఆలయంలో ఉండే దుర్గారావు. ఏమిటయ్యా ఇతన్ని ఇంత గొప్పగా చెప్పుకోవడం అంటే విషయం చిన్నదే అయినా అది ఆ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల మనసులో ఏంతో నమ్మకం, భరోసా కలిగించే విషయం.

అమ్మవారి సొమ్మును అప్పనంగా కొట్టేయడానికి ఏ మాత్రం వెనుకాడని నేటి రోజుల్లో భక్తుల సొమ్ము ను అతి జాగ్రత్తగా అప్పగించడం అనేది కూడా అత్యంత గొప్ప విషయం గా చెప్పడం లో తప్పేమీ కాదు.బెజవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం కంచికచర్ల కు చెందిన భార్గవి అమ్మవారి దర్శనం చేసుకుని స్వామి అమ్మవారికి కొబ్బరికాయ కొట్టేందుకు ఆ ప్రదేశానికి వెళ్లి కొబ్బరి కాయ కొట్టి అక్కడి నుండి వెళ్లి పోవడం జరిగింది. అయితే కొబ్బరికాయ కొట్టే సందర్భంలో భార్గవి చేతి వ్రేలికి ఉన్న బంగారు ఉంగరం జారీ కొబ్బరి కాయ కొట్టే చోట అనుకోకుండ కొబ్బరి చిప్పల్లో పడిపోవడం జరిగింది.

అయితే భక్తులు సమర్పించిన కొబ్బరి చిప్పలను సంచిలో వేరుగా వేస్తున్న కలవకొల్లు దుర్గారావు భార్గవి ఉంగరాన్ని గుర్తుంచి వెంటనే ఔట్ పోస్ట్ పోలీసులకు సమాచారం ఇచ్చి ఆ ఉంగరాన్ని గుడి ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించారు. వెంటనే పోలీసుసిబ్బంది జగదీష్ వాకబు చేస్తుండగా సొమ్ము పోగొట్టుకున్న భక్తురాలు భార్గవి ఔట్ పోస్ట్ పోలీసులు వద్దకు వచ్చి విషయం తెలపగా కలవకొల్లు దుర్గారావు ఉంగరాన్ని తమకు అప్పగించారని వారి వివరాలు పూర్తిగా తెలుసుకుని ఆ ఉంగరాన్ని ఆ భక్తురాలికి అప్పగించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు, అటు భక్తులు దుర్గారావు ను అభినందించారు.



## జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు..

**- వినియోగదారులు ఆందోళన చెందనవసరం లేదు**

**- వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం**

**- బాట్లింగ్, సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేదు**

**- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో వంట గ్యాస్‌కు కొరత లేదని.. బాట్లింగ్, సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నించినా, బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు.కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌డీవోలు, పౌర సరఫరాల శాఖ అధికారులు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) బాట్లింగ్ ప్లాంటును ఆకస్మికంగా సందర్శించారు. ప్లాంటు అధికారులతో సమావేశం నిర్వహించి ప్లాంటు కార్యకలాపాలను, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో అవసరానికి సరిపడా ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు ఉన్నాయని, సరఫరా ప్రక్రియ కూడా సజావుగా కొనసాగుతోందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చర్యలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో వంట గ్యాస్ కొరత ఉన్న ట్లు కొన్ని అపోహలు వ్యాప్తి చెందుతున్నాయని, అలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. గ్యాస్ సరఫరా విషయంలో ప్రస్తుతానికి ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, సరఫరా సంస్థలు వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వంట గ్యాస్ సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మనదగ్గర ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మూడు బాట్లింగ్ ప్లాంటులు ఉన్నాయని.. రోజుకు లక్షల్లో బాట్లింగ్ చేసే సామర్థ్యం వీటికి ఉందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో రోజుకు 16 వేల సిలిండర్లు అవసరం కాగా.. ఏ సమయంలోనైనా దాదాపు 25,500 సిలిండర్లు సిద్ధంగా ఉంటాయని వివరించారు. అందువల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఉంటే ముందే తెలియజేస్తామని తెలిపారు. బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏజె న్సీలు కూడా అనవసరంగా ఎవరినీ ఆందోళనకు గురిచేయొద్దని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు కూడా పెట్టేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 9154970454కు కాల్ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో టీవీ సతీష్, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు తదితరులు ఉన్నారు.

## మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శనీయం..

- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శనీయమని.. అపారమైన జ్ఞానంతో రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా రచించి, సామా న్యులకు కూడా సాహిత్య రుచిని చూ పించారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశమందిరంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మొల్లమాంబ సాహి త్య సేవలను స్మరించుకున్నారు. మొల్ల రామాయణం నేటికీ అత్యంత ప్రాచుర్యం పొందిన, తేట తెలు గు కావ్యాలలో ఒకటిగా నిలిచిపోయిందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం. లక్ష్మీనరసింహం, బీసీ సంక్షేమం, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 16వ తేదీ నుండి హాఫ్ డే స్కూల్స్

కృష్ణాజిల్లా డిఇఓ యు వి సుబ్బారావు



మచిలీపట్నం ప్రజాభూమి

ఈనెల 16వ తేదీ అనగా సోమవారం నుండి అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించడం జరుగుతుందని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఉత్తర్వులు జారీ చేసినట్లు కృష్ణాజిల్లా డిఇఓ యువి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.పదవ తరగతి పరీక్షా కేంద్రాలుగా లేని పాఠశాలలు ఉదయం పూట, పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలలు మధ్యాహ్నం నుండి పనిచేయాలని తెలియజేసారు.ఒంటిపూట బడులు ఉదయం 8 గంటల నుండి 12:30 గంటల వరకు కొనసాగుతాయ న్నారు. మధ్యాహ్న భోజనం 12:30 తర్వాత ఏర్పాటు చేయవలెనని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.



## ఘనంగా మొల్లమాంబ జయంతి

యువతకు, విద్యార్థులకు కవయిత్రి మొల్ల మాంబ జీవితం ఆదర్శం డిఆర్ఓ.

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

శుక్రవారం కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ మీటింగ్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల చిత్రపటానికి డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థినీ విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన మొల్ల గొప్ప కవయిత్రని కొనియాడారు.

## గ్యాస ... నో గ్యాస..

**తీవ్ర కొరతతో హోటళ్లకు ఇబ్బందులు**

**కట్టెల పొయ్యే ఆధారం.. కట్టెల రేట్లకు రెక్కలు**



మచిలీపట్నం ప్రజా భూమి ప్రత్యేక ప్రతినిధి

ఇరాన్ యుద్ధ ప్రభావం వల్ల నగరంలో గ్యాస్కు తీవ్ర కొరత ఏర్పడింది. ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య అవసరాలకు సంబంధించి గ్యాస్ సిలిండర్లకు తీవ్ర కొరత వేధించడం వల్ల హోటల్ నిర్వాహకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చాలా రెస్టారెంట్లు ఇప్పటికే కట్టెలపై పై ఆధారపడుతున్నాయి. నగరంలో కట్టెలకు కూడా కొడతా ఏర్పడింది. దొరికే ఆమాత్రం కట్టెలు కూడా కొండెక్కి కూర్చున్నాయి.అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో ఏర్పడిన కొరత రెస్టారెంట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. హోటళ్లలో వేడి వేడి పదార్థాలు తయారు చేసేందుకు అవసరమైన కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో యాజమాన్యాలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.గ్యాస్ కొరత కారణంగా నగరంలోని అనేక హోటళ్లు, చిన్న చిన్న రెస్టారెంట్లు కట్టెల పొయ్యిలను వినియోగిస్తూ వంట పనులను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. సాధారణంగా గ్యాస్ స్టౌవ్‌లపై వేగంగా తయారయ్యే వంటకాలు ఇప్పుడు కట్టెల పొయ్యిలపై ఎక్కువ సమయం తీసుకుంటుండటంతో హోటల్ నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్యాస్ సరఫరాలో అంతరాయం వల్ల వ్యాపారంపై ప్రభావం పడుతుందని హోటల్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కట్టెల పొయ్యిల వినియోగం వల్ల ఖర్చులు పెరగడంతో పాటు పని భారమూ పెరుగుతోందని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్యాస్ సరఫరా పరిస్థితి సాధారణ స్థితికి రావాలని, లేకపోతే హోటల్ వ్యాపారంలో మరింత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలు అనన్య సామాన్యం

సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (గవర్నమెంట్ హాస్పిటల్) సూపరింటెండెంట్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినడాక్టర్ టి. లీల ప్రసాద్ ని రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిఆర్ ఆంజనేయులు సారథ్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ వైద్యుల సేవలు అనన్యసామాన్యమని, వారి సేవలను ఇలాగే కొనసాగించాలని అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు బి.ఆర్ ఆంజనేయులు, గౌరవాధ్యక్షులు ఎ .కోటీశ్వర రావు ప్రధాన కార్యదర్శి నందగోపాల్ జాయింట్ సెక్రెటరీ సందీప్ కుమార్ కోశాధికారి డేవిడ్ రాజు,జిల్లా కోశాధికారి వాసుదేవ మూర్తి,మండల అధ్యక్షులు శేషగిరి, మండల కోశాధికారి రత్తయ్య, కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, విజయసాయి, అర్జున్ రావు, దుర్గారావు, రాజేష్ జవహర్, పెడన కార్యదర్శి సూరప రాజు తదితరులు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ ను ఘనంగా సన్మానించారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- బొబ్బా గోవర్ధన్...



అవనిగడ్డ/ ప్రజా భూమి ప్రతినిధి

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెలుగు దేశం నాయకులు శ్రీ బొబ్బా గోవర్ధన్ అన్నారు.. శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదలైన సందర్భంగా, తెలుగుదేశం నేతలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 46.85 లక్షల మందికి, ఒక్కొక్క రైతుకు 6000/- రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు, దీనికోసం రాష్ట్ర వాటాగా రూ.1847 కోట్ల నిధులను విడుదల చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పట్ల నిబద్ధతను చాటుకున్నారని అన్నారు.. ఒక ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం 8985 కోట్ల మొత్తాన్ని రైతులకు సాయంగా అందించిందని.ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటానే 6560 కోట్లు అని గోవర్ధన్ అన్నారు. ఉగాదికి ముందే రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల, చేసి రైతుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ప్రధాని నరేంద్ర మోడీ కి. గోవర్ధన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు బండె శ్రీనివాసరావు, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్, పరుచూరి దుర్గాప్రసాద్, మేడికొండ విజయ్, అడపా శ్రీనివాసరావు, చెన్ను గురుమూర్తి, బచ్చు హనుమాన్, తదితరులు పాల్గొన్నారు..


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# రైతును అదుకునేది ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే..

**ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు**

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రైతుకు గిట్టుబాటు ధర కల్పించటం తో పాటు పండిన వరి పంట కొనుగోలు చేయటం లో రైతు సంక్షేమం చూసిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వనిదే అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పి.ఎం.కిసాన్ పథకం లో మూడవ విడత పంపిణీ కార్యక్రమం లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ముందుగా ఆయన వ్యవసాయ శాఖ అద్వర్యం లో చేపట్టిన స్టాల్స్ ను సందర్శించారు.రైతుకు నేరుగానే కాక ఎత్తిపోతల పధకాలు అభివృద్ధి కి కలెక్టర్ స్పందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కొవ్వూరు నియోజక వర్గం లో 28కొట్ల 68 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ల ద్వారా కొవ్వూరు లో



ప్రజలుకు వాటర్ గ్రిడ్ ద్వారా ప్యూర్ ఫెర్ చేసిన వాటర్ పంపిణీ కి 115 కోట్ల తో నిధు లు మంజూరు చేసారని అన్నారు. రానున్న పుష్కరాలకు నిధులు అవసరాన్ని కలెక్టర్ గుర్తించాలని ఎమ్మెల్యే కోరారు.

**ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టండి కలేక్టర్ సూచన.**

పి.ఎం.కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమం లొ పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చెకూరి రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయం లో అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతు రోజురోజుకీ పురుగు మందులతో పాటు, ఎరువులు వాడకం కూడా గణనీయంగా పెంచారని, అవసరానికి మించి వాడవద్దని, అలాగే వారితో పాటు ఆదాయం వచ్చే, భూమికి లాభం కలిగించే పంట లపై కూడా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. కొవ్వూరు నియోజకవర్గం లో 14884 మంది రైతులకు గాను 8 కోట్ల 39 లక్షల రూపాయల చెక్ ను అంద చేశారు. ఈ మొత్తం రైతుల ఖాతాలోకి జమ అవుతాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడు ఓతు రైతులు లాభదాయక పంటలు పండించుకునే ఆలోచన చేయాలని, రెట్టింపు ఆదాయం, దిగుబడులు సాధించాలని కోరారు. పురుగు మందులు తగ్గించి ప్రకృతి ఆధార వ్యవసాయం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేతో పాటు ఏ.ఎం.సి నాదెళ్ల శ్రీరామ్, కొవ్వూరు ద్విసభ్య కమిటీ నాయకులు కంట మణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బ రాయ చౌదరి, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ రేకపల్లి మంగమణి, మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గా ప్రసాద్, నామన పరమేశ్వరరావు, మద్దుకురి శ్యామ్ సుందర్, ముళ్ళపూడి రామ చంద్రం, బిజెపి నాయకులు రామకృష్ణ, అనపర్తి ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర, అధికారులు జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్, ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా డి.పి.ఎం తాతారావు, ఉద్యాన వన శాఖ అధికారి శ్రీనివాస్, ఏ.ఓ రుచిత తహసిల్దార్ లక్ష్మీ.లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఓవర్ లోడ్ విషయాలపై అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా ఓవర్లోడి విషయంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు.ఈ రోజు రోడ్డుపై ఓవర్ లోడ్‌గా రోజువారి కూలీ మహిళలను తీసుకెళ్తున్న ఆటోలను పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై కౌన్సిలింగ్ చేయడం జరిగింది. అనుమతించిన సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించకూడదని సూచించారు.అదేవిధంగా రోజువారి కూలీ మహిళలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆయన అన్నారు.

## అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం భరోసా

- **జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వభారత్.**
- **శీల గ్రామంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ చెక్కు విడుదల.**

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

అన్నదాతలు సంక్షేమానికి భరోసానిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేసిందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండలం శీల గ్రామంలో గల రైతు సేవా కేంద్రంలో దేశ ప్రధాని మోడీ లైవ్ ప్రోగ్రాం స్థానిక రైతులతో కలిసి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ,అధికారులతో కలిసి వీక్షించారు.ఈసందర్భంగా

పిఎం కిసాన్ 22 వ విడత 2వేల రూపాయలు అన్నదాత సుఖీభవ 3వ విడత గా 4 వేల



రూపాయలు మొత్తం 6 వేల రూపాయలు రైతుల ఖాతాలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కాజులూరు మండలం శీల గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు మోదీ ప్రత్యక్ష ప్రసారాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు వీక్షించారు.

అలాగే నియోజకవర్గ స్థాయిలో మంత్రి సుభాష్ తండ్రి వాసంసెట్టి సత్యం ఆధ్వర్యం లో కె.గంగవరం మండలం దంగేరులో భారీస్థాయిలో అట్టహాసంగా నిర్వహించారు. కాజులూరు మండలంలో 8,864 రైతులకు గాను 3.55 కోట్లు అన్నదాత సుఖీభవ 4వేలరూపాయలు 7,730మంది రైతులకు పిఎం కిసాన్ 1.55 కోట్లు మొత్తంగా 5.1 కోట్లు కాజులూరు మండలానికి చెందిన రైతులకు లబ్ధి చేకూరింది. ఈకార్యక్రమంలో ఎంపిడివో జె.రాంబాబు, తహసిల్దార్ జి.ఠాగూర్, మండల, గ్రామస్థాయి అధికారులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినులకు వాకర్స్ క్లబ్ పాలకొల్లు సాయం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు పట్టణం లో జూనియర్ ఇంటర్ చదువుతున్న బూరుగుపల్లి గ్రామానికి చెందిన పేద ప్రతిభావంతురాలైన విద్యార్థిని ముళ్ళపూడి సిరి దీపిక కు 6 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం తో పాటు పట్టణానికి చెందిన సీనియర్ ఇంటర్ చదువుతున్న ధనలక్ష్మి అనే పేద విద్యార్థిని అనారోగ్యం తో బాధ పడుతూ వైద్య చికిత్స పొందుతుండడంతో 8 వేల రూపాయల మందులను క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకర రావు శుక్రవారం సాయంత్రం అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఏలూరు లో ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

- **తెలుగులో తొలి కావ్యం రచించిన రచయిత్రి మొల్ల మాంబ..**
- **యువతకు, విద్యార్థులకు కవయిత్రి మొల్ల మాంబ జీవితం ఆదర్శం..**
- **మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ**

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎంజే. అభిషేక్ గౌడ అన్నారు. శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ



ఆధ్వర్యంలో స్థానిక స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి జేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి. నాగరాణి, బి.సి. కార్పోరేషన్ ఈడి ఎస్. పుష్పలత, సెట్ వెల్ సీఈఓ ప్రభాకరరావు, సమగ్ర శిక్షా ఏపిడి పంకజ్ కుమార్,ఎంఐపి పీడీ రామ్మోహన్, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, కలెక్టరేట్ సూపెరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగిరిపల్లిలో మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి,

అగిరిపల్లి మండలంలో పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏలూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు సూచనల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.మండలంలోని సురవరం, కొమ్మూరు గ్రామాల్లో పర్యటించి ప్రతి గ్రామంలో 56 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ కమిటీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ యువజన వాణిజ్య ట్రేడ్ విభాగాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కమిటీల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు విభాగం అధ్యక్షుడు ఈలప్రోలు సుబ్బయ్య, సామాజిక మాధ్యమాల విభాగం అధ్యక్షుడు వాకా సక్కేశ్వరావు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సూరవరం గ్రామ వైయస్సార్ పార్టీ అధ్యక్షుడిగా జుజ్జువరపు మల్లికార్జునరావును నియమించారు.

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్‌తో కలిసి ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు ఎమ్మెల్యేకు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, జరుగుతున్న పనుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై వివరంగా వివరించారు. ముఖ్యంగా స్పిల్‌వే, గేట్ల అమరిక, కాలువల నిర్మాణం, మరియు మిగిలిన పనులపై చేపడుతున్న చర్యల గురించి వివరించారు.



ఎమ్మెల్యే ఈ పనులను సమీక్షిస్తూ నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన నిధులను సమకూర్చి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలవరం టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేగం వద్దు - ప్రాణం ముద్దు...హెల్మెట్ ఉంటేనే భద్రత

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

నూజివీడు ఉప విభాగ పోలీసు అధికారి ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు గ్రామీణ సి ఐ కె రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ ఐ శుభశేఖర్ తన సిబ్బందితో కలిసి నెక్కలం–గొల్లగూడెం అడ్డరోడ్డు వద్ద ప్రజలకు హెల్మెట్, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తల రక్షణ కవచం ధరించాలని సూచించారు. తల రక్షణ కవచం ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చని



తెలిపారు.వాహనదారులు రహదారి నియమాలను పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపవద్దని సూచించారు.

వేగం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమా దం జరిగిన తరువాత బాధపడటం కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వివరించారు.వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు తమపై ఆధారపడి ఉన్నారని గుర్తుంచుకొని సురక్షితంగా ప్రయాణించాలని తెలిపారు.

## సచివాలయం-5 పరిధిలో ఇళ్ల కొలతల సర్వే



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం గ్రామంలోని డాక్టర్ చిర్ల సోమసుందర్ రెడ్డి కొత్త కాలనీలో సచివాలయం--5 పరిధిలో అధికారుల ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కొలతల సర్వే నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలపై యజమాన్య హక్కులను నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వామిత్వ పథకం భాగంగా ఈ సర్వే చేపట్టినట్లు సచివాలయ కార్యదర్శి పద్మ తెలిపారు. ఈ పథకం కింద డ్రోన్ సాంకేతికత ద్వారా గ్రామంలోని ఇళ్ల స్థలాలను ఖచ్చితంగా మ్యాప్ చేసి, ఆ వివరాల ఆధారంగా యజమానులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తారు. ఆ కార్డు ద్వారా సంబంధిత వ్యక్తికి ఆ స్థలంపై చట్టబద్ధమైన యజమాన్య హక్కు లభిస్తుందని ఆమె వివరించారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామాల్లో భూమి, ఆస్తి వివాదాలు తగ్గడంతో పాటు సరైన ఆస్తి రికార్డులు ఏర్పడతాయని, ప్రాపర్టీ కార్డు ఆధారంగా బ్యాంకుల నుండి రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీలకు పన్నుల వసూలు సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సి.హెచ్. వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జె. రాగశ్రీ, ఏ. పెర్సిస్, మహిళా పోలీస్ బి. వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశానికి సుబ్బారావుకు ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపి డబ్లు జే ఎఫ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జర్నలిస్టుల సమావేశం కిమ్స్ మెడికల్ కాలేజీలో మార్చి 29న ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి బిజెపి సీనియర్. నాయకులు మోకా వెంకట సుబ్బారావు నన్ను ఆహ్వానించడానికి వచ్చిన జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## అక్షరాంధ్ర ఫైనల్ పరీక్షలపై అధికారుల సమీక్ష సమావేశం




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అక్షరాంధ్ర ఫైనల్ పరీక్షల నిర్వహణపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలం లోని అంగన్‌వాడీ టీచర్లు, వి.ఓ.ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎగ్జామ్ ఇన్విజిలేటర్లు, సూపర్‌వైజర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్చి 15, 2026న నిర్వహించనున్న అక్షరాంధ్ర ఫైనల్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పరీక్షల నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, బాధ్యతలపై అధికారులు సవివరంగా సూచనలు అందించారు. పరీక్షలు పారదర్శకంగా, క్రమబద్ధంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ అమరనాథ్, ఏపీఓ కవిత, ఏపీఎం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేరవరం పిరమిడ్ ధ్యాన క్షేత్రంలో ఉగాది ధ్యాన జ్ఞాన యజ్ఞం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం మండలం పేరవరం పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన ఉగాది ధ్యాన జ్ఞాన యజ్ఞం కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, అనపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు ఆకుల రామకృష్ణ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్రహ్మశ్రీ పితామహ సుభాష్ రాత్రి స్థాపించిన ఈ పిరమిడ్ ప్రపంచంలోనే అతిపెద్ద పిరమిడ్ ధ్యాన కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని తెలిపారు. రోజు రోజుకు ఈ క్షేత్రం ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకుంటూ అభివృద్ధి చెందుతోందన్నారు. రాబోయే పుష్కర కాలంలో పేరవరం పిరమిడ్ క్షేత్రం మరింతగా అభివృద్ధి చెంది ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పలువురు భక్తులు, ధ్యాన సాధకులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల పాఠశాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ



ప్రజాభూమి ఏలూరు.ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక శనివారపు పేట దత్తాశ్రమం రోడ్డులో ఉన్న పరివర్తన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ది ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో పాఠశాల విద్యార్థులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధ కృష్ణయ్య (చంటి) పాఠశాల యాజమాన్యానికి నిత్యావసర వస్తువుల ను అందజేశారు. విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, తెలుగుదేశం పార్టీ ఏలూరు నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
శనివారం 14, మార్చి 2026

## నేడే జాతీయ లోక్ అదాలత్

### కక్షిదారులు మధ్యవర్తిత్వం ద్వారా సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

మార్చి 14 రెండవ శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కాకినాడ, తూర్పు గోదావరి, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలు మరియు పోలవరం (రంపచోడవరం డివిజన్) పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడతగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ప్రోనోటు బకాయి కేసులు, మోటారు వాహన ప్రమాదాల కేసులు, భార్యాభర్తల కుటుంబ తగాదాలు, గృహహింస, మనోవర్తి కేసులు, బ్యాంకు రుణ బకాయిల మరియు వివిధ సివిల్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కేసులను త్వరగా పరిష్కరించుకోవడం ద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడానికి న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది మరియు మండల న్యాయ సేవల కమిటీ సిబ్బందిని సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

## కలెక్టరేట్ లో మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

మహా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కె.ఆర్.ఆర్.సి. ఎస్‌డిసి ఇంచార్జి రాజమండ్రి ఆర్డీవో కె. భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ తన అపారమైన ప్రతిభతో తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం సరళమైన భాషలో ఉండి సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యే గొప్ప కావ్యమని పేర్కొన్నారు. మహిళల ప్రతిభకు, పట్టుదలకు మొల్లమాంబ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి బిసి సంక్షేమ అధికారి ముత్యాల సుబ్బారావు, కార్పొరేషన్ డైరెక్టర్లు యానాపు యేసు, యామన నారాయణ గౌడ్, షేక్ బాషా లియ్రా, బిసి సంక్షేమ వసతి గృహాల అధికారులు టి.వి. ప్రసాద్, కె.ఆర్. విజయ, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ మార్కులు సాధించాలి

### -జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి దామోదర్ రెడ్డి



ప్రజాభూమి బ్యూరో-అన్నమయ్య

పదో తరగతిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలని అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి దామోదర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు శుక్రవారం సాయంత్రం లక్కిరెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర మరియు బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణ మరియు వసతి గృహ సంక్షేమ అధికారిణి సరస్వతి బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి మనోహర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో కాకాని ఆశయ సాధన సమితి చలివేంద్రం

### - సమితి సేవలను ప్రశంసించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సందర్శకులకు చల్లని మజ్జిగ అందించేందుకు కాకాని ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కాకాని ఆశయ సాధన సమితి చైర్మన్ డా. తరుణ్ కాకాని తదితరులతో శుక్రవారం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4లో భాగంగా ఇప్పటికే కాకాని ఆశయ సాధన సమితి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. వేసవి కాలంలో కలెక్టరేట్ సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే భావంతో ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి రామానాయుడు
- 14,458 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 8.19 కోట్లు జమ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో రైతులు బాగుంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మూడో విడత నిధుల విడుదల సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పాలకొల్లు నియోజకవర్గం లో 14,458 మంది రైతులు 8.19 కోట్లు అందుకోనున్నట్లు చెప్పారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలమై అన్నపూర్ణగా విరాజిల్లుతుందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. రైతే రాష్ట్రానికి వెన్నెముక అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు రైతులను అక్కున చేర్చుకుని అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు. ఎన్నికల సమయంలో అన్నదాతలకు ఇచ్చిన హామీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలిపారు. గత ఏడాది ఆగస్టు 2న మొదటి విడతగా రూ.3174 కోట్లు, నవంబర్ 19న రెండో విడతగా రూ.3135 కోట్లు, నేడు మూడో విడతగా రూ.2675.97 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు మొత్తం రూ.8985.41 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.6560.18 కోట్లు, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.2425.23 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20,000 అందించేలా కేంద్రం రూ.6,000 ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 జతచేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు చేపడుతోందని ఆయన చెప్పారు. గ్లోబల్ ఉద్యాన హబ్ ఏర్పాటు, ఉద్యాన రైతులకు ప్రోత్సాహకాలు, 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, కోకోనట్ సిటీ ఏర్పాటు, ప్రకృతి వ్యవసాయ విస్తరణ, ఆయిల్ పామ్ రైతులకు మద్దతు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ధాన్యం రైతులకు 24 గంటల్లో చెల్లింపులు, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీలు, పాడి రైతులకు ప్రోత్సాహకాలు వంటి చర్యలు రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. వ్యవసాయంలో యాంత్రికీకరణ, ఏఐ ఆధారిత డిజిటల్ సేవలు వంటి ఆధునిక పద్ధతులు అమలు చేయడంలో రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. మాయమాటలతో మళ్లీ ప్రజల ముందుకు వచ్చే ప్రయత్నాలను రైతులు గమనించాలని, పనిచేసే కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామమోహన్‌రావు,ఏ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, ఉన్నమట్ల కబర్ధి , ఎర్రంశెట్టి పద్మారావు, ఆర్డీవో దాసి రాజు, ఏడిఏ పి మురళీకృష్ణ, పెనుమత్స రామభద్ర రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు,, మామిడి శెట్టి పెద్దిరాజు, , పెచ్చెట్టి బాబు, సొసైటీ అధ్యక్షులు వద్దే సోమ చంద్రశేఖర్, పెనుమత్స సత్యనారాయణ రాజు, దేగల సత్యనారాయణ, రుద్ర రాజు సత్యనారాయణ రాజు, ఇనుకొండ వెంకటేశ్వర్ రావు, దేవళ్ల ప్రసాద్,, ఇంటి శ్రీరాముడు, , నియోజకవర్గ సమవయ్య కమిటీ సభ్యులు, రైతులు, నీటి సంఘం అధ్యక్షులు డిస్ట్రిబ్యూటర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 20 నెలల్లో...

# కూటమి ప్రభుత్వ అప్పులు రూ. 3.27 లక్షల కోట్లు

- కాగ్ ఇచ్చిన లెక్కల సాక్షిగా ఆధారాలతో చెబుతున్నాం
- వైయస్ జగన్ పాలనలో రూ.9.74 లక్షల కోట్ల అప్పులకు ఆధారాలేవి?
- ఆర్థిక విధ్వంసం జరిగిందని నోటి మాటగా చెబితే సరిపోదు
- మా మాదిరిగా మంత్రి పయ్యావుల ఆధారాలతో మాట్లాడాలి
- మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)



ప్రజాభూమి ప్రతినిధి-తాడేపల్లి

20 నెలల కూటమి పాలనలో కేవలం రూ.1.05 లక్షల కోట్ల అప్పులే చేశామని, ఏనాడూ నెట్ బారోయింగ్ సీలింగ్ (ఎన్బీసీ) అధిగమించలేదని చెబుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి ఇవే మాటలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శితో రాయించి అధికారికంగా ప్రకటన విడుదల చేసే దమ్ముందా అని కృష్ణా జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని పేర్ని వెంకట్రామయ్య (నాని) సవాల్ చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని పయ్యావుల కేశవ్ నోటితో చెబితే సరిపోదని, వైయస్ జగన్ గారిలా ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.3.27 లక్షల కోట్ల అప్పులు చేసినట్టు పేర్ని నాని కాగ్ లెక్కలతో వివరించారు. ఎన్బీసీ దాటి అప్పులు చేయలేదని పయ్యావుల పచ్చి అబద్ధం చెప్పాడని కాగ్ వెబ్‌సైట్ సాక్షిగా ఆయన నిరూపించారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు కూటమి అప్పులు రూ. 1.05 లక్షల కోట్లని వారం రోజుల్లో నిరూపించలేకపోతే అబద్ధాల కేశవ్ అని నేమ్ బోర్డు మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అప్పులపై అసెంబ్లీ, మండలిలో తప్పుడు సమాచారం ఇచ్చిన సంబంధిత అధికారులపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ), మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్సెస్ మంత్రి అయిన ప్రధానికి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. చంద్రగిరిలో ఉన్న చంద్రబాబు కుటుంబ సంస్థ హెరిటేజ్ యూనిట్‌లో మెషినరీ అప్‌గ్రేడేషన్ కోసం ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై ఆయన మండిపడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రజలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు.

#### అప్పుల మంత్రి, అబద్ధాల కేశవ్

రాష్ట్ర అప్పులపై పచ్చి అబద్ధాలతో వైయస్ జగన్ గారి మీద మరోసారి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తప్పుడు ప్రచారానికి పూనుకున్నాడు. పేరుకి ఆర్థికశాఖ మంత్రేకానీ నోటి మాటలతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడే ఆయన, తాను చేసిన ఆరోపణలు ఏ ఒక్కదానికీ ఆధారాలు చూపించే ధైర్యం చేయలేదు. ఈ అబద్ధాల అప్పుల మంత్రి ఏ ఒక్కరోజూ డాక్యుమెంట్ ఎవిడెన్స్‌తో మాట్లాడలేదు. వైయస్ జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందనడానికి ఆయన దగ్గరున్న ఆధారాలుంటే చూపించాలి కదా. వైయస్ జగన్ గారి ప్రెస్‌మీట్‌లో చెప్పినవన్నీ అబద్ధాలని తేల్చేసిన పయ్యావుల.. ఏయే అంశాలు అబద్ధాలు చెప్పారో, వాటికి సంబంధించి నిజమైన ఆధారాలు దగ్గరుంటే బయటపెట్టాలి.

#### మీ రూ.3.27 లక్షల కోట్ల అప్పులకు లెక్కలివిగో

20 నెలల పాలనలో మా ప్రభుత్వం చేసింది కేవలం రూ.1.05 లక్షల కోట్ల అప్పేనని, కానీ వైయస్ జగన్ గారు రూ. 3.20 లక్షల కోట్ల అప్పులు చేసినట్టు చెప్పారని చెబుతున్నాడు. కానీ కరెక్టుగా చెప్పాలంటే ఆ అప్పు రూ. 3,27,370.37 కోట్లు. (రూ. 3.27 లక్షల కోట్లు). కాగ్ లెక్కల ప్రకారం 2024-25లో బడ్జెట్ బారోయింగ్ రూ.81,082.51 కోట్లని వెబ్‌సైట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. కానీ దానికి పయ్యావుల మాత్రం రూ.69 వేల కోట్లేనని పచ్చి అబద్ధం చెబుతున్నాడు. ఏప్రిల్ 1, 2025 నుంచి 2026 జనవరి 31నాటికి బడ్జెట్ బారోయింగ్ రూ. 87,674.04 కోట్లని కాగ్ వెబ్‌సైట్ చెబుతోంది. అంటే, ప్రత్యక్షంగా ప్రభుత్వం నుంచి తీసుకున్న అప్పులు రూ. 1.70 లక్షల కోట్లు. ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చి వివిధ కార్పోరేషన్ల ద్వారా తీసు కొచ్చిన అప్పులు మరో రూ. 89,026.82 కోట్లు. ఇవికాకుండా ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ బాండ్ల ద్వారా రూ.11,850 కోట్లు. ఫిబ్రవరి 2026, మార్చిలో ఎస్‌డీఎల్ బాండ్స్ ద్వారా రూ. 9,900 కోట్లు అప్పులు తెచ్చారు. మొత్తం 20 నెలల్లో కూటమి ప్రభుత్వం తెచ్చిన అప్పు రూ.3,27,370.37 కోట్లు. ఇవన్నీ రాష్ట్ర ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులు.

#### అప్పులు రూ.1.05 లక్షల కోట్లేనని లేఖ ఇప్పించు

వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులను వారసత్వంగా ఇచ్చిందని చెబుతున్న పయ్యావుల కేశవ్.. ఇదే మాటను రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శితో రాయించి స్టేట్‌మెంట్ రిలీజ్ చేసే దమ్ముందా? మంత్రి మాట్లాడింది అబద్ధం కాదని, రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు కేవలం రూ. 1.05 లక్షల కోట్లేనని వారం రోజుల్లో రాయించి ప్రభుత్వం తరఫున అధికారికంగా ఇవ్వగలరా? ఇవ్వలేకపోతే పయ్యావుల కేశవ్ ఛాంబర్ బయట అబద్ధాల కేశవ్ అని పేరు మార్చుకోవాలని ఛాలెంజ్ విసురుతున్నా. నెట్ బారోయింగ్ ఎక్కడా మా ప్రభుత్వం అధిగమించలేదని పయ్యావుల మరో అబద్ధం చెప్పాడు. రాష్ట్ర జీఎస్‌డీపీ మీద 3 శాతం నెట్ బారోయింగ్ దాటి అప్పులు చేసినట్టు కాగ్ వెబ్‌సైట్‌లో చెప్పింది. ఏపీ ప్రభుత్వం 2024 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు ఎక్కడా నెట్ బారోయింగ్ అధిగమించలేదని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శితో ప్రభుత్వం తరపున స్టేట్‌మెంట్ ఇప్పించే ధైర్యం పయ్యావులకు ఉందా?అసెంబ్లీ, కౌన్సిల్‌లో అప్పులపై తప్పుడు లెక్కలు రాసి ఇచ్చిన ఆ అధికారులందరిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్, మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ అండ్ పబ్లిక్ గ్రీవెన్సెస్ మంత్రి అయిన ప్రధాని మోదీ గారికి ఫిర్యాదు చేస్తాం.

#### ఎమ్మెల్యే బాధితురాలికి నేరం జరిగిందా?

నిందితులను బాధితులుగా చేర్చడమే వైయస్ జగన్ పరిపాలన అంటారు.. కూటమి ప్రభుత్వంలో రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే ఒక మహిళకు మాయమాటలు చెప్పి వివాహం చేసుకుంటానని నమ్మించి వేధించి పలుమార్లు అబార్షన్లు చేయిస్తే.. ఆమెకు మీ ప్రభుత్వం ఏం న్యాయం చేసిందో చెప్పాలి. మహిళలకు అన్యాయం చేసిన వాడికి అదే ఆఖరి రోజు అని పదే పదే చెప్పుకుని తిరిగే సీఎం చంద్రబాబు.. ఆ బాధిత మహిళకు ఏం న్యాయం చేశారు? మీ ముఖ్యమంత్రి, మీ ఉప ముఖ్యమంత్రి, మీ మంత్రి లోకేష్‌లను కలిసి మొర పెట్టుకుంటే ఆమె జరిగిన న్యాయం ఏంటి? ఆ కూటమి ఎమ్మెల్యేని శిక్షించకపోగా తిరిగి ఆమె మీదనే కేసులు పెట్టి వేధించింది మీరు కాదా? ఆ కేసులను చూసి హైకోర్టు చీవాట్లు పెట్టలేదా? బాధితులను వేధించింది మీరు కాదా?

#### హెరిటేజ్ మెషినరీ అప్‌గ్రేడ్ కోసం రూ.200 కోట్లు

హెరిటేజ్ వ్యాపారం తన కుటుంబ సభ్యుల జీవనోపాధి కోసం చేస్తున్నారని, వారు ఏనాడూ ప్రభుత్వ టెండర్లలో పాల్గొనలేదని చంద్రబాబు అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు చెప్పాడు. ఎప్పుడెప్పుడు టెండర్లలో పాల్గొన్నారు. నెయ్యితో పాటు టెండర్లలో ఏవేవీ సప్లై చేశారు? ఎల్ -3 గా ఎప్పుడు వచ్చారు. 2 వేల కేజీల పాల పొడిని ఏ రేటుకు సప్లై చేశారు వంటి అన్ని వివరాలు ఆయన మాట్లాడిన కొద్ది క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆయన అబద్ధం చెప్పాడని ప్రజలే తేల్చేశారు. అవేకాదు.. టీటీడీ సొమ్ము దోచుకోవడానికి హెరిటేజ్ డెయిరీ సిండికేట్ చేసిన దారుణాలు కూడా అన్ని వెలుగులోకి వచ్చాయి. ఇదంతా దేవుడి మహిమ. చంద్రబాబు పాపాలను దేవుడే దగ్గరుండి బయటపెట్టిస్తున్నాడు. ఇది చాలదన్నట్టు ఈరోజు కేబినెట్‌లో చంద్రగిరి ప్రాంతంలో ఉన్న హెరిటేజ్ డెయిరీలో రూ. 200 కోట్లతో మిషనరీ అప్‌గ్రేడ్ కోసం ఇండస్ట్రియల్ పాలసీలో ఇచ్చే రాయితీలు కాకుండా టైలర్ మేడ్ ఇన్సెంటివ్స్ సిద్ధం చేసి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా కొత్తగా 35 మందికి ఉద్యోగాలిస్తారట. నా జీవితం తెరిచిన పుస్తకం అని చెప్పుకునే చంద్రబాబు కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఎందుకు దాచిపెట్టారు? దీనివల్ల రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం ఏమిటని అడిగితే ఫ్లేవర్డ్ పాలు 131 శాతం అదనంగా ఉత్పత్తి జరుగుతుందని చెబుతున్నారు. పన్నీరు 400 శాతం అదనంగా వస్తుందట. వాటి వల్ల ప్రయోజనం ప్రజలకా? లేక హెరిటేజ్‌కా? పైగా ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 పేరుతో హెరిటేజ్‌కి భారీ రాయితీలు ప్రకటించారు. కరెంట్ యూనిట్‌కి రూపాయి తగ్గింపు, జీఎస్టీతో పాటు 100 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు.

#### బీఆర్ నాయుడితో రాజీనామా చేయించలేరా?

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడి అశ్లీల వీడియో బయటకొచ్చినా ఆయనతో ఇప్పటివరకు రాజీనామా చేయించని చంద్రబాబుకి దేవుడంటే భయం, భక్తి ఉందని ఎలా అనుకోవాలి? వీడియో బయటకొచ్చిన తర్వాతైనా పశ్చాత్తాపం చెందకుండా అంతలా బరితెగించి మాట్లాడుతున్న బీఆర్ నాయుడిని వెనకేసుకు రావడం సిగ్గుచేటు. టీటీడీ చైర్మన్‌కి ఉన్న పాత బాగోతాలను ఆపాదించవచ్చా అని ప్రశ్నిస్తున్న ఎల్లో మీడియాకి నా సూటి ప్రశ్న. అలాంటి బాగోతాలున్న వ్యక్తిని దేవుడి సేవకు వాడటం కరెక్టా? ఇలాంటి బాగోతం గురించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కి తెలిసే టీటీడీ చైర్మన్‌గా నియామకం జరిగిందని బాధితురాలి లేఖల ద్వారా ప్రపంచానికి తెలిసింది. అయినప్పటికీ ఆయన్ను చైర్మన్‌గా నియమించారు. వీడియోలు బయటకొచ్చిన వెంటనే ఆయనతో రాజీనామా చేయించి టీటీడీ ప్రతిష్ట కాపాడాలని అనిపించలేదా?

#### లోకేష్ పాపానికి హెడ్ మాస్టర్ బలి

రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగోలేదని రోజూ పేపర్ల నిండా వార్తలు, సోషల్ మీడియా నిండా వీడియోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. కానీ ఏనాడూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించలేదు. రెండేళ్లుగా ఈ సమస్య ఉన్నా నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడానికి ఆయన ఏనాడూ ప్రయత్నించలేదు. పిల్లల ఆవేదన ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. దేశాలు దాటి క్రికెట్ మ్యాచ్‌లు చూడటంపైన ఆయనకున్న శ్రద్ధ పిల్లలకు మంచి భోజనం పెట్టడం పైన లేదు. మధ్యాహ్న భోజనం బాగోలేదని మైలవరం తారకరామ నగర్ పాఠశాల హెచ్ఎం డ్రామా చేశారని ఆంధ్రజ్యోతిలో వార్త రాస్తే, హెచ్ఎం బాధ్యత లేకుండా ప్రవర్తించారన్న కారణంతో డీఈవో ఆయన్ను సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకున్నారు. కానీ వాస్తవానికి వంట బాగోలేదని ఎన్నోసార్లు విద్యార్థులు పోరు పెడుతున్నట్టు హెచ్ఎం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ఎంక్వయిరీకి వెళ్లిన అధికారుల ముందు అన్నం బాగుండటం లేదని విద్యార్థులు ఏడుస్తూ చెప్పిన మాటలను కూడా ఈ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదా? సోషల్ మీడియా దెబ్బకి నారా లోకేష్ వైఫల్యం గురించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుంటే, హెడ్ మాస్టర్ను బలి తీసుకున్నారు. ఇంతకన్నా దారుణం ఇంకోటి ఉంటుందా? విద్యాశాఖను నిర్వహించడం చేతకానప్పుడు విశ్వాసం లేని మంత్రి పదవి తీసుకుని లోకేష్ బయట తిరుగుతూ ఎంజాయ్ చేసినా విద్యార్థులకు మేలు చేసిన వాడవుతాడని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు.